ప్రకటనల కోసం
సంప్రదించండి
9848328698


తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

RNI NO.APTEL / 2013 /50370

# జనంసాక్షి

www.janamsakshi.org

| తెలంగాణ | గురువారం 13.06.2024 | సంపుటి : 10 సంచిక : 334 | పేజీలు : 12 వెల: రూ. 4/- | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్ |
|---|---|---|---|---|---|



# పోలీస్‌బాస్‌గా శివధర్‌రెడ్డి!

## తెలంగాణ డీజీపీగా త్వరలో పగ్గాలు?



- నిజాయితీవైపే మొగ్గుచూపనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- పోలీసు విభాగంలో సర్కార్ సమూల ప్రక్షాళన
- సమర్థవంతమైన అధికారులకే కీలక పోస్టింగులు
- రాష్ట్ర పోలీసు శాఖలో పెద్దఎత్తున మార్పులు, కూర్పులు

**పటిష్ట నిఘానేత్రం.. పకడ్బందీగా కార్యక్షేత్రం**

తెలంగాణ పోలీస్ శాఖలో త్వరలోనే భారీ మార్పులు జరగనున్నాయి. కీలక పదవుల్లో ఉన్న ఉన్నతాధికారులతో పాటు ఐపీఎస్‌లు పెద్దఎత్తున బదిలీ కానున్నారు. ఇటీవలే ఎన్నికల కోడ్ ముగియడంతో సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ పాలనాపరమైన అంశాలపై దృష్టిసారించిన దరిమిలా పోలీసు విభాగంలో ప్రక్షాళన చేపట్టనున్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పోలీసు పగ్గాలు ప్రస్తుత ఇంటలిజెన్స్ చీఫ్ ఆఫీసర్ శివధర్‌రెడ్డికే అప్పగించనున్నట్టు సమాచారం. విధుల్లో అంకితభావం, నిజాయితీ, సమర్థవంత నాయకత్వ లక్షణాలున్న ఆయనకు డీజీపీగా బాధ్యతలు అప్పగించడమే సరైన నిర్ణయమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నట్టు తెలిసింది.

**హైదరాబాద్, జూన్ 12 (జనంసాక్షి) :**తెలంగాణలో కీలక స్థానాల్లో ఉన్న పలువురు పోలీసు ఉన్నతాధికారులను మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నది. అందులో భాగంగానే డీజీపీగా మరొకరు రాబోతున్నారని గత కొన్నిరో జులుగా ప్రచారం నేపథ్యంలో ప్రభుత్వం సీనియర్ ఐపీఎస్ శివధర్‌రెడ్డి వైపే మొగ్గు చూపుతున్నట్టు ఆయావర్గాల్లో చర్చ నడు స్తోంది. అడిషనల్ డీజీ ర్యాంకులో ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్‌రెడ్డికి డీజీపీగా ప్రమోషన్ కట్టబెట్టనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి ఇంటెలిజెన్స్‌చీఫ్ గా శివధర్‌రెడ్డి అవిశ్రాంతంగా పని చేస్తున్నారు. ముఖ్యమంత్రి వెంటే ఉంటూ ప్రభుత్వం లో పటిష్ట నిఘా విభాగాన్ని కొనసాగిస్తున్నారు. గతం లోనూ ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చా రు. తెలంగాణ ఏర్పడగానే తొలి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా నియమితులైన ఆయన 2014 నుంచి 2016 వరకూ విశేష సేవలందించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే లూప్‌లైన్‌లో ఉన్న మిగతా 2లో..

# పేదలే నా దేవుళ్లు

## ప్రధానిలా నన్ను దేవుడు గైడ్ చెయ్యడం లేదు : రాహుల్ గాంధీ

- ఏదో ఒక స్థానానికి రాజీనామా తప్పదు
- ఒక్కదానికే పరిమితం కావాల్సిందే
- కేరళ సభలో ఏఐసీసీ అగ్రనేత, కాంగ్రెస్ ఎంపీ



**వయనాడ్(జనంసాక్షి):**2024 లోక్ సభ ఎన్నికల్లో కేరళలోని వయనాడ్ నియోజకవర్గం నుంచి గెలిపించినందుకు కేరళ ఓటర్లకు ఏఐసీసీ అగ్రనేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కృతజ్ఞతలు చెప్పారు. కేరళలోని మలప్పురంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. రాహుల్ గాంధీ వయనాడ్ నుంచే కాకుండా ఉత్తర్ ప్రదేశ్ లోని రాయ్ బరేలి నుంచి పోటీ చేసి విజయం సాధించారు. దీంతో అతను వయనాడ్ లేదా రాయ్‌బరేలిలో ఒక స్థానాన్ని వదులుకోవాల్సి ఉంటుంది. అయితే ఆ విషయంపై రాహుల్ గాంధీ స్పందించారు. తన డైలమాలో ఉన్నానని.. వయనాడ్, రాయ్ బరేలిలో ఏ నియోజకవర్గాన్ని వదులుకోవాలో తనకు తప్ప అందరికీ తెలుసని అన్నారు. తను తీసుకునే నిర్ణయంతో రెండు నియోజకవర్గాల ప్రజలు సంతోషంగా ఉండటమే తనకు కావాలని తెలిపారు. ఇక ప్రధాని మోదీపై తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు కాంగ్రెస్ అగ్రనేత. తాను దురదృష్టవశాత్తు మోదీలా కాకుండా మనిషిని అని.. ప్రధానిలా తనని ఏ దేవుడు గైడ్ చెయ్యడం లేదని అన్నారు. తనకు దేశంలోని పేదలు, వయనాడ్ ప్రజలు దేవుళ్లని తెలిపారు. అందుకే తాను వయనాడ్ ప్రజలకు కట్టుబడి ఉంటానన్నారు. ఇక అయోధ్య, ఉత్తరప్రదేశ్ లో బీజేపీ ఓటమి గురించి రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశం ఆత్మను, ప్రజల ఆలోచనలపై దాడి మిగతా 2లో..

# టెట్ ఫలితాలు

## విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ టెట్ ఫలితాలు వెల్లడయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టెట్ ఫలితాలను విడుదల చేశారు. టీజీ టెట్ 2024 ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. టీజీ టెట్-2024 పేపర్-1కు 57,725 మంది అర్హత సాధించగా, పేపర్-2కు 51,443 మంది అర్హత సాధించారు. పేపర్-1లో 67.13శాతం.. పేపర్-2లో 34.18శాతం అర్హత సాధించారు. టెట్-2024లో అర్హత సాధించని దరఖాస్తుదారులకు వచ్చే టెట్ కు ఉచితంగా దరఖాస్తు చేసుకునే వెలుసుబాటు ప్రభుత్వం కల్పించింది. ఇక, టెట్-2024లో అర్హత సాధించిన వారికి ఒకసారి ఉచితంగా డిఎస్సికి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. కాగా, గత మార్చి 15వ తేదీన టిజిటెట్ 2024 నోటిఫికేషన్ వెలువడగా.. పేపర్-1కు 99,958 మంది, పేపర్-2కు 1,86,423 మంది దరఖాస్తు చేసుకున్నారు. మే 20వ తేదీన ప్రారంభమైన మిగతా 2లో..








# బతుకులు బుగ్గిపాలు

**కువైట్‌లో ఘోర విషాదం**

## ఓ భవనంలో మంటలు చెలరేగి 41 మంది దుర్మరణం
## అందులో 40 మంది భారతీయులే..

- ప్రమాదంలో మరో 50 మందికి పైగా గాయాలు
- మృతులందరూ ఒకే కంపెనీలో పనిచేస్తున్న వారే..
- మృతుల కుటుంబాలకు ప్రధాని మోడీ సంతాపం

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**అరబ్ దేశం కువైట్ లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఓ భవనంలో మంటలు చెలరేగి 41 మంది మృతిచెందారు. వీరిలో 40 మంది భారతీయులే కావడం మరింత విషాదకరం. జీవనోపాధి కోసం సొంతవాళ్లకు దూరంగా వచ్చి ఓ కంపెనీలో పనిచేస్తున్న వీరంతా ఇలా దురదృష్టవశాత్తూ ప్రాణాలు కోల్పోయారు. దక్షిణ మంగాఫ్ నగరంలోని ఓ ఆరు అంతస్తుల భవనంలో బుధవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ప్రమాద మిగతా 2లో..



# ఏపీ సీఎంగా బాబు ప్రమాణం

- కొలువుదీరిన ఆంధ్రప్రదేశ్ కొత్త ప్రభుత్వం
- పవన్ కళ్యాణ్, లోకేశ్ తదితరుల ప్రమాణం
- ప్రమాణం చేయించిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్
- హాజరైన మోడీ,అమిత్ షా, గడ్కరీ తదితరులు

**విజయవాడ(జనంసాక్షి):**ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. గత ఎన్నికల్లో అతిపెద్ద విజయం సాధించిన కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నూతన ముఖ్యమంత్రిగా తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. కృష్ణా జిల్లా కేసరపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చంద్రబాబుతో ముఖ్యమంత్రిగా మిగతా 2లో..

# గ్రూప్-1 మెయిన్స్ షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్(జనంసాక్షి):**గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్‌ను టీఎస్‌పీఎస్సీ విడుదల చేసింది. అక్టోబర్ 21వ తేదీ నుంచి 27 వరకు మెయిన్స్ పరీక్షలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ మీడియంలలో మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రతి పేపర్ మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించనున్నారు. ఈ నెల 9వ తేదీన గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. త్వరలోనే ఫలితాలను విడుదల చేయనున్నారు. మెయిన్స్ పరీక్షల షెడ్యూల్ ఇలావుంది. అక్టోబర్ 21 జనరల్ ఇంగ్లీష్ మిగతా 2లో..





# మహారాష్ట్రలో వర్ష బీభత్సం

## 14 మంది మృతి

**మరత్వాడా(జనంసాక్షి):** మహారాష్ట్రలోని మరత్వాడా ప్రాంతంలో వర్షం బీభత్సం సృష్టించింది. జూన్ 1 నుంచి ప్రారంభమైన వర్షాల ప్రభావంతో.. ఇప్పటి వరకు 14 మంది చనిపోయారు. ఇందులో పిడుగుపాటు కారణంగా 11 మంది మృతి మిగతా 2లో..

# హమాస్, ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ప్రణాళిక



## ఆమోదం తెలిపిన ఐరాస భద్రతా మండలి

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**హమాస్, ఇజ్రాయెల్ మధ్య గత 8 నెలలుగా బీకర యుద్ధం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ పోరుకు ముగింపు పలకాలన్న ఉద్దేశంతో తెరపైకి తీసుకొచ్చిన కాల్పుల విరమణ ప్రణాళికకు ఐక్య రాజ్య సమితి భద్రతా మండలి సోమవారం ఆమోదం తెలిపింది. అమెరికా ప్రతిపాదించినటువంటి ఈ తీర్మానానికి మండలిలోని 15 సభ్య దేశాల్లో 14 దేశాలు ఆమోదం తెలిపాయి. రష్యా మాత్రం ఓటింగ్‌కు మిగతా 2లో..

# లైంగిక వేధింపుల కేసులో యడియూరప్పకు నోటీసులు



**కర్ణాటక,జూన్12(జనంసాక్షి):** మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారనే అభియోగాలపై కర్ణాటక మాజీ సీఎం, బీజేపీ నేత యడియూరప్పకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. పోక్సో (లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ) కేసుకు సంబంధించి విచారణకు హాజరుకావాలని కర్ణాటక పోలీసు క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సీఐడీ) నుంచి నోటీసులు వచ్చాయి. మైనర్ మిగతా 2లో..

# ఏపీ సీఎంగా బాబు ప్రమాణం



ప్రమాణం చేయించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఇది నాలుగోసారి. అనంతరం మంత్రులతో గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో సభా ప్రాంగణం జై చంద్రన్న నినాదాలతో మార్మోగిపోయింది. తెదేపా నేతలు, కార్యకర్తలు తమ స్థానాల్లోనే నిలుచుని చప్పట్లతో అభినందనలు పలికారు. ప్రమాణ స్వీకారం అనంతరం ప్రధాని మోదీతో పాటు వేదికపై ఉన్న పలువురు అతిథులు చంద్రబాబుకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీ, రామ్మోహన్‌నాయుడు, చిరాగ్ పాసవాన్‌తో పురంధేశ్వరి, మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్ షిండే, మాజీ గవర్నర్ తమిళిసై, మాజీ సిఎం పన్నీరు సెల్వం తదితరులు కూడా హాజరయ్యారు. పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు జాతీయ నాయకులు హాజరయ్యారు. సినీ ప్రముఖులు చిరంజీవి, రజనీకాంత్ దంపతులు, రామ్‌చరణ్ తదితరులు వచ్చారు. చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు జనసేన అధినేత పవన్ కల్యాణ్, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంత్రులుగా ప్రమాణం చేశారు. చంద్రబాబుతో పాటు మరో 24 మంది చేత గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేయించారు. మంత్రివర్గ కూర్పులో భాగంగా జనసేన నుంచి ముగ్గురు, భాజపా నుంచి ఒకరిని మంత్రివర్గంలోకి తీసుకున్నారు. సీనియర్లకు, యువతకు మధ్య సమతూకం పాటిస్తూ మంత్రివర్గాన్ని రూపొందించారు. ఇందులో 17 మంది కొత్తవారే కావడం గమనార్హం. ముగ్గురు మహిళలకు చోటు లభించింది. బీసీలు ఎనిమిది మంది, ఎస్సీలు ఇద్దరు, ఎస్టీ ఒకరు, ముస్లిం మైనారిటీల నుంచి ఒకరికి, వైశ్యుల నుంచి ఒకరికి అవకాశం దక్కింది. నలుగురు కాపులు, నలుగురు కమ్మ, ముగ్గురు రెడ్లకు అవకాశమిచ్చారు. తెదేపా నుంచి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంత్రివర్గంలో చేరారు. జనసేన నుంచి పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ మంత్రివర్గంలో చోటు దక్కించు కున్నారు. భాజపా నుంచి సత్యకుమార్ యాదవ్‌కు అవకాశం దక్కింది. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో... పవన్ కల్యాణ్ (జనసేన), నారా లోకేశ్ (తెదేపా), అచ్చెన్నాయుడు (తెదేపా),కొల్లు రవీంద్ర (తెదేపా), . నాదెండ్ల మనోహర్ (జనసేన),పి. నారాయణ (తెదేపా), వంగలపూడి అనిత (తెదేపా), సత్యకుమార్ యాదవ్ (భాజపా),నిమ్మల రామానాయుడు (తెదేపా), ఎన్.ఎమ్.డి ఫరూక్ (తెదేపా), ఆనం రామనారాయణరెడ్డి (తెదేపా), పయ్యావుల కేశవ్ (తెదేపా), అనగాని సత్యప్రసాద్ (తెదేపా),కొలుసు పార్థసారథి (తెదేపా), డోలా బాలవీరాంజనేయస్వామి (తెదేపా),గొట్టిపాటి రవి (తెదేపా), కందుల దుర్గేశ్ (జనసేన), గుమ్మిడి సంధ్యారాణి (తెదేపా), బీసీ జనార్దన్‌రెడ్డి (తెదేపా), టీజీ భరత్ (తెదేపా),ఎస్.సవిత (తెదేపా), వాసంశెట్టి సుభాష్ (తెదేపా), కొండపల్లి శ్రీనివాస్ (తెదేపా), మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి (తెదేపా) ఉన్నారు. ప్రమాణం చేసిన వారంతా తెలుగులోనే దైవసాక్షిగా ప్రమాణాం చేశారు. ఎన్ఎండి ఫరూక్ తెలుగులోనే అల్లా సాక్షిగా ప్రమాణం చేశారు. టిజి భరత్ ఇంగ్లీషులో ప్రమాణం చేశారు. ప్రమాణస్వీకారం అనంతరం ఒక్కొక్కరే ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు, ఇతర పెద్దలకు అభివాదం చేశారు. చంద్రబాబు పలువురిని మోడీకి పరిచయం చేశారు. పవన్ కళ్యాణ్ వేదికపై అందరికి అభివాదం చేసి, తన అన్న చిరంజీవికి మాత్రం పాదాభివందనం చేశారు. కార్యక్రమం ముగిసేంతవరకు

# తెలంగాణకు భారీ వర్షసూచన

## పలు జిల్లాల్లో ఈదురుగాలులతో వానలు



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణకు హైదరాబాద్ వాతావరణ శాఖ రెయిన్ అలర్ట్ ప్రకటించింది . పలు జిల్లాలకు భారీ వర్షాల హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలో ఈ రోజు నుంచి మూన్ సున్ సీజన్ ప్రారంభం కానుంది. కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్ జిల్లాలలో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇక ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. రాష్ట్రంలో గురువారం కూడా పలు జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్?, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ఉమ్మడి వరంగల్?, సిద్దిపేట, రంగారెడ్డి, మేడ్చల్ మల్గాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ రెండు రోజులు గాలుల వేగం 30 నుంచి 40 కిలోమీటర్ల వరకు ఉంటుందని పేర్కొంది. లోతట్టు ప్రాంతాలు మునిగిపోయే అవకాశం ఉంటుందని అప్రమత్తం చేసింది. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్?కు అంతరాయం కలిగే అవకాశం ఉందని సూచించింది.

# ఓట్ల కోసమే రామమందిరం

**బీజేపీని ఓడించి ఆలయ రాజకీయాలను ప్రజలు సరిచేశారు:శరద్ పవార్**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఓట్ల కోసమే బీజేపీ ప్రభుత్వం రామమరందిరం నిర్మాణం చేస్తే.. అయోధ్య ప్రజలు మతపరమైన రాజకీయాలకు ప్రోత్సాహం ఇవ్వమని చెప్పకనే చెప్పారని ఎన్సీపీ(ఎస్పీ) చీఫ్ శరద్ పవార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పూణే జిల్లాలోని బారామతిలో శరద్ పవార్ మాట్లాడారు. ఆలయ రాజకీయాలను ఎలా సరిదిద్దగలరో అయోధ్య ప్రజలు చేతల్లో చూపించారని, బీజేపీని ఓడించి ఆలయ రాజకీయాలను సరిచేశారని వ్యాఖ్యానించారు. కాగా, ఉత్తరప్రదేశ్‌లో అయోధ్య ఆలయం ఉండే ఫైజాబాద్ పార్లమెంట్ స్థానంలో బీజేపీ అభ్యర్థి ఓటమి చెందిన విషయం తెలిసిందే. 2019 ఎన్నికల్లో 300 కంటే ఎక్కువ సీట్లు గెలిచిన బీజేపీ.. ఇటీవల జరిగిన ఎన్నికల్లో 240 సీట్లకు పడిపోయిందని పవార్ అన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి 60 సీట్లు తగ్గాయని, ఇది చాలా తక్కువ మెజార్టీ అని చెప్పారు. ఈ సీట్ల తగ్గుదలలో ఉత్తరప్రదేశ్ కీలక రాష్ట్రంగా మారిందని, ఇక్కడి ప్రజలు విలక్షణమైన తీర్పు ఇచ్చారి పవార్ వ్యాఖ్యానించారు. దేశ ప్రజలు తెలివైన వారని, ఆలయం పేరిట ఓట్లు అడుగుతున్నారని గ్రహించి వైఖరి మార్చుకున్నారని తెలిపారు. ఫలితంగా బీజేపీ ఓటమి చెందిందన్నారు.ఓట్లు అడిగేందుకు రామమందిరమే ఎన్నికల అజెండాగా అయోధ్య ఆలయాన్ని ఉపయోగించడాన్ని చూసి తాము భయపడ్డామని పేర్కొన్నారు. కానీ ప్రజలు రాజకీయాలనుచ మత విశ్వాసాలను కలిపి చూడరని ముందే ఉహించానన్నారు. అందుకే ప్రజలు అనుకున్న దానికంటే భిన్నమైన తీర్పు ఇచ్చారన్నారు.

# పోలీస్ బాస్‌గా శివధర్‌రెడ్డి!



పలువురి సీనియర్ ఐపీఎస్‌లకు కీలక పోస్టులు ఇప్పించడంలో శివధర్‌రెడ్డి కృషి చేశారని భోగట్టా.

### ఫోన్ ట్యాపింగ్ చేజింగ్‌లో కీలక పాత్ర

గత సర్కారు హయాంలో రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల ఫోన్ ట్యాపింగ్ కుట్రలు జరిగిన అంశం తాజాగా వెలుగులోకి రాగా దాన్ని బట్టబయలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి సర్కారుదే. స్పెషల్ ఇంటలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబి)ని రాజకీయ బ్రోకర్ సంస్థగా మార్చినట్టు ఆరోపణలున్న దరిమిలా అందులో ప్రమేయమున్న పోలీసు అధికారులను ఒక్కొక్కరికి ఉచ్చుబిగిసేలా చేసింది. ఈ అంశంలో ఇంటిలిజెన్స్ విభాగం కీలక పాత్ర పోషించడం వెనుక శివధర్ రెడ్డి చాణక్యత ఉన్నట్టు తెలుస్తోంది. గత పాలకులకు రాజకీయ లబ్ది చేకూర్చే ప్రక్రియలో కొందరు ఉన్నతాధికారులు ఫోన్ ట్యాపింగ్ కుట్రలకు తెరతీసిన వైనాన్ని శివధర్‌రెడ్డి చాకచక్యంగా వెలుగులోకి తెచ్చినట్టు అందరి దృష్టిలో ఉంది. ఈ వ్యవహారంలో ఇప్పటికే పలువురు ఉన్నతాధికారులు ఇరుకునపడగా.. పెద్దతల కాయలు కూడా వెలుగులోకి రానున్నట్టు అందరూ భావిస్తున్నారు.

### శాఖలో భారీ ప్రక్షాళన..!

ఎన్నికల హడావుడి ముగియడంతో రాష్ట్రంలో భారీగా ఐపీఎస్ బదిలీలు జరనున్నట్టు తెలుస్తోంది. ఖాళీ ఏర్పడిన డీజీ ర్యాంకులను కూడా భర్తీ చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందులో ఐబీ చీఫ్ శివధర్‌రెడ్డి, హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డికి ఈ ర్యాంకులు దక్కే ఛాన్సున్నట్టు పోలీసు వర్గాల్లో టాక్. దీంతో రాష్ట్ర డీజీపీగా శివధర్‌రెడ్డి, ఎస్‌బీ చీఫ్‌గా శ్రీనివాస్‌రెడ్డి ఎంపిక ఖాయమేనని తెలిసింది. డీజీపీ ఎంపిక అనంతరం శాఖలోనూ భారీగా మార్పులు చేర్పులు చేయనున్నట్టు సమాచారం. పలువురు పోలీస్ కమిషనర్లతో పాటు ట్రాఫిక్ విభాగంలో ఉన్న పోస్టులను సైతం భర్తీ చేసేదిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

### నేపథ్యం..

రంగారెడ్డి జిల్లాకు చెందిన శివధర్ రెడ్డి 1994-బ్యాచ్ ఇండియన్ పోలీస్ సర్వీస్ అధికారి. ఎల్ఎల్‌బి చదివారు. హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ నుండి సివిల్ సర్వీస్ ఎగ్జామినేషన్ 1993లో టాపర్‌లో ఒకరు. తన సర్వీసు తొలినాళ్లలో ఏఎస్పీగా పనిచేసి, తర్వాత నల్గొండ, శ్రీకాకు ళం, గుంటూరు, నెల్లూరు జిల్లాల్లో పోలీసు సూపరింటెండెం ట్‌గా విధు లు నిర్వర్తించారు. నల్లగొండ, వరం గల్ ప్రాంతాల్లో సెమి తీవ్రవాదులను పసిగట్టి లా అండ్ ఆర్డర్‌ను కంట్రో ల్ చేయడంలో అద్భుతంగా పనిచే శారు. డిఐజిగా పలు ఉన్నత స్థానాల్లోనూ, ఏపీ అవినీతి నిరోధక శాఖ డైరెక్టర్‌గానూ కొనసాగారు. అసాధారణ పోలీసు సేవలకు రెండుసార్లు 'ప్రెసిడెంట్స్ మెడల్' లభించింది. రాష్ట్ర ఆవిర్భావం అనంతరం ఎంపికైన మొట్టమొదటి అఖిల భారత సర్వీసు అధికారుల్లో ఒకరైన బి.శివధర్ రెడ్డి.. రాష్ట్ర పోలీసింగ్‌ను సంస్కరించడంలో, ఫ్రెండ్లీ అండ్ ఫర్మిడబుల్ పోలీసింగ్ అనే భావనను ప్రవేశపెట్టడంలో కీలక ఆయన పాత్ర పోషించారు.

# టెట్ ఫలితాలు

టెట్ పరీక్షలు జూన్ 2వ తేదీతో ముగిశాయి. పేపర్-1కి 86.03 శాతం మంది, పేపర్-2కి 82.58 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు.పేపర్-1లో 67.13 శాతం మంది, పేపర్-2 లో 34.18 శాతం మంది అర్హత సాధించారు. పేపర్-1లో మొత్తం 85,996 మంది పరీక్ష రాయగా 57,725 మంది క్వాల్గి÷ అయ్యారు. పేపర్-2కు మొత్తం 1,50,491 మంది పరీక్ష రాయగా.. కేవలం 51,443 మంది మాత్రమే అర్హత సాధించారు. అభ్యర్థులు ఫలితాల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించాలని అధికారులు సూచించారు. గత ఏడాది జరిగిన టెట్ పరీక్షలతో పోలిస్తే ఈ ఏడాది పేపర్-1లో ఉత్తీర్ణత శాతం 30.24 శాతం, పేపర్-2లో ఉత్తీర్ణత శాతం 18.88 శాతం పెరిగిందని వెల్లడించారు. అయితే టెట్ దరఖాస్తుదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉపశమనం కల్పించింది. సారి టెట్ అర్హత సాధించనివారు వచ్చే టెట్‌కు ఉచితంగా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. అదేవిధంగా టెట్‌లో అర్హత సాధించిన వాళ్లు డీఎస్సీకి ఎలాంటి ఫీజులేకుండా ఉచితంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఇచ్చింది. ఎన్నికల కోడ్ కారణంగా టెట్-2024 ఫీజును తగ్గించలేకపోయామని ప్రభుత్వం తెలిపింది. అందుకే తదుపరి టెట్, డీఎస్సీ దరఖాస్తుదారులకు ఉపశమనం కల్పించాలని నిర్ణయించినట్లు వెల్లడించింది.

# మహారాష్ట్రలో వర్ష బీభత్సం..

చెందారు. డివిజనల్ కమిషనర్ కార్యాలయం రూపొందించిన ప్రాథమిక సర్వే నివేదిక ప్రకారం.. గత రెండు రోజుల్లో పర్భానీ, హింగోలి జిల్లాల్లో నాలుగు మరణాలు నమోదయ్యాయి. జూన్ 1 నుంచి మరత్వాడాలోని ఏడు జిల్లాల్లో వర్షాల కారణంగా 14 మంది ప్రాణాలు కోల్పోయారు. అందులో నాలుగు మరణాలు గత రెండు రోజుల్లోనే సంభవించాయి. నలుగురు బాధితుల్లో ఇద్దరు 14 ఏళ్ల బాలుడు, 40 ఏళ్ల మహిళ ఉన్నారు. వరద నీటిలో కొట్టుకుపోయి ఇద్దరు మృతి చెందగా, ఆవుల కొట్టం కూలి ఒకరు మృతి చెందారు. మరత్వాడాలోని మొత్తం ఎనిమిది జిల్లాల్లో ఏడింటిలో ఈ మరణాలు సంభవించాయి. సర్వే నివేదిక ప్రకారం, లాతూర్ జిల్లాలో అత్యధికంగా నాలుగు మరణాలు సంభవించగా, పర్భానీ మరియు నాందేడ్ ఒక్కొక్కటి మూడు మరణాలు నమోదయ్యాయి. మరో నాలుగు జిల్లాలు.. జల్నా, హింగోలి, బీడ్ మరియు ధరాశివ్ ఒక్కొక్కరు మరణించారు. జూన్ 1 నుంచి మరాత్వాడాలోని మొత్తం ఎనిమిది జిల్లాల్లో ప్రకృతి వైపరీత్యాల కారణంగా మనుషులే కాకుండా 251 జంతువులు కూడా ప్రాణాలు కోల్పోయాయి. గత రెండు రోజుల్లో 99 జంతువులు చనిపోయాయి. భారీ వర్షాల కారణంగా జూన్ 12న రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఎల్లో అలర్ట్, ఆరెంజ్ అలర్ట్‌లను వాతావరణ శాఖ ప్రకటించింది. మరోవైపు.. బీడ్ జిల్లాలో గత రెండు రోజుల నుంచి వర్షం కురుస్తూనే ఉంది. దీంతో.. మజల్‌గావ్ తాలూకాలోని కోతల గ్రామంలో రాత్రి కురిసిన భారీ వర్షానికి నదికి వరద పోటెత్తింది. లాతూర్ జిల్లాలోని నెల్వాడ్ గ్రామంలో వ్యవసాయం భూమి, రోడ్లు జలమయమయ్యాయి. గ్రామం నుంచి బయటకు వెళ్లే రహదారిపై నుంచి నీరు ప్రవహించడంతో గ్రామస్తులు బయటకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ భూమిలోకి నీరు చేరడంతో మట్టి కొట్టుకుపోయింది. వాగులు పొంగి పొర్లడంతో రహదారులు మూసుకుపోయాయి.

# హమాస్, ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ప్రణాళికకు ఆమోదం

గైర్హాజరైంది. మూడు దశలతో కూడిన కాల్పుల విరమణ ప్రణాళికను ఇజ్రాయెల్, హమాస్ లు తక్షణం అమలు చేయాలని ఈ తీర్మానం కోరింది. ఈ ప్రణాళికను అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ గత నెలలో ప్రకటించారు. కాల్పుల విరమణకు, యుద్ధానంతరం గాజా పాలనకు సంబంధించిన ప్రణాళికలకు మద్దతు కూడగట్టేందుకు అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఇజ్రాయెల్ లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో సమావేశం అయ్యారు. కాల్పుల విరమణ ప్రతిపాదన రావాల్సి ఉందని అన్నారు. కాల్పుల విరమణ ప్రతిపాదనకు ఇజ్రాయెల్ ఆమోదం ఉందని అమెరికా చెబుతున్నది. అయితే, అందులోని పలు అంశాలను నెతన్యాహు బహిరంగంగానే వ్యతిరేకించారు. హమాస్ ను అంతమొందించడానికే తాము ఇప్పటికే కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నారు. సంధి ప్రయత్నాలపై హమాస్ నుంచి ఇంకా ఎటువంటి అధికారిక స్పందనైతే రాలేదు. భద్రతా మండలి తాజా తీర్మానాన్ని ఆ ముఠా స్వాగతించింది. కాల్పుల విరమణ అమలవుతుందన్న భరోసా తమకు ఉండాలంటూ స్పష్టం చేసింది. కొన్ని అంశాలపై స్పష్టత కావాలని, ఈ పోరుకు శాశ్వత ముగింపు పలకాలని తెలిపింది. అమెరికా %-% ఇజ్రాయెలీ గూఢచర్య నెట్ వర్క్ ను తాము భగ్నం చేసినట్లు యెమెన్ లో హూతీ తిరుగుబాటుదారులు ప్రకటించారు. అయితే, కొద్దిరోజుల కిందట ఐక్య రాజ్య సమితి సిబ్బంది, దాతృత్వ సంస్థల సిబ్బందిని అరెస్ట్ చేసిన నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. దక్షిణ గాజాలోని రఫాలో జరిగినటువంటి ఒక పేలుడులో నలుగురు ఇజ్రాయెల్ సైనికులు మృతిచెందారు. 2006లో ఇజ్రాయెల్ సైనికుడు గిలాద్ షాలిత్ అపహరణలో కీలక పాత్ర పోషించిన ఉగ్రవాది ఓ భవనంలో ఉన్నాడంటూ సమాచారం అందడంతో ఆ భవనాన్ని పేల్చివేసేందుకు నెతన్యాహు సేన సిద్ధమైంది. అయితే, వారి వద్ద ఉన్నటువంటి పేలుడు పదార్థాలు ముందుగానే పేలడంతో నలుగురు సైనికులు మృతిచెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

## లైంగిక వేధింపుల కేసులో

# యడియూరప్పకు నోటీసులు

బాలికపై యడియూరప్ప లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఈ ఏడాది ప్రారంభంలో కేసు నమోదైంది. చీటింగ్ కేసులో సాయం కోసం ఫిబ్రవరి 2న యడియూరప్ప సాయం కోసం వెళ్లిన సందర్భంలో తన కూతురిపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు బాలిక తల్లి ఫిర్యాదు చేశారు. యడియూరప్పపై పోక్సో యాక్ట్‌తో పాటు ఐపీసీలోని సెక్షన్ 354(ఏ) కింద లైంగిక వేధింపుల కేసు నమోదైంది. యడియూరప్ప తన న్యాయవాదుల ద్వారా సీఐడీ ముందు హాజరు కావడానికి ఒక వారం పొడగింపు కావాలని అభ్యర్థించారు. ప్రస్తుతం ఆయన ఢిల్లీలో ఉన్నారు. ఇప్పటికే విచారణ బృందం మూడుసార్లు విచారించింది, ప్రస్తుతం ఆయన నాలుగోసారి విచారణకు హాజరుకావాల్సి ఉంది. తొలుత సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. తదుపరి విచారణ కోసం సీఐడీకి బదిలీ చేశారు. అయితే, యడియూరప్ప మాత్రం ఈ ఆరోపణల్ని ఖండించారు. నిరాధారమైనవిగా పేర్కొన్నారు. 81 ఏళ్ల యడియూరప్ప కర్ణాటక బీజేపీలో సీనియర్ నేత. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా 2008-2011 మధ్య, 2018లో కొంత కాలం, మళ్లీ జూలై 2019-2021 వరకు సీఎంగా పనిచేశారు. 2021లో సీఎంగా రాజీనామా చేశారు.

# బతుకులు బుగ్గిపాలు

సమయంలో భవనంలో 160 మంది ఉన్నారు. వీరంతా ఒకే కంపెనీలో పనిచేస్తున్నట్లు తెలిపింది. తొలుత కిచన్‌లో ప్రారంభమైన మంటలు క్షణాల్లోనే భవనమంతా వ్యాపించినట్లు అధికారులు వెల్లడించారు.ఈ ఘటనలో 35 మంది మంటల్లో కాలి సజీవదహనమవ్వగా.. మరో ఆరుగురు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 40 మంది భారతీయులేనని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ప్రమాదంలో మరో 50 మందికి పైగా గాయపడ్డారు. వీరిలో 30 మంది భారతీయులే. ఘటన జరిగిన భవనం కువైట్‌లోని అతిపెద్ద నిర్మాణ సంస్థకు చెందినదిగా తెలిసింది. ప్రమాదం జరిగిన సమయంలో భవనంలోని చాలా మంది నిద్రలో ఉన్నారు. దీంతో ప్రాణనష్టం ఎక్కువగా ఉన్నట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. కువైట్ అగ్ని ప్రమాద ఘటనపై భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 40 మందికి పైగా మరణించారని, మరో 50 మందికి పైగా బాధితులు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చేరినట్లు తెలిసిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. విషయం తెలిసిన వెంటనే కువైట్‌లోని భారతీయ రాయబారి ఘటనా స్థలాన్ని సందర్శించారని.. బాధితులకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రమాదంపై కువైట్ అధికారుల నుంచి మరింత సమాచారం కోసం ఎదురుచూస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఘటనపై ప్రషధాని మోడీ ఆరా తీసారు. బాధితులకు సాయంపై అధికారులతో చర్చించారు. తెల్లవారుజామున కార్మికులు నివాసం ఉంటున్న భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి పెద్ద ఎత్తున వ్యాపించాయి. భవనంలో మంటలు వేగంగా వ్యాపించడంతో చాలా మంది లోపల చిక్కుకున్నారు. ఈ ప్రమాదంలో ఐదుగురు కేరళీయులు మరణించినట్లు నివేదికలు వెల్లడించాయి. దట్టమైన పొగతో ఊపిరాడక చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 40మందికి పైగా స్పృహ తప్పి పడిపోయారు. అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని మంటలను అందుపు చేశారు. భవనంలో చిక్కుకున్న వారిని రక్షించి బయటకు తీసుకొచ్చారు. తీవ్రంగా గాయపడినవారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు‘ అని సీనియర్ పోలీసు కమాండర్ తెలిపారు. అగ్నిప్రమాదం కారణంగా 43 మంది ఆసుపత్రి పాలయ్యారని, వారిలో నలుగురు మరణించారని కువైట్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. పోలీసులు చెప్పిన 35 మరణాలకు అదనంగా నలుగురి మరణాలు ఉన్నాయా? అనేది స్పష్టంగా తెలియలేదు. మంటలను అదుపు చేశామని, ప్రమాదానికి గల కారణాలను పరిశీలిస్తున్నామని అధికారులు తెలిపారు.

### కువైట్ మృతుల కుటుంబాలకు మోడీ సంతాపం

నివేదికల ప్రకారం మృతుల్లో ఐదుగురు మలయాళీలు ఉన్నారు. మరో 40 మంది గాయపడ్డారు. అక్కడి కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 4.30 గంటలకు లేబర్ క్యాంపులోని కింది అంతస్తులోని ఒక వంటగదిలో మంటలు చెలరేగాయి. అవి క్రమంగా అపార్ట్మెంట్ లోని అన్ని గదులకు వ్యాపించాయి. కొందరు ప్రాణాలను దక్కించుకునేందుకు అగ్నిప్రమాదాన్ని గమనించి బయటకు దూకడంతో మరణించినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. మరికొందరు పొగ పీల్చడంతో, కాలిన గాయాలతో ఊపిరాడక మరణించారు. ఈ ప్రమాదంలో గాయపడినవారు అదాన్, జాబర్, ముబారక్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ప్రమాదం సంభవించిన భవనంలో ఎక్కువగా తమిళనాడు, కేరళ, ఉత్తర భారత ప్రజలు నివసిస్తున్నారు. కువైట్ అగ్నిప్రమాదంలో మరణించిన కుటుంబాలకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. "కువైట్ నగరంలో జరిగిన అగ్నిప్రమాదం బాధాకరం. నా ఆలోచనలు తమ సన్నిహితులను, ప్రియమైన వారిని కోల్పోయిన వారందరిపై ఉన్నాయి. క్షతగాత్రులు కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. కువైట్‌లోని భారత రాయబార కార్యాలయం పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తోంది. బాధితులకు సహాయం చేయడానికి అక్కడి అధికారులతో కలిసి పని చేస్తోంది" అని మోడీ చెప్పారు.

# పేదలే నా దేవుళ్లు



చేయడం వల్లే బీజేపీ ఓటమి పాలయ్యిందని అన్నారు. మన రాజ్యాంగంలో భారతదేశాన్ని రాష్ట్రాల యూనియన్ అంటారన్నారు రాహుల్. రాష్ట్రాలు, భాషలు, చరిత్ర, సంస్కృతి, మతం, సంప్రదాయాల కలయిక భారతదేశం అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. కాగా ఇటీవలి ముగిసిన ఎన్నికల్లో రాహుల్ గాంధీ వయనాడ్ నుంచి పోటీ చేసి తన సమీప సీపీఐ అభ్యర్థి అన్నీ రాజాపై 3 లక్షల 64 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించారు. 2019 ఎన్నికల్లో రాహుల్ గాంధా వయనాడ్ నుంచి పోటీ చేసి 4.3 లక్షల రికార్డు స్థాయి మెజార్టీతో విజయం సాధించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ మెజారిటీపై గాంధీ మాట్లాడారు. కేంద్రంలో ఏర్పడుతున్న ప్రభుత్వం వికలాంగ ప్రభుత్వం అని, ప్రతిపక్షాలు బీజేపీని చావుదెబ్బ కొట్టాయని అన్నారు. ప్రధాని మోదీ తన వైఖరి మార్చుకోవాల్సి ఆవశ్యకత ఏర్పడిందన్నారు. ప్రతిపక్షాలుగా తాము ప్రజల బాగు కోసం నిరంతరం పోరాడుతూనే ఉంటామన్నారు.

**ఏదో ఒక స్థానానికి రాజీనామా తప్పదు**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఏదో ఒక స్థానానికి రాజీనామా అంశంలో ఏ నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. ఆయన ఈసారి పోటీచేసిన వయనాడ్ (కేరళ), రాయ్‌బరేలీ (యూపీ)లో ప్రజలు ఆయన్ను మంచి మెజార్టీతో గెలిపించారు. దీంతో ఆయన ఇప్పుడు ఒక నియోజకవర్గాన్ని వదులుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈవిషయంపై రాహుల్ బుధవారం స్పందించారు. తాను ఎటువైపు మొగ్గాలో తేల్చుకోలేకపోతున్నట్లు వెల్లడించారు. ఏ నిర్ణయం తీసుకొన్నా రెండు నియోజక వర్గాలు సంతోషంగా అంగీకరిస్తాయన్నారు. ఆయన కేరళలోని మల్లప్పురంలో జరిగిన ఓ ర్యాలీలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు, వయనాడు ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. నేను ఓ విషయంలో ఎటూ తేల్చుకోలేకపోతున్నాను. ఏమైనా కానీ.. వయనాడ్ లేదా రాయ్‌బరేలీలో ఒక దానికే నేను ఎంపీగా ఉండాలి. నా నిర్ణయంతో రెండు నియోజక వర్గాలు హ్యాపీగా ఉండాలని కోరుకుంటున్నాను అని వ్యాఖ్యానించారు. సార్వత్రిక ఎన్నికల్లో విజయం అనంతరం తొలిసారి ఆయన కేరళను సందర్శించారు. ఈ రాష్ట్రం నుంచి రెండోసారి భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఎన్నికల ప్రచార సమయంలో తాను రాజ్యాంగ రక్షణకు పోరాడుతున్నట్లు రాహుల్ వెల్లడించారు. ఏదోఒక నియోజకవర్గాన్ని వదులుకొనే అంశంపై శనివారం దిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో తన అభిప్రాయాన్ని పార్టీ అధిష్ఠానానికి రాహుల్ తెలిపినట్లు తెలుస్తోంది. దీనిపై జూన్ 17న అధికారిక ప్రకటన వెలువడే అవకాశముంది. 2019 ఎన్నికల్లో యూపీలోని అమేఠీ స్థానంలో కేంద్ర మంత్రి స్మృతిఇరానీ చేతిలో ఓడిపోయిన రాహుల్.. కేరళలోని వయనాడ్ నుంచి గెలుపొందిన విషయం తెలిసిందే. ఈసారి ఎన్నికల్లో వయనాడ్‌తోపాటు రాయ్‌బరేలీలోను రాహుల్ పోటీ చేశారు. అమేఠీ, రాయ్‌బరేలీల్లో కాంగ్రెస్ గెలుపొంది తన కంచుకోటలను కాపాడుకుంది.

### 2.గ్రూప్-1 మెయిన్స్ షెడ్యూల్ విడుదల

(క్వాలిఫయింగ్ టెస్ట్) అక్టోబర్ 22 పేపర్ 1(జనరల్ ఎస్సే) అక్టోబర్ 23 పేపర్ 2(హిస్టరీ, కల్చర్ అండ్ జియోగ్రఫీ) అక్టోబర్ 24 పేపర్ 2 (ఇండియన్ సొసైటీ, రాజ్యాంగం అండ్ గవర్నెన్స్) అక్టోబర్ 25 పేపర్ 4(ఎకానమి అండ్ డెవలప్‌మెంట్) అక్టోబర్ 26 పేపర్ 5(సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ డాటా ఇంటర్‌ప్రిటేషన్) అక్టోబర్ 27 పేపర్ 6(తెలంగాణ మూవ్‌మెంట్ అండ్ స్టేట్ ఫార్మేషన్)

**తెలంగాణ ప్రభుత్వము**
**సూపరింటెండింగ్ ఇంజినీరువారి వారి కార్యాలయము,**
**మిషన్ భగీరథ సర్కిల్ :: ఖమ్మం**

**Short Tender Notice No.1&2/2024,Dt: Dt:11.06.2024**

వివిధ పనులకు ఈ -ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం కింద అర్హత కలిగిన సివిల్ కాంట్రాక్టర్ల నుండి బిడ్స్ ఆహ్వానించడమైనది. 1). భద్రాద్రికొత్తగూడెం జిల్లా గుండాల మండలం, లింగాగూడెం జీపీ, చెమలగూడెం(గ్రా॥) వద్దగల చెమలగూడెం ఓపెన్‌వెల్ వద్ద ఓపెన్‌వెల్ మరియు స్టైనింగ్‌ను నిర్మించుట. అంచనా విలువ రూ.10లక్షలు. 2) భద్రాద్రికొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం,యెదురుగడ్డ హబిటేషన్‌కు తాగునీటి సరఫరా కల్పించుట. అంచనా విలువ రూ.8లక్షలు. షెడ్యూళ్లు https://tender.telangana.gov.in వెబ్‌సైట్‌నందు తేది:18.06.2024 నుండి తేది: 25.06.2024 వరకు సా॥ 3గం॥ల వరకు లభించును. బిడ్స్ తెరచుతేది: 25.06.2024 సా॥ 4గం॥లకు.

**సం/- సూపరింటెండింగ్ ఇంజినీరు, మిషన్ భగీరథ సర్కిల్,ఖమ్మం**

DIPR No.45-DP/CL/ADVT/1/2024-25

**తెలంగాణ ప్రభుత్వం**
**మిషన్ భగీరథ డిపార్టుమెంట్**
**సూపరింటెండెంట్ ఇంజనీరు వారి కార్యాలయము:: ఎంబి సర్కిల్ నల్గొండ**

**ఈ -ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు**

నిట్.నం.02-19 ఎస్ఈ/ఎంబీఎన్ఎల్‌జీడీ/2024-25 తేది:11.06.2024

నల్గొండ జిల్లాలో వేర్వేరు మండలాలలో 18 పీహెచ్‌సీ సబ్‌సెంటర్లు నిర్మించుట. అంచనా విలువ రూ.20లక్షలు ప్రతీదీ ఎన్‌హెచ్ఎం/15వ గ్రాంట్ కింద మంజూరైనది. బిడ్ లభించు మొదలు తేది: 15.06.2024.మిగతా వివరాలు ఈ ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్‌ప్లేస్ www.tender.telangana.gov.in వెబ్‌సైట్‌లో నుండి తేది: 15.06.2024 నుండి పొందవచ్చును.

DIPR No.53-DP/CL/ADVT/1/2024-25 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు(ఆర్&బి)అసెంబ్లీ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- బడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీ ఎమ్మెల్యే
- పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలి
- అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



**స్టేషన్ ఘన్పూర్, జూన్ 12 (జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైనవిద్య ఉంటుందని, ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడిపించాలని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపిం చాలి స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. మండలంలోని చాగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట స్వాగత దినోత్సవం కార్యక్రమంలో మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకా లు, నోట్ బుక్స్, యూనిఫామ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరిని బడి బాట పట్టించాలని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం విద్యారం గానికి పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. పాఠశాలలో మెరుగైన సౌకర్యాల కల్పనకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేశారన్నారు. త్వరలోనే విద్యా కమిషన్ ఏర్పాటు ప్రభుత్వం చేయబోతుందని, విద్యా రంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరే విధం గా ఉపాధ్యాయులు చొరవ చూపాలని, ఆదిశగా విద్యా ర్థుల తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని అన్నారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఎంపీగా ఎన్నికైన తర్వాత మొదటి కార్యక్రమం బడిబాట కార్య క్రమం కావడం చాలా అదృష్టంగా బావిస్తున్నానని అన్నారు.కడియం ఫౌండేషన్ ద్వారా బ్యాక్ టుస్కూల్ కార్యక్రమాన్ని నిర్వహించం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందు తుందని తల్లిదండ్రులు తమపిల్లలను ప్రభుత్వ పాఠశా ల యొక్క పంపించాలని అన్నారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ద చూపాలని, కార్పొరేట్ పాఠశాల లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను రూపొందు తున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను ప్రభు త్వ పాఠశాలలోనే చేర్పించాలని అన్నారు. అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశా లల కన్నా ఎక్కువ ప్రభుత్వ పాఠశాలలోనే అనేక సదు పాయాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాము,ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, హెచ్ఎం జీ కొమురయ్య, సిడిపిఓ ఫ్లోరెన్స్, ఏసిపి భీమ్ శర్మ, ఏఎంఓ శ్రీనివాస్, తాసిల్దార్ వెంకటేశ్వర్లు,ఎంఆర్పి సిబ్బంది గిరి, లవన్, ప్రవీణ్, వెంకటేశ్వర్లు, జ్యోతి, శ్రీల త,రమేష్ కబడ్డీ అసోసియేష న్ జిల్లా అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ పోగుల సారంగ పాణి, నాయకులు లింగారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, ఆకుల నరసయ్య, దోమ ల ప్రభాకర్, నాగరబోయిన శ్రీరాములు, సమ్మయ్య, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేటలో నివాసం..
# తుంగతుర్తిలో విధులు..

- బస్సు టైములే.. డ్యూటీ టైములు..
- డ్యూటీ టైము కు రాని ఆర్టీసీ బస్సులు
- ఆలస్యంగా విధులకు హాజరు అవుతున్న సిబ్బంది
- సమయానుకూలంగా రాని బస్సులు

**తుంగతుర్తి, జూన్ 12 (జనంసాక్షి) :** అంగన్వాడీ టీచర్ నుండి ఉపాధ్యాయుల వరకు తుంగతుర్తిలో వివిధ శాఖల కు హాజరయ్యే ఉద్యోగులు సూర్యాపేట లో నివాసం ఉండి ప్రతిరోజు విధులకు హాజరవుతూ వచ్చి వెళ్తున్నారు వీరంతా సూర్యాపేటలో నివాసం ఉండి తుంగతుర్తికి కార్యాలయ విధుల నిమిత్తం వచ్చిపోతూ ఉంటారు. కానీ ఆర్టీసీ అధికారులు ఆఫీస్ టైములకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు నడవకపోవడంతో ఉద్యోగులు సూర్యాపేట నుండి విధుల నిమిత్తం రావడానికి నాన అగచాట్లు పడుతున్నారు. ఆర్టీసీ అధికారులు ఒక్క బస్సు మాత్రమే తుంగతుర్తి కేటాయించి ఆది ప్రతిరోజు నాలుగు నుండి ఐదు ట్రిప్పులు తిరుగుతుంది. ఇటీవల మరొక బస్సును తుంగతుర్తికి నడుపుతున్నారు. నియోజకవర్గ కేంద్రం కావడంతో ఇక్కడ 100 పడకల ఆసుపత్రి. తోపాటు వెంపటిల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది కాకుండా నాలుగు గురుకుల పాఠశాల సిబ్బంది. మండలంలోని వివిధ కార్యాలయం ఉద్యోగులు. ఉపాధ్యాయులు సమయానుసారంగా విధులకు హాజరు కావాలి. హాస్పిటల్ సిబ్బంది. ఉదయం 9 గంటలకే విధులకు హాజరు కావాలి. అంతేకాక ఉపాధ్యాయులు 10 గంటల లోపు ఇతర కార్యాలయ సిబ్బంది 10:30 కు విధులకు హాజరు కావాల్సి ఉంది. కానీ ఆర్టీసీ అధికారులు సూర్యాపేట నుండి ఉదయం 6 గంటలకు.7.30కు. 9 గంటలకు బస్సులు తుంగతుర్తికి నడుపుతున్నారు. ఉదయం 7:30 కి సిబ్బంది తుంగతుర్తి రావడానికి ఇబ్బంది పడుతుండడంతో 9 గంటల బస్సుకు తుంగతుర్తి కి ఉండడంతో ఆ బస్సు కాస్త పదిన్నర గంటలకు తుంగతుర్తికి చేరుకుంటుంది. 9 గంటలకు విధులు నిర్వర్తించాల్సిన హాస్పిటల్స్ సిబ్బంది 10:30 అయిన తరువాతనే విధులు నిర్వర్తిస్తున్నారు. దీంతో తాము సమయానికి విధులకు హాజరు కావలసి ఉన్న ఆ సమయంలో ఆర్టీసీ అధికారులు బస్సులు నడపడం లేదని దీంతో తాము ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొందని దీంతో తాము ఆలస్యంగా విధులకు హాజరవుతున్నామని ఉద్యోగస్తులు తెలుపుతున్నారు. తాము చేస్తున్న డ్యూటీ లకు అనుకూలంగా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను వేడుకుంటున్న కనికరించడం లేదని వాపోతున్నారు. దీంతో మండలంలో తుంగతుర్తి లో డ్యూటీలు చేయాలంటేనే విసుగు చెందుతున్నారు. ఒకవైపు సమయానికి బస్సులు లేక ఏదో ఒక విధంగా జనగాం బస్సు ఎక్కి అరవ పెల్లిలో దిగితే ఆటో లో చాలా ఇబ్బందులు పడుతూ తుంగతుర్తి చేరవలసి వస్తుందని దీంతో తాము అనేక ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి తమ డ్యూటీ సమయానికి అనుకూలంగా బస్సులు నడపాలని పలువురు ఉద్యోగస్తులు కోరుతున్నారు

# అంతిమయాత్రలో తేనెటీగల దాడి

- పరుగులు తీసిన బంధువులు...





కొత్తగూడ జూన్ 12 జనంసాక్షి:మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని ఎంచగూడెం గ్రామంలో రుద్రారపు వీరస్వామి మరణించగా అతని అంతిమయాత్ర నిర్వహిస్తున్న క్రమంలో టపాసులు పేల్చడం జరిగింది.తేనెటీగ పుట్టకు టపాసులు తగలడంతో ఒకసారిగా తేనెటీగలు బంధువులపై దాడి చేయడం జరిగింది.అంతిమయాత్ర మధ్యలో ఆపి పరుగులు తీసి తేనెటీగల నుండి తప్పించుకున్నారు.తేనెటీగలు కుట్టిన మరో ఇద్దరినీ 108 వాహనంలో మెరుగైన వైద్యం కోసం తరలించారు.

# సిరిసిల్ల అర్బన్ బ్యాంకు పాలకవర్గానికి సన్మానం





**రాజన్న సిరిసిల్ల, జూన్ 12 (జనంసాక్షి) :** ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన అర్బన్ బ్యాంకు పాలకవర్గ సభ్యులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,ఎమ్మెల్యే కేటీఆర్ సన్మానించారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు హైద్రాబాద్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. చైర్మన్ రాపెల్లి లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ అడ్డగట్ల మురళి తో పాటు డైరెక్టర్లను శాలువా కప్పి సన్మానించారు. పాలకవర్గానికి శు భాకాంక్షలు తెలిపారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. బ్యాంకు అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టనాధ్యక్షుడు జిందం చక్రపాణి, సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్, గుండ్లపల్లి పూర్ణచందర్, మ్యాన రవి, వొజ్జెల అగ్గిరాములు ఉన్నారు.

## మంత్రి కొండా సురేఖను కలిసిన జర్నలిస్టులు



**వరంగల్ ఈస్ట్, జూన్ 12 (జనం సాక్షి) :** వరంగల్ నగరం లోని కిల వరంగల్ ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వచ్చినటువంటి రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను వరంగల్ తూర్పు జర్నలిస్టులు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యపై మంత్రి కొండ సురేఖకు విన్నవించారు. దీనిపై మంత్రి సురేఖ మాట్లాడుతూ తాను ముఖ్యమంత్రి దృష్టికి సమస్య తీసుకెళ్తానని చెప్పడం జరిగింది. త్వరలో దీనిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు.

## జీవో 317పై కేబినెట్
# సబ్ కమిటీ సమావేశం

- దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు లోకల్ స్టేటస్

**హైదరాబాద్, జూన్12 (జనంసాక్షి) :** జీవో 317 పై ఏర్పాటైన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం అయ్యింది.ఈ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో కమిటీ చైర్మన్, రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ, సభ్యులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను సబ్ కమిటీ ప్రకటించింది. వాటిలో ముఖ్యమైనవి. ఈ కమిటీ సమావేశంలో దరఖాస్తులు చేసుకునే ఉద్యోగులకు జూన్ – 14 నుండి జూన్ – 30వ తేదీ వరకు అవకాశం కల్పించడం జరిగింది. ఈ సమావేశంలో వెబ్ సైటు ద్వారా దరఖాస్తులను లోకల్ స్టేటస్ – ఆప్షన్ ఇవ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల భార్య/భర్త లకు కూడా ఆప్షన్ ఇవ్వడం జరిగింది . మల్టిపుల్ అప్లికేషన్ల కు దరఖాస్తులకు అవకాశం కల్పించడం జరిగింది. ఆఫ్లైన్లో దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు రిసిప్ట్ ఇవ్వడం జరుగుతుంది. ఇప్పటివరకు 12 వేల 11 దరఖాస్తులను వెబ్సైట్ ద్వారా స్వీకరించడం జరిగింది. ఈ దరఖాస్తులను రీ – వెరిఫికేషన్ కు అవకాశం కల్పించడం జరిగింది. ఉద్యోగులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న తర్వాత ఆ దరఖాస్తు స్టేటస్ ను వారి సెల్ ఫోన్ కు మెసేజ్ ఇవ్వడం జరుగుతుంది.ఈ సబ్ కమిటీ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు శివశంకర్, రఘునందన్ రావు, జిఏడి అధికారులు పాల్గొన్నారు .

# తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం

- టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి మణి రాం సింగ్



**బెల్లంపల్లి, జూన్ 12, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రానుందని టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఠాకూర్ మణి రాం సింగ్ అన్నారు. బుధవారం బెల్లంపల్లి పట్టణంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా పార్టీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. పార్టీ ఆఫీసులో నాయకులు, కార్యకర్తలు అందరూ మిఠాయిలు తినిపించు కొని, పంచుతూ సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా మణి రాం సింగ్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అపూర్వ చాణక్యుడు అని, భవిష్యత్తు రూపకర్త, భావితరాలకు బంగారు బాటలు వేయగల ఏకైక నాయకుడు అని, అభివృద్ధిని ఆకాంక్షించే రోల్ మోడల్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొల్లు మల్లయ్య, సిహెచ్ రమేష్, ఎండి హసన్, అల్వాల కుమార్, జె కరుణకర్, కాసర్ల వెంకటేష్, మేకల నర్సింగ్, మహిళా అధ్యక్షురాలు ఏ సరోజ, అరుణ, సొంతం యాదగిరి, డి రాములు, ఆర్ గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు.

# తెరుచుకున్న వసతి గృహాలు

- విద్యార్థులకు స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు





ఖమ్మం జిల్లా ప్రతినిధి, (జనం సాక్షి): ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలు తెరుచుకున్నాయి. వేసవి సెలవుల తర్వాత బుధవారం ఆయా వసతిగృహాలు పున ప్రారంభించబడ్డాయి. నిన్న మొన్నటి వరకు విద్యార్థులు లేక వెలవెలబోయిన వసతి గృహాలు నేటినుండి కళకళలాడునున్నాయి. ఇప్పటికే వసతి గృహాల్లో అడ్మిషన్ల కోసం విద్యార్థుల తల్లిదండ్రులు హాస్టల్కు వస్తున్నారు. జిల్లా కేంద్రమైన ఖమ్మం తోపాటు, కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు, భద్రాచలం, వైరా, సత్తుపల్లి, మధిర పట్టణాల్లోని వసతి గృహాల్లో ప్రవేశాల కోసం విద్యార్థులు క్యూ కడుతున్నారు. పట్టణాలకు దూరంగా ఉన్న హాస్టల్స్ లో చేరేందుకు విద్యార్థులు అంతగా ఆసక్తి చూపించడం లేదు. పట్టణాల్లోని వసతి గృహాల్లో ప్రవేశాల కోసం ముందుగానే హాస్టల్ కు వెళ్లి సీటును కేటాయించాలని వసతి గృహ సంక్షేమాధికారులను కోరుతున్నారు.

**విద్యార్థులకు స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు**

వేసవి సెలవుల తర్వాత వసతి గృహాలకు వచ్చే విద్యార్థులను ఆకట్టుకునేందుకు వసతి గృహ సంక్షేమాధికారులు వినూత్న ప్రయత్నాల్లు చేస్తున్నారు. వసతి గృహాల ఎదుట స్వాగత ద్వారాలు ఏర్పాటు చేసి అందంగా అలంకరిస్తున్నారు. వసతికి వచ్చే విద్యార్థులకు పువ్వులు అందించి స్వాగతం పలుకుతున్నారు. వసతి గృహాలను చూస్తే ఇవి కళ్యాణ మండపాల అన్నట్లుగా ఉన్నాయి. ఇప్పటికే రెన్యువల్ విద్యార్థులు వసగృహానికి చేరుకుంటున్నారు. కొత్తగా ప్రవేశాల కోసం వచ్చే విద్యార్థులు వారి తల్లిదండ్రులను తీసుకొని వచ్చి దరఖాస్తు ఫారంలు నింపుతూ హడావిడిగా కనిపిస్తున్నారు.

**సమస్యలతోనే సహవాసం**

విద్యా సంవత్సరం ప్రారంభం అయినప్పటికీ కొన్ని వసతిగృహాలు సమస్యలతోనే కొట్టుమిట్టాడుతున్నాయి. మరమ్మతులు చేసే నాథుడే కరువయ్యాడు. ఇలాంటి వసతి గృహాలు ఎస్సీ, బీసీ,ఎస్టీల్లో ఉన్నాయి. జిల్లా కేంద్రంలోని కొన్ని వసతి గృహాలు సైతం సమస్యలకు ఆవాసాలుగా మారటం విద్యార్థుల సంక్షేమంపై నీలి నీడలు కమ్ముతున్నాయి. వేసవిలో రిపేర్లు చేయించాల్సిన వాటిని గాలికి వదిలేసి కొంతమంది వసతి గృహ సంక్షేమ అధికారులు జిల్లా కేంద్రాలు విడిచి పెట్టి టూర్ లకు వెళ్ళినట్లు ఆరోపణలు ఉన్నాయి. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకోకుండా కనీస మరమ్మతులు చేయించడంలో కొంతమంది వసతి గృహ సంక్షేమ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం విద్యార్థుల పట్ల వారికి ఉన్న శ్రద్ధను తెలియజేస్తోంది.

**వసతి గృహాల్లోని సమస్యలు పరిష్కరించాలి : మస్తాన్, పీడీఎస్యూ జిల్లా కార్యదర్శి**

విద్యార్థులకు ఇంటిని మరిపించే విధంగా ఉండాల్సిన వసతి గృహాలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. కొంతమంది సంక్షేమ అధికారులు కనీస మరమ్మతులు చేయించడంలో విఫలమవుతున్నారు. జిల్లా అధికారులు సైతం పూర్తిస్థాయిలో వీటిపై దృష్టి పెట్టడం లేదు. డివిజన్ అధికారులు చూచిచున్నట్లుగ్గా వ్యవహరించడం వసతిగృహ సంక్షేమ అధికారులకు శ్రద్ధ లేకుండా పోవడానికి కారణం అవుతుంది. తక్షణమే జిల్లా కలెక్టర్ వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాం.

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తూర్పు జయారెడ్డి



**సంగారెడ్డి, జూన్ 12 (జనంసాక్షి) :** తూర్పు జయా రెడ్డిని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ జాతీయ అధ్యక్షులు బివి శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. జయారెడ్డి 2023 ఎన్నికల్లో జగ్గారెడ్డి తరుపున ప్రచారంలో సంగారెడ్డి నియోజకవర్గంలో పాల్గొన్నారు. 2018లో జగ్గారెడ్డి జైలులో ఉన్నప్పుడు నియోజకవర్గంలో పార్టీ పగ్గాలు చేపట్టి కార్యకర్తల్లో ఆత్మస్థయిర్యం నింపారు. గత కొన్ని సంవత్స రాలుగా యూత్ కాంగ్రెస్లో క్రియాశీల పాత్ర పోషిస్తున్నారు. సొంతంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. పార్టీ కోసం పని చేస్తూ కార్యకర్తల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు.

## తెలంగాణ ప్రయోజనాలకు
# భంగం వాటిల్లితే ఊరుకోం

- ఇద్దరు సిఎంలు కలసి కుట్రలు చేస్తున్నారు : బాల్కసుమన్




**హైదరాబాద్, జూన్ 12 (జనంసాక్షి) :** తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే, మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు బాల్క సుమన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయిన పదేళ్ల తర్వాత తెలంగాణపై చంద్రబాబు, రేవంత్ రెడ్డి కలిసి కుట్రలు మొదలుపెట్టారని ఆరోపించారు. రిటైర్డు ఐఏఎస్ అధికారి, ఏపీ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి(సీఎస్) ఆదిత్యనాథ్ దాస్ను తెలంగాణ నీటిపారుదల, జల వనరుల శాఖ సలహాదారుగా నియమించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. నియామకం వెనక దాగి ఉన్న రహస్యం ఏంటో చెప్పాలని, వెంటనే పదవి నుంచి ఆయన్ను తొలగించాలని డిమాండ్ చేశారు.చంద్రబాబు డైరెక్షన్లో రేవంత్ రెడ్డి నడుస్తున్నారంటూ బాల్క సుమన్ మండిపడ్డారు. విభజన సమయంలో ఏపీలో కలిపిన ఏడు మండలాలపై సీఎం రేవంత్ రెడ్డి ఇంతవరకూ ఒక్క మాటా మాట్లాడలేదన్నారు. భద్రాచలం రూరల్ మండలం యటపాక, కన్నాయిగూడెం, గుండాల, పురుషోత్తపట్నం, పిచ్చుకలపాడు పంచాయతీలను రాష్ట్రంలో కలిపేలా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రయోజనాలకు ఎవరు విఘాతం కలిగించినా చూస్తూ ఊరుకోమంటూ తెలుగు రాష్ట్రాల సీఎంలను ఉద్దేశిస్తూ హెచ్చరించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
13 జూన్ 2024

# వన్నె తగ్గుతున్న తెలుగు

*విద్యావంతులు మాతృభాష సమస్యను ఎదుర్కొంటే మనం కలలు కంటున్న స్వేచ్ఛా భారతాన్ని సాధించలేమని, అన్ని స్థాయిలలో మాతృభాషను ప్రభుత్వ భాషగా, బోధనా భాషగా కొనసాగించాలని మహాత్ముడు ఆనాడే కోరారు. నేటికీ మహాత్ముడి మనోవ్యధను చిత్రించే పరిస్థితులు ఎందుకున్నాయో అందరూ ఆలోచించాల్సిన విషయమే.*



భారత రాజ్యాంగం (ఆర్టికల్ 350 ఏ), కొఠారి కమిషన్ ప్రాథమిక స్థాయిలో మాతృభాషా మాధ్యమం అనివార్యమైన అవసరం అని సూచించారు. యునెస్కో తో పాటు అనేక అభివృద్ధి చెందిన దేశాలు కూడా పిల్లలకు మాతృభాషలోనే చదువు చెప్పాలని చెబుతున్నాయి. ఉత్పత్తిలో అత్యున్నత స్థాయి అభివృద్ధి సాధించిన జపాన్ దేశీయ మాధ్యమాన్ని అత్యున్నత స్థాయిలో అమలు చేస్తోంది. భారత ప్రభుత్వం 2010 లో ప్రాథమిక స్థాయి నుంచి మాతృభాషా మాధ్యమాన్నే అమలు చేయాలని నిర్దేశించిన ప్పటికీ ఎలాంటి ఫలితం ఇవ్వకపోవడం బాధాకరమైన విషయం. చాలా దేశాలు మాతృభాషకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుండగా, మన దేశం మాత్రం ఆంగ్ల భాషకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం విచారకరం. యువత ఇంగ్లీషు భాషపై ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుండటంతో అన్ని రాష్ట్రాల్లో మాతృభాషా మాధ్యమాన్ని బోధించే ప్రభుత్వ పాఠశాలలు మూత పడే పరిస్థితి ఏర్పడింది. తెలుగు వద్దు ఆంగ్లం ముద్దు అంటూ ప్రైవేట్ పాఠశాలలు యువతను, తల్లిదండ్రులను విశేషంగా ఆకర్షిస్తున్నా, అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకోకపోవడం శోచనీయం.

**మాతృభాషలోనే ఎందుకు బోధించాలి**

భాష ఒక దేశం యొక్క నాగరికత, సంస్కృతి మరియు ప్రజా జీవితాన్ని ప్రతిబింబిస్తుంది. భాష అనేది భావాన్ని వ్యక్తీకరించడానికి మాత్రమే కాకుండా, భావాలు ఏకీకృతం చేయడానికి మరియు భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించడానికి సహాయపడుతుంది. మనం తల్లి నుండి మొట్టమొదటగా నేర్చుకునేది, ఎక్కువగా మాట్లాడేదీ, భావోద్వేగ లేదా హృదయాను గత సంబంధం కలిగినదీ, ప్రతిచర్యలో ఉపయోగించేది మాతృభాష. చదువు సమయంలో పిల్లలకు ఆసక్తి, అవగాహన పెంపొందించేందుకు మాతృభాషలో బోధన తప్పనిసరి. విద్యార్థులకు కొత్త విషయాలపై అవగాహన కల్పించడంలో మాతృభాష ముఖ్య పాత్ర పోషిస్తుంది. మాతృభాషలో బోధించడం వల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం, దేశభక్తి పెంపొందుతాయి. మాతృభాషలో వ్యక్తీకరించడం, బోధించడం మరియు నేర్చుకోవడం వంటి ప్రక్రియలు సులభతరం అవుతాయి. మాతృభాషలో విద్యాబోధన చేస్తే విషయం బాగా అర్థమవుతుంది. ఇంగ్లీషు మీడియంలో అదే చదివే పిల్లలు పాఠం పై పట్టు సాధించ లేరు. ఇంగ్లీషు మీడియంలో చదివిన వారిని, మాతృభాషా మాధ్యమం లో చదివిన వారిని పరిశీలించినప్పుడు మాతృభాషా మాధ్యమంలో చదివే వారికి పాఠ్యాంశాలపై ఎక్కువ అవగాహన ఉంటుంది.

తెలుగు మాధ్యమానికి ప్రాధాన్యత కొరత:

ఇప్పటివరకు ఏ పార్టీ అయినా ప్రాథమిక విద్యను ఇంగ్లీష్ మీడియానికి మార్చుతామని, తెలుగు ని ఒక సబ్జెక్ట్ గా మాత్రమే ఉంచుతామని హామీలు ఇవ్వడం జరిగింది అంతే తప్ప ప్రాథమిక విద్యను తెలుగు మాధ్యమం లో ఉంచి ఇంగ్లీష్ ని ఒక సబ్జెక్టుగా ఉంచుతామని ఏ ఒక్క పార్టీ కూడా ఇంతవరకు హామీ ఇవ్వలేదు. తెలుగు మాధ్యమం లో చదువుకు, ఉపాధికి ఏ పార్టీ కూడా హామీలు ఇవ్వకపోవడమే కాదు గత మూడేళ్ల నుంచి అనేక ప్రాథమిక పాఠశాలలను ఆంగ్ల మాధ్యమం గా మార్చారు. దీంతో పాటు మిగిలిన పాఠశాలలను కూడా మార్చే అవకాశాలు ఉన్నాయి. ఇక నుంచి అన్ని పాఠశాలలు ఇంగ్లీష్ మీడియం అవుతుం దనడంలో సందేహం లేదు. ఇందుకు కారణం విద్యార్థుల తల్లిదండ్రులు ఆంగ్లమాధ్యమంపై మక్కువ చూపుతున్నారనే ఒక్క కారణం చూపుతూ తెలుగు మాధ్యమాన్ని లేకుండా తీసిపారేస్తున్నారు. అందువల్ల విద్యార్థులకు మాతృభాష పై పట్టు కోల్పోవడమే కాక గురువులు చెప్పే పాఠం లోని సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం లేకుండా పోయింది. ఒకానొక సందర్భంలో మహాత్మాగాంధీ మాతృభాషలో విద్య ఉంటె స్వరాజ్యం ఎప్పుడో వచ్చేది అన్నారట. ఇది మాత్రం అక్షర సత్యమే, భాషా చాతుర్యం ఉంటే ఏదైనా సంక్లిష్టమైన విషయాన్ని సులభంగా పరిష్కరించగలము మరియు మనం చెప్పదలుచుకున్న ప్రతిదాన్ని క్షణాల్లో వివరించగలము. ఊహాత్మక ఆలోచనకు, ఊహాత్మక శక్తికి, సృజనాత్మకతకు మూలం మాతృభాష.

మాతృభాషను విస్మరించి పర భాషకు పట్టం ఎందుకు కడుతున్నారంటే ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా పర భాషలోనే దొరుకుతున్నాయి కాబట్టి అందుకు విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను ఆంగ్ల మాధ్యమంలోనే చదివించడానికి ఆసక్తి చూపుతున్నారు. మాతృభాషలో ప్రాథమిక విద్య లేనందున విద్యార్థుల్లో సృజనాత్మక నైపుణ్యం కోల్పోతున్నారు. ఆంగ్ల మాధ్యమం వల్ల పిల్లలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. అంతేకాకుండా ఆంగ్లమాధ్యమంలో చదివిన విద్యార్థులు తెలుగు మాట్లాడితే అందులో చాలావరకు తప్పులు ఉంటున్నాయి. అంటే వారు కనీసం మాట్లాడటానికి కూడా విముఖత చూపుతున్నారు. రాబోవు రోజుల్లో తెలుగు మాట్లాడేవారి సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశముంది. ఆంగ్ల మాధ్యమానికి ఉన్నంతగా ప్రోత్సాహకాలు తెలుగు మాధ్యమా నికి లేకపోవడంతో ప్రజలు కూడా తమ పిల్లలు ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడాలని మార్పు కోరుకుంటున్నారు.



**కోట దామోదర్**
**9391480475**

# కొసెల్లే దాకా యుద్ధమే!





**ఎండి.మునీర్**
**సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు**
**9951865223**

*ఎన్డిఏ ప్రభుత్వం ఒక వైపు కాంగ్రెస్, ఇండియా కూటమి లాంటి బలోపేతం అయిన విపక్షం ఒక వైపు! పార్లమెంట్ లో బయట ప్రజల కోసం, ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ఇచ్చిన హక్కుల పరిరక్షణ కోసం యుద్ధమే! ఏ జంగ్, తేరి హై నా మేరీ హై! జిందగీ జీనా హై తో హర్ ఖదం, జీనే, మర్నే కే లియే జిందగీ కే లియే హర్ ఖదం జంగ్ కర్నా సీఖో!(ఈ యుద్ధం నీది కాదు, నాది కాదు! ప్రజలది!జీవితం సాఫీగా కొనసాగాలంటే, ప్రతీ అడుగు, అడుగుకు యుద్ధం చేయాల్సిందే! )అదే జీవితం నేర్పుతున్నది. భారతదేశం లో గత పది ఏండ్లలో అందరూ నేర్చుకున్నది ఇదే!*

న్యాయం అడిగినందుకు ఇంకా ఉమర్ ఖాలిద్ లాంటి సామాజిక కార్యకర్త వెయ్యి రోజులు దాటినా ఇంకా జైల్లోనే ఉన్నాడు. ఎలా ఎంతోమంది అన్యాయంగా అరెస్ట్ కాబడీ జైలులోనే ఉన్నారు. అటు రాజకీయం గా చూస్తే ఢిల్లీ సీఎం కేజీరివాల్, మాజీ ఉపముఖ్యమంత్రి సిసోడియా, ఝార?ండ్ మాజీ సీఎం హేమంత్ సోరైన్ జైల్లో ఉన్నారు. కాశ్మీర్ లో ఇంజనీర్ జైల్లో ఉండి ఎంపీ గా గెలిచాడు. ఆయన జమ్మూ, కాశ్మీర్ మాజీ సీఎం ఓమర్ అబ్దుల్లా ను ఓడించాడు. అటు కాంగ్రెస్ నేత కిషోరి లాల్ చేతిలో బీజేపీ నేత మాజీ మంత్రి స్మృతి ఇరానీ చిత్తుగా ఓడిపోయారు. కర్ణాటకలో రేపిస్ట్ ప్రజ్వల్ రేవన్న ను ప్రజలు ఓడించారు.వారణాసి లో పీఎం నరేంద్ర మోడీ కి కేవలం లక్షా 50 వేల ఓట్ల మెజారిటీ ఇచ్చి, ప్రత్యర్థులకు 10 లక్షలకు పైగా ఓటర్లు మెజారిటీ తో గెలిపించి, నైతికంగా మోడీని ఓడించారు, అనక తప్పదు! బీజేపీ స్వంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేసే పరిస్థితి లేకుండా, ప్రభుత్వం ఏర్పాటుకు అవసరం అయిన 272 సీట్లు బదులు 240 సీట్ల లోనే గెలిపించారు. ఈసారి 400 సీట్లు దాటుదు ఖాయం అని దంకా బజాయించుకున్న బీజేపీ, పీఎం మోడీ కి ఇతర పార్టీ లతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయడం కూడ, ఒక రకంగా నైతిక ఓటమిగానే పేర్కొనక తప్పదు!

**72 మందిలో ఒక్కరు దొరకలేదా?**

పీఎం సహా మంత్రి వర్గం లోని 72 మందిలో ఆ సంఖ్యలో ఒక్క ముస్లిం మంత్రి లేకపోవడం, చూస్తే మోడీకి ముస్లింల పట్ల ఎంత ఆక్రోషం ఉందో స్పష్టం అవుతుంది. నక్వి లాంటి ముస్లింలు బీజేపీ లో ఉన్నారు. అయినా పదవి ఇవ్వలేదు.ఎన్నికల్లో గెలువని,ఎంపీలు కాని వారికి కూడ మంత్రి పదవి ఇచ్చారు.కాని ఇందులో ముస్లిం పీఎం కు కనిపించక పోవడం ఆందోళనకరం, అక్షేపనీయం! అస్సాంలోని ద్రిబు నుంచి కాంగ్రెస్ అభ్యర్థి ఇక్బుల్ హుస్సేన్ 10 లక్షల పై చిలుకు మెజారిటీ తో విజయం సాధించాడు. ఇది భారతదేశం లోనే నంబర్ వన్ మెజారిటీ,తాను వ్యతిరేకం గా ప్రచారం చేసిన సమాజం కు క్రెడిట్ వెళ్లడం మోడీకి జీర్ణించుకోలేని విషయం! అందుకే నేమో ఏకంగా ముస్లిం కు ఎవ్వరికి కూడ మంత్రి పదవి ఇవ్వకుండా ఇలా తాను తృప్తి పడి ఉంటాడు!

**పది ఏండ్ల ఇబ్బందులు!**

భారతదేశం ప్రధాని మోడీ, హోమ్ మంత్రి అమిత్ షా పది ఏండ్ల పాలనలో లౌకిక వాదులు, ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ను బతికించడం కోసం పోరాడిన వారు, నిర్భంధాలకు గురి అయిన వారికి మాత్రం పీఎం మోడీలో మార్పు వచ్చినట్లు ఏమీ కనిపించడం లేదు! అయితే ఈ సారి విపక్షం బలంగా ఉంది, విపక్షం హోదా కాంగ్రెస్ కు లభించబోతుంది, కాబట్టి కొంతలో కొంత నైనా న్యాయం జరుగుతుంది, అనే ఆశ కలుగుతున్నది. అందుకే నేను పదే పదే అంటాను, జీవితం అనేది సులభతరం కాదు, జీవితం ను సులభతరం చేసుకోవాల్సిన వస్తుంది! అందుకోసం, మానవ హక్కుల పరిరక్షణ కోసం, నిరంతరం న్యాయ యుద్ధం, అన్యాయానికి వ్యతిరేకం గా చేయాల్సి ఉంటుంది! అది నిరంతర ప్రక్రియగా కొనసాగించాలి!

**వారణాసిలో ప్రియాంక అభ్యర్థి అయితే?**

కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకా గాంధీ వారణాసి లో పీఎం మోడీ ప్రత్యర్థి అయి ఉంటే మోడీ ఓడిపోయే వారని రాహుల్ గాంధీ పేర్కొన్న మాట ఎందుకోగాని, నిజం అనిపించింది. నమ్మకం అనేది హిమాలయాలను అధిరోహిస్తుంది అంటారు, రాహుల్ గాంధీ లాంటి నమ్మకం గల నేతలే దేశానికీ అవసరం, అందుకే న్యాయం కోసం యుద్ధం అవసరం, జీవితం, జీవించడం కోసం బతుకు యుద్ధం అవసరం! దేశంలోని బడుగు, బలహీన వర్గాల జీవితాలు బాగుకోసం యుద్ధం అవసరం! పోరాడే వారికి మద్దత్తు అవసరం!ఇల్లు అలకంగానే పండుగ కాదు! ఇంకా చాలా పని ఉంది! విపక్షం లో కూర్చునే వారిని స్వపక్షంలో కి తీసుకుని రావాలి! అందాకా యుద్ధమే! బీ అలర్ట్!జైల్లో ఉన్న మనవాళ్ళ ను బయటకు తీసుకుని రావాల్సి ఉన్నది!

# కామ్రేడ్ రాధక్క(నిర్మల)కు విప్లవ జోహార్లు



గోదావరిలోయ ప్రతిఘట నోద్యమ నాయకురాలు, కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి నిర్మించిన భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు) పార్టీ కేంద్ర కమిటీ నాయకురాలు కామ్రేడ్ రాధక్క (నిర్మల) కు విప్లవ జోహార్లు! కామ్రేడ్ రాధక్క గత కొంతకాలంగా కాన్సర్ తో అలుపెరుగని పోరాటం చేస్తూ, 11-06-2024 న ఉదయం గం.9-30 ని. లకు తుదిశ్వాస విడిచారు. 1967లో నగ్జల్బరి " "వసంత మేఘ ఘర్జన" వెలుగులో దేశవ్యాప్తంగా పెల్లుబికిన సాయుధ రైతాంగ తిరుగుబాటులలో భాగంగా తుపాకి పట్టి మొట్టమొదటి సారిగా అడవి మార్గం పట్టిన కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి తో బాటు తనూ తుపాకి పట్టి, అత్యంత వెనుక బడిన ఆదివాసులను చైతన్య పరచి, సాయుధ పోరు బాటలో కామ్రేడ్ రాధక్క నడిపించారు. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి సహచరిగా ఆయనతో పాటు గోదావరిలోయలో ప్రతిఘటనోద్యమాన్ని నిర్మించారు. వర్గ శత్రు నిర్మూలనా పంథాను తిరస్కరించి, దీర్ఘకాల ప్రజాయుద్ధ పంథానే భారత విప్లవపంథాగా ప్రకటించి, అతివాద మితవాద ధోరణలను తుత్తునియలు చేసి, ప్రతిఘటనోద్యమ పంథాను ఆవిష్కరించి, భారత విప్లవోద్యమ దిశానిర్దేశం చేసిన కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డికి అండగా ఉంటూ, తుది శ్వాస వరకూ ఆయన నిర్దేశించిన పంథాను ముందుకు తీసుకుపోడానికి కృషి చేశారు. ఆయనతో పాటు అడవి ఉద్యమంలో ఎన్నో దాడులను, నిర్బంధాలనూ ఎదుర్కుంటూ మొక్కవోని నిబద్ధతతో పోరాటం సాగించారు. నిర్బంధాలు, అరెస్టులూ, అనారోగ్యమూ ఏనాడూ ఆమె దృఢ సంకల్పాన్ని సడలించలేక పోయాయి. కామ్రేడ్స్ చంద్ర పుల్లారెడ్డి, పొట్ల రామ నర్సయ్య, రాధక్క, సామ అంతిరెడ్డిల నాయకత్వంలోని పార్టీ సారథ్యంలో, గోదావరిలోయ ప్రజలు 5 లక్షల ఎకరాలు పోడు కొట్టి, ఇప్పటికీ సాగు చేసు కుంటున్నారు. ఏ పార్టీ కీ లేని, కేవలం మన పార్టీ కే ఉన్న ఘన చరిత్ర ఇది.

1980 పార్టీ మహాసభలలో, 1981 పార్టీ ప్లీనంలో కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి నాయకత్వంలో పార్టీ పంథాను రూపొందించుకుంది. డీవీ కృష్ణారెడ్డి, వేములపల్లి వెంకట్రామయ్య, మాదల నారాయణ స్వామి, పైలా వాసుదేవరావులు తెచ్చిన మితవాద ధోరణలను పార్టీ మహాసభలు తరస్కరించాయి. డీవీ కృష్ణారెడ్డి, వేములపల్లి వెంకట్రామయ్య లతో చేతులు కలిపిన చంద్రం, రవి, విక్రంల ముఠా తెలివిగా తాము తప్పు చేశామని ఒప్పు కుంటూ, కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి పంథానే సరైనదని ప్రకటించి, పార్టీలో ఉన్నత పదవులను చేపట్టింది. కానీ, తమ కుట్రలను కొనసాగించింది. 1980 పార్టీ మహాసభలలో కామ్రేడ్ రాధక్కను రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా ఎన్నుకున్నారు. 1982లో ఆమె అరెస్టయ్యారు. పైలా, చంద్రం, రవి ముఠా కామ్రేడ్ రాధక్క మీద దాడి మొదలు పెట్టి, పరోక్షంగా దాన్ని కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి మీద గురి పెట్టారు. 16 రాష్ట్రాలలో అత్యంత పెద్ద విప్లవ పార్టీని నిర్మించిన కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డిని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోకి అడుగు పెట్టవద్దని శాసించారు. 1980లో తప్పు చేశామని చెంపలేసుకొని పదవులను చేజిక్కించుకున్న ఈ ముఠా, తమ కుట్రలను కొనసాగించి 1984లో పార్టీని చీల్చింది.

అంతకు ముందే ఈ కుట్రలను పసిగట్టిన కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి పార్టీలో అన్య వర్గ ధోరణులకు వ్యతిరేకంగా, పాలకవర్గ కుట్రలకు వ్యతిరేకంగా పోరాడమని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. కానీ, ఆయన ఉక్కు గుండె చంద్రం ముఠా వెన్నుపోటును తట్టుకోలేక పోయింది. 1984 నవంబరు 9న కలకత్తా లో ఆగిపోయింది. అయినా కామ్రేడ్ రాధక్క మొక్కవోని ధైర్యముతో కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి పంథాను ముందుకు తీసుకు పోయారు.

తరువాత రెండు ఏళ్లకే రామచంద్రన్, కూర రాజన్నల ముఠా పంజాబ్ లో ప్రభుత్వం వద్ద లైసెన్సు తుపాకులు తీసుకొని, పార్టీ వ్యతిరేక కుట్రలు కొనసాగించి, 1988 లో పార్టీ ని చీల్చింది. 1984లో చంద్రం-పైలా ముఠా గానీ, 1988లో రామచంద్రన్, కూర రాజన్నల ముఠా గానీ పార్టీ లో రెండు పంథాల చర్చ జరగ నీయకుండా ఏకపక్షంగా పార్టీని చీల్చాయి. చంద్రం-పైలా ముఠా లాగానే పూర్తిగా దిగజారుడు రాజకీయాలను చేపట్టిన రామచంద్రన్, కూర రాజన్నల ముఠా తామే నిజమైన చంద్ర పుల్లారెడ్డి పార్టీ అని ప్రచారం చేసుకొని పార్టీ శ్రేణులలో గందరగోళం సృష్టించింది. పార్టీ ని చీల్చిన మూడు నెలలకే వచ్చిన కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 4వ వర్ధంతిని మాత్రం చేయలేదు. పాలక వర్గాలకు అమ్ముడు పోయి పార్టీని చీల్చిన ముఠాలన్నీ కూడా కామ్రేడ్ రాధక్కపై వ్యక్తిగత నిందా పూర్వక దాడులు చేశాయి. కానీ, అక్క వాటిని ఎప్పుడూ పట్టించుకోకుండా కామ్రేడ్ కిషన్ దేవ్ సేథి, కామ్రేడ్ ఫణి బాగ్చీ, కామ్రేడ్ మధుసూదన్ రాజ్ లతో కలసి కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి పంథాను ముందుకు తీసుకు పోయింది.

1980ల లోనే కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి ఒక చారిత్రక ప్రకటన చేశారు. అప్పటి వరకు పాలక వర్గాలు భూ సంస్కరణలు, గరీబీ హటావో లాంటి తాయిలాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూశారు. కానీ ప్రజలు ఇంకెంత మాత్రం మోసపోరని గ్రహించిన పాలక వర్గాలు కుల, మత, భాషా, ప్రాంతీయ తత్వాలను రెచ్చగొట్టి ప్రజలను విభజించి పాలించాలని కుట్రలను పన్నుతున్నారని ప్రకటించారు. సరిగ్గా అప్పటి నుంచే పాలక వర్గాలు ఈ సంకుచిత తత్వాలను రెచ్చగొట్టే రాజకీయాలను చేపట్టడం మనం గమనించ వచ్చు. సీపీఐ, సీపీఎం లతో సహా అన్ని పాలకవర్గ పార్టీలూ దీనికి అస్తిత్వ వాదమనే ముద్దు పేరు పెట్టి ప్రజలపై ప్రయోగించారు. విప్లవ పోజులు పెట్టే పార్టీలు కూడా పాలక వర్గాల ఈ కార్యక్రమాన్ని భుజాన వేసుకుని ఊరేగడం చూస్తుంటే, కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 40 ఏండ్ల క్రితం చెప్పిన మాటలు అక్షర సత్యాలుగా ఋజువైనట్లుగా మనం గమనించ వచ్చు. కామ్రేడ్ రాధక్క, కామ్రేడ్ మధుసూదన్ రాజ్ లు తమ ఆఖరి శ్వాస వరకూ ఈ విషయాన్ని ఎలుగెత్తి చాటారు.

ఈ పార్టీకి వెన్నుపోటు పొడిచి, అక్క మీద అభాండాలు వేసిన ముఠాలన్నీ ఈరోజు అక్కను పొగుడుతూ ప్రకటనలు చేస్తున్నాయి. ఆ ప్రకటనల్లోనూ, అక్కపై కొన్ని విసుర్లూ, అక్క రాజకీయంగా క్రియాశీలకంగా లేదనే అబద్ధపు ప్రచారాలు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు) కేంద్ర కమిటీ ఈ అబద్ధపు ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నది. అలాగే భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు) చంద్ర పుల్లారెడ్డి పేరు మీద ఎందరో బూటకపు విప్లవకారులు ప్రకటనలు ఇస్తున్నారు. అలాంటి వారిని తిప్పి కొట్టాలని ప్రజలకు పిలుపు ఇస్తున్నాం. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి, కామ్రేడ్ రాధక్క లు నడిపిన ప్రతిఘటనా పోరాట పంథాలో పార్టీని మున్ముందుకు తీసుకు పోతూ, నూతన ప్రజాస్వామిక విప్లవ బాటలో మున్ముందుకు పోతామని ప్రతిజ్ఞ చేస్తుంది.

**(అంత్యక్రియలు 13-06-2024 గురువారం 11 గం.లకు ధోబీ ఘాట్, సైదాబాద్, హైదరాబాద్)**

**శేఖర్**
**కార్యదర్శి, కేంద్ర కమిటీ**
**భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు)**

# వాన హైకూలు

వాన సైన్యానికి
వరదకరువు ఉరుకులు
కొండపై వాన
లోయలో హోరు
దారులు ధ్వంసం
నింగిపై రంగు
చల్లింది వాన
అదిగో హరివిల్లు
జల ఖడ్గాలకు
ముక్కలు ముక్కలైన
రహదారులు
వాన తెచ్చింది సెలయేరు
గూట్లోని కాగితం
ఇప్పుడు పడవ శిథిలం
పక్షి ఆవాసం ఖేచర ఆర్తనాదం
వానకు దీపాలారిపోయాయి
మేఘం టార్చి వెలిగించింది
మెరుపు
ఎడతెగని
నా కన్నీటికి
జత కూడిన వాన
వాన ఆరుబయట
బురద గుండెల్లో
వానకి హృదయ కవాటాలు
బద్దలు వెలిగిన
ఊహా జ్యోతులు
కురిసింది నేలపైన
తడిసింది మాత్రం
గుండె గూడు
వాన వరద
బయట నుండి చొరబడ్డాయి
మది గదుల్లోకి
ఎక్కడినుంచో కొట్టుకొచ్చిన
జ్ఞాపకాల ప్రవాహం
మా గుడిసెలోకి చేరవేశాయి
జడి వాన అలజడి
మదిమూలల్లో
స్మృతుల సవ్వడి
వీధి అంతా జల్లులు
మనసంతా మల్లెలు
వానొచ్చి
వరద పారింది
ఊహల్లోకి హృదయం జారింది
అకాల వానాగ్నికి
ఆహుతైన
అన్నదాత పంట
అకాల వానకి
చేతికాడి అన్నం బుగ్గి
దేహాన్ని తడిపి వాన
జ్ఞాపకాలను
నిద్ర లేపింది
పడుకున్న ఊసులన్నీ
లేచాయి
వానని చూసాక
రాళ్ళవాన
కొడిగడుతున్న రైతు సౌధం
వానకు ఇల్లంతా బురద
మా బ్రతుకుల్లో కూడా
కోటను కడిగింది వాన
గుడిసెను మాత్రం కూల్చేసింది
జోరువాన కొమ్మ నుండి
రాలిన పక్షి గూడు
పిట్ట ఏకాకి నీవు రాకముందు
నదుల్లో నిర్జీవం
వచ్చాక చైతన్యం
నీవు వచ్చాక ఎడారిలో
హేమంత సీమంతం
నీతో పాటు జతగా
కదిలింది వసంతం
వాన వచ్చింది
గోడుగైన హరిత చైతన్యం
నీవు సృష్టించిన
సెలయేళ్లలో
చిట్టి చేపల జలకాలు
ద్రోహికి సైతం
దాహం తీర్చేస్తూ
ఈ మానవత్వ వాన
అదేంటి వాన
కురుస్తూ కురుస్తూ
నా గుండెల్లోకి చొరబడింది
నా ఆవిరి హృదయం పై
అదే పనిగా
కురుస్తున్న వాన
ఒక్కో చినుకు రాళ్లకి
జ్ఞాపకాల ద్వారాలు
తెరుచుకున్నాయి
వాన ఊరికే వెళ్లలేదు
ఊరిని కూడా
ఈడ్చు కెళ్ళింది
ఆమె దేహాన్ని తడిపేసింది
సౌందర్య సొబగులు
బయటకు వచ్చాయి
గాలిలో వాన ఆటకి
గాలిపటాలు
మా పూరి గుడిసెలు
ఇసుక తిన్నెల కింద
దాచిన నా ఊహల్ని
బయటకి లాగింది వాన
వాన ప్రకృతిని ఉతికి
నింగిలో ఆరేసింది
ఇంద్రధనస్సు
అమ్మ కోపంలా
అలా వచ్చి వెళ్లావు
చల్లని వరాన్ని ఇచ్చి
స్వాతి చినుకులు
రాలుతూ
ఇలా
ముత్యాలుగా
మారాయి
నీవు నడుస్తుంటే
మహా వృక్షాలు
నేలకూలి
నమస్కరిస్తున్నాయి
పైనుండి వచ్చి
నదుల్లో సాగి కడలిని చేరింది
వచ్చినప్పుడు స్వచ్ఛంగానే
నేలను చేరి బురదైంది
స్వేచ్ఛగానే వచ్చావు
కడలి నిన్ను
ఖైదూ చేసింది
ఎంత చెలరేగినా
నిన్ను లాగేసింది
సాగరం
చినుకుల్ని బంధించిన
నదులు వానని
సాగరానికి బలిచ్చాయి
ముళ్ళపై కూడా
చల్లగా కురిసింది
గాయాలు కొత్త కాదు
కలం బరువెక్కింది
కలం నిండా వానే



**డా. సింహాచలం**
**లక్ష్మణ్ స్వామి**
**హైదరాబాద్**
**9908289830**

# తీపి జ్ఞాపకం

కొత్త పుస్తకాల్ని
మొదటిసారి తడిమినప్పటి
మధురమైన జ్ఞాపకం.
పేజీలు తిరగేస్తున్నప్పుడు వచ్చే
కమ్మటి వాసన,
అంటిన అట్టాలను వేరుచేస్తూ
అపురూపంగా నోట్బుక్ మడతలు
విప్పిప్పటి శబ్దం.
పుస్తకాలకి రంగురంగుల
అట్టలేసుకొని
బ్యాగుల్లో సర్దుకుని
గుండెల నిండా తృప్తిగా గాలిని
పీల్చుకుని
రేపటి కోసం
ఎప్పుడెప్పుడు తెల్లవారుతుందాన్న
ఆలోచనల్ని
మదినిండా నింపుకొని
నిదురించిన
ఆ రాత్రి
ఎంత సుదీర్ఘమైనదో కదా....
పెన్నులు
పుస్తకాలు
కంపాక్స్ లో అమర్చుకున్న
పెన్సిళ్ళ చప్పుడు.
వాడి వాడిగా
మొదటి రోజున
బడిలో వేసిన
మొదటి అడుగు
ఎప్పటికీ ఓ తీపి జ్ఞాపకమే.

**సైదులు ఐనాల**
**ప్రిన్సిపాల్ సీఓఈ బెల్లంపల్లి**

# బడిబాట కార్యక్రమం ఆశించిన ఫలితాలు సాధించేనా...!

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బడి బాట కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుంది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా విద్యాశాఖ రూపొందించిన బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యయనీయులు పాల్గొని ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి బడికి వెళ్లె పిల్లల సంఖ్య తెలుసుకుంటూ స్కూల్ కు వెళ్లని పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ బాల కార్మిక నిర్మూలనకై కృషి చేస్తున్నారు. రోజు జిల్లాలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు అవగాహన ర్యాలీని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. టీచర్లు గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ తమ పిల్లలను ప్రభుత్వ బడులకు పంపాలని కోరుతున్నారు. సర్కార్ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధన, విశాలమైన తరగతి గదులు, ఆట స్థలం, డిజిటల్ స్మార్ట్ బోర్డ్ , నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని వారి తల్లిదండ్రులకు వివరిస్తున్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం జూన్ 19 వరకు కొనసాగనున్న ఈ బడిబాటలో భాగంగా ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్యను పెంచడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది కానీ ఇది ఎంత వరకు అమలు అవుతుందో వేచి చూడాలి. పిల్లలు ప్రభుత్వ స్కూళ్లలో చదివితే వచ్చే విద్యా, ఆపై అవకాశాలపై తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించబోతున్నారు కానీ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉత్తీర్ణత సాధించలేక పోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడి బాట ప్రచారాన్ని అమ్మ కమిటీలకే బాగోగులు, బాధ్యతలను అప్పగించారు. ప్రైవేటు మోజు నుంచి తల్లిదండ్రుల్లో మార్పు తెచ్చే ప్రయత్నం చేయనున్నారు సంబంధింత అధికారులు. బడి బాట కార్యక్రమంలో అనేక అంశాలను అధికారులు ప్రచారం చేయనున్నారు అవి ఏమిటంటే ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకురావడం, విద్యార్థుల నమోదు శాతం పెంచటం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం బడిబాట కార్యక్రమం నిర్వహిస్తుంది. ఈసారి ప్రభుత్వం వినూత్నంగా ప్రచారం ప్రారంభించింది కానీ ఎంత వరకు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను జాయిన్ చేస్తారన్నది చర్చ. గవర్నమెంట్ బడులలో నాణ్యమైన విద్యను పిల్లలకు అందించాలని తల్లిదండ్రులను చైతన్యవంతులను చేస్తుంది ప్రభుత్వం. ప్రైవేటు స్కూల్స్ లో చేరితే రూ.50 వేల నుంచి రూ 1.50 లక్షల వరకు ఖర్చవుతుందని, ఇప్పుడు ఆదా చేసే డబ్బును మీ పిల్లల ఉన్నత చదువులకు పొదుపు చేయమంటూ సరికొత్తగా ప్రచారం చేపట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేకంగా దృష్టి సారించింది కానీ దాంట్లో ఎంత వరకు విజయం సాధిస్తుందో చూడాలి. ప్రైవేటుపై మోజు తగ్గించేందుకు గతంలో ఎన్నడూ లేని విధంగా తల్లిదండ్రుల్లో మార్పు తీసుకురావాలని ప్రయత్నాలు ప్రారంభించింది. రాష్ట్రమంతటా ప్రతి పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసింది. వీటి అధ్వర్యంలో అన్ని పాఠశాలలను కొత్త హంగులతో తీర్చిదిద్దుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్, తెలుగు మీడియంలో విద్యాబోధనతోపాటు విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం అందిస్తోంది. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఒక జత షూస్ను ఉచితంగా అందిస్తోంది ప్రభుత్వం. బడి ఈడు పిల్లలను, బడిమానేసిన విద్యారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు అమ్మ ఆదర్శ కమిటీలతోపాటు, విద్యా శాఖాధికారులు, హెడ్మాస్టర్లు, యువజన సంఘాలు, ప్రజా ప్రతినిధులు ఇందులో పాల్గొంటారు.

రాష్ట్రంలో మొత్తం 26,823 పాఠశాలలను గుర్తించింది. 20,680 చోట్ల ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేశారని సమాచారం. 17,729 పాఠశాలల్లో అవసరమైన పనులన్నీ ఈ కమిటీలకు అప్పగించారు. పాఠశాలల్లో తలుపులు, కిటికీలు, బ్లాక్ బోర్డులు, ఎలక్ట్రిక్ స్విచ్ బోర్డులు, ఫ్యాన్లు, మరుగుదొడ్ల తాత్కాలిక మరమ్మతుల పనులన్నింటినీ ప్రభుత్వం పాఠశాల పునర్ ప్రారంభానికి ముందే మొదలు పెట్టింది. ఈ పనులకు రూ.667.25 కోట్లు కేటాయించింది. అందులో ఇప్పటికే రూ.147 కోట్లు కమిటీలకు అడ్వాన్సుగా కూడా చెల్లించిందని సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. ప్రభుత్వం చేస్తున్న హడావుడి మంచిదే కానీ ఎంత వరకు అనుకున్న లక్ష్యాలు నెరవేరుస్తుందని అందరు ఎదురు చూస్తున్న తరుణం. ప్రభుత్వానికి సంపూర్ణ అక్షరాస్యతను తీసుకు రావడం ఒక సవాలుగా మారనుంది కేంద్ర, స్వచ్ఛంద సంస్థలు బాల కార్మికులు నిర్మూలకై పోరాడుతున్న పూర్తి స్థాయిలో బాల కార్మికులను గుర్తించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమౌతున్నాయి. అదే విధంగా ప్రైవేటు స్కూల్ లలో ఫీజులను నియంత్రించ లేక పోతున్నాయి. దీంతో చదువు వ్యాపారంగా మారింది. పేద విద్యార్థులకు నాణ్యమైన చదువు అందలేక పోతుంది. ఐబిటీ, సీబీఎస్, ఎస్ ఎస్ సీ, వంటి సిలబస్ లు ప్రభుత్వ పాఠశాలలో పెడితే బాగుంటుందని విద్యార్థులు అభిప్రాయ పడుతున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న బడి బాట కార్యక్రమం ఎంతవరకు విజయవంతం కానుంది అని వేచి చూడాలి.

**మిద్దె సురేష్**
**9701209355**

# అవినీతిమయంగా మున్సిపల్ కార్పొరేషన్

- నూతన మున్సిపల్ కార్యాలయం లేక బిఆర్ఎస్ భవనమా ?
- మున్సిపల్ సర్వసభ సమావేశాన్ని బహిష్కరించిన కాంగ్రెస్ కౌన్సిలర్లు
- జనన మరణ ధ్రువపత్రాలకు 4000 రూపాయలా..?

**శంషాబాద్, జూన్ 12 (జనం సాక్షి)**

శంషాబాద్ నూతన మున్సిపల్ కార్యాలయమా లేకా బిఆర్ఎస్ భవనమా అంటూ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు సర్వసభ సమావేశంలో మండిపడ్డారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని నూతన మున్సిపల్ కార్యాలయానికి పరిశీలించడానికి వెళ్లేటప్పుడు మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు కౌన్సిల్ సభ్యులైన తమ అందరికీ సమాచారం ఇవ్వకుండా కేవలం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ భవనమా అన్నట్లుగా కేవలం బిఆర్ఎస్‌కి సంబంధి ంచిన కౌన్సిలర్లు వెంటపెట్టుకొని వెళ్లడం ఎంతవరకు కరెక్ట్ అన్నారు. మున్సిపల్ కమిషనర్ బిఆర్ఎస్ నాయకునిగా వ్యవరించడం సరికాదన్నారు. శంషాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సర్వసభ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ సంజయ్ యాదవ్ మండిపడ్డారు. సర్వ సభ సమావేశం నుంచి కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఏడుగురు కౌన్సిలర్లు, సంజయ్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, బండి భాగ్యలక్ష్మి, బద్రు నాయక్, అమృతా రెడ్డి, స్రవంతి శ్రీకాంత్ రెడ్డిలు మస్రత్ జాన్ తాజ్ బాబా లు వాకౌట్ చేశారు. సమావేశం నుంచి బయటికి వచ్చారు. కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాలుగా మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్‌ను కుమ్మక్కై తమ వాడుకు రావలసిన నిధులను అడ్డుకోవడమే కాకుండా అభివృద్ధి చేయలేకపోయారు, దీనితో తాము బిఆర్ఎస్‌ని వీడి కాంగ్రెస్‌లో చేరామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లకు నిధులు కేటాయించకుండా తమ వార్డు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నామంటూ వాపోయారు. స్మశాన వాటిక కోసం నిధులు విడుదల చేయండి అంటూ పలుసార్లు మొరపెట్టుకున్న లాభం లేకుండా పోయిందన్నారు. లైటింగ్ ఫెసిలిటీ ఏర్పాటు చేయాలి ని మున్సిపల్ చైర్మన్ తో కమిషనర్ తో మాట్లాడిన లైట్లు వేసే పరిస్థితి కూడా లేదన్నారు. చైర్మెన్, వైస్ చైర్మెన్ ల వార్డులకు 8 నుంచి 10 కోట్ల రూపాయలు నిధులు కేటాయించి వార్డులను అభివృద్ధి పరుస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరామని తమను చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కౌన్సిలర్ శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ గతకొన్ని సంవత్సరాలుగా నిధుల కోసం కళ్ళు కాయలు కాసిటట్టుగా ఎదురు చూశామన్నారు. ఐదు కోట్లు 10 కోట్లు అంటూ తమని నాలుగున్నర సంవత్సరాలు కాలయాపన చేశారు. మున్సిపల్ నిధులు కేవలం మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లకి పరిమితమయ్యాయి. మిగతా కౌన్సిలర్లకు నామమాత్రంగా కేటాయిస్తున్నారు. తమకు మాత్రం పేపర్ పై నిధులు ఉంటాయి తప్ప కార్యరూపం దాల్చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్రవంతి రెడ్డి మాట్లాడుతూ మధుర నగర్ లో డ్రైనేజ్ సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎన్నిసార్లు మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ కమిషనర్ కు విన్నవించుకున్న పట్టించుకోలేకపోయారని వాపోయారు. శంషాబాద్ మున్సిపాలిటీలో తమకు కావాల్సిన వారికే నిధులను కేటాయిస్తున్నారు తప్ప ప్రజాక్షేత్రంలో గెలిచి వచ్చిన కౌన్సిలర్లకు నిధులు కేటాయించడం లేదన్నారు. మున్సిపల్ చైర్మెన్ చేతిలో మున్సిపల్ కమిషనర్ కీలుబొమ్మల మారారు. మున్సిపల్ కమిషనర్ కు ఫిరంగి నాలా కోసం ఎన్నోసార్లు మొరపెట్టుకున్నా, డు, డు బసవన్నల తల ఊప్పే డే తప్ప పనులకు మోక్షం లభించలేదు. కౌన్సిలర్ సంజయ్ యాదవ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయం అవినీతి కార్యాలయంగా మారిందన్నారు. ప్రతి సర్వసభ సమావేశానికి 10 లక్షల రూపాయలు మున్సిపల్ కార్మికులకు బట్టలకు చీపురులకు చుయిస్తున్నారు. రెండు లక్షల రూపాయలు పెట్టి వాకీ టాకీ తెచ్చామన్నారు. ఏ ఒక్క మున్సిపల్ సిబ్బంది దగ్గర వాకీటాకి లు లేవన్నారు. కేవలం మున్సిపల్ నిధులు సొంత ప్రయోజనాలకు వాడుతున్నారు. జనన మరణ ధ్రువపత్రాలకు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది 4000 రూపాయలు తీసుకుంటున్నారు. మున్సిపల్ ప్రజలను మున్సిపల్ కార్యాలయ సిబ్బంది నిలువు దోపిడీ చేస్తుందన్నారు. ఇష్టానుసారంగా నిధులను ఖర్చు చేస్తున్నారు తప్ప అవసరాన్ని వదిలేసి అనవసరలకు డబ్బులు ఖర్చు చేస్తున్నారు. కౌన్సిలర్ మస్రత్ జాన్ బాబా మాట్లాడుతూ 50 కోట్లు 70 కోట్లు అనడమే తప్ప కోటి రూపాయల నిధులు కూడా తమ వార్డుకు ఇవ్వలేదు. నాలుగున్నర సంవత్సరాలుగా తమ వార్డు కు కోటి రూపాయల పని కూడా చేయలేదన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ నిధులు గోల్మాల్ అయ్యాయన్నారు. 120 కోట్ల రూపాయలు ఎక్కడ ఖర్చు చేశారాని నిలదీసిన వాటికి జవాబు రావడంలేదన్నారు. 120 కోట్ల రూపాయలు వచ్చాయ్యా వస్తే ఎక్కడికి వెళ్లాయి అంటూ కౌన్సిలర్ మస్రత్ జాన్ తాజ్ బాబా ప్రశ్నించారు. మున్సిపల్ నిధులపై సమగ్ర దర్యాప్తు చేయాలన్నారు. లేకపోతే కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కౌన్సిలర్లు అందరం కలిసి కలెక్టర్కి నిధుల గోల్మాల్ విషయంలో ఫిర్యాదు చేస్తామన్నారు.








## ప్రభుత్వ బడిలో చదువుకోనే కలెక్టర్ అయ్యా..!

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక

**షాద్ నగర్ జూన్ 12 (జనం సాక్షి)**

జీవితంలో చదువు మాత్రమే మనిషికి గొప్ప మార్పు తేగలుగుతుందని తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే ఈ స్థాయికి ఎదిగానని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక ప్రభుత్వ పాఠశాల విద్య గురించి గొప్పగా వివరించారు. ఫరూక్ నగర్ మండలం మొగలిగిద్ద గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల పున ప్రారంభ కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ అందజేశారు. లక్షల రూపాయలు డబ్బులు ఖర్చు చేసి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాలయాల కంటే ప్రభుత్వ పాఠశాలలోనే మంచి బోధన లభిస్తుందన్నారు. అన్ని రకాల వసతులు కల్పిస్తూ నాణ్యమైన విద్యను ప్రభుత్వాలు అందిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ అనితారెడ్డి, రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సుశిందర్ రావు, ఫరూక్ నగర్ మండల ఎంఈఓ శంకర్ రాథోడ్, జెడ్పిటిసి వెంకట్ రామిరెడ్డి, ఎంపిటిసి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 12 (జనం సాక్షి)**

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో పేదలకు నాణ్యమైన విద్యను అందించేందుకు పాఠశాలలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. బుధవారం మేడ్చల్ మండలంలోని నూతనకల్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ విచ్చేసి ఉపాధ్యాయులకు, విద్యార్థిని, విద్యార్థులకు పునః ప్రారంభ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా జిల్లా లో మౌలిక వసతుల కల్పనకు 12 కోట్ల రూపాయలు మంజూరీ చేయడం జరిగిందన్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్ లను విద్యార్థులకు పంపిణీ చేశారు. తమ పిల్లలను ఉన్నత విద్య వైపు మళ్ళించి, ప్రైవేట్ పాఠశాలల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించాలని సూచించారు. గ్రామ పెద్దల సహకారంతో తల్లిదండ్రుల ప్రోత్సాహంతో, పాఠశాలలను పూర్తిగా బలోపేతం చేయాలన్నారు.నేను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవడం వలన ఉన్నత స్థాయిలో ఉన్నానని తెలియజేశారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పోటీ పరీక్షలలో ఉత్తీర్ణులై అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, అందువలన తమ పిల్లలకు మంచి నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర వహిస్తున్నారని తెలిపారు. రాబోయే కాలంలో ప్రభుత్వం విద్యకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. మానసిక ఒత్తిడితో చదువు సంస్కారం రాదని, ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు మానసిక ఒత్తిడికి గురికాకుండా మంచి విద్యను అందిస్తారని తెలియజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పాఠశాలలో పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించిన లక్ష్మీ ప్రసన్నకు సర్టిఫికెట్ అందజేశారు. ఆడపిల్లలు మంచి ఫలితాలు సాధిస్తున్నారని, మగ పిల్లలు కూడా మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు చదివేందుకు గ్రామ పెద్దలు, పిల్లల తల్లిదండ్రుల సహకారం అందించాలని సూచించారు.

#### స్వేచ్ఛాయుత వాతావరణంలో పాఠశాలలు

##### జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి

పునః ప్రారంభ పాఠశాలకు వచ్చిన వారికి శు భాకాంక్షలు తెలిపారు. మేడ్చల్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, గత సంవత్సరం ఈ పాఠశాల నుండి 10 పాయింట్స్ వచ్చాయని, అదే స్ఫూర్తితో ఇంకా చాలా మంది విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని కోరుకుంటు న్నాను అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమై విద్య అందిస్తున్నామని తెలిపారు. అవగాహన కలిగిన ఉపాధ్యాయులు, స్వేచ్ఛాయుత వాతావరణంలో పాఠశా లలు తయారు చేయడం జరిగిందని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపాలని కోరారు. ఈ కార్యక్ర మంలో డిఆర్‌డిఓ సాంబశివరావు, స్పెషల్ ఆఫీసర్ మేరీరేఖ, ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి, ఎంపీడీవో వసంత లక్ష్మి, ఎమ్మార్వో శైలజ, ప్రధానోపాధ్యాయుడు కొండయ్య, మండల సమైక్య అధ్యక్షురాలు శ్రీలత సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్య రంగానికి ప్రభుత్వం ప్రాధ్యనం




- అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి
- మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగం కు అత్యంత ప్రాధాన్యత నిస్తోందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం మహబూబ్ నగర్ పట్టణంలో షాషాబ్ గుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రొపెసర్ జయ శంకర్ బడి బాట కార్యక్రమంలో బాగంగా పాఠశాలలు ప్రారంభం రోజున విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా యూనిఫాం, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్‌లు జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ తో కలిసి పంపిణీ కార్యక్రమంలో మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలని మంచి ఆలోచనతో, సంకల్పంతో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా వేసవి సెలవుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్‌లు, తాగు నీరు, భవనాల మరమ్మతులు, డ్యూయల్ డెస్కులు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమం చేపట్టడం నిశ్శబ్ద విప్లవంగా అభివర్ణించారు. పాఠశాలలు ప్రారంభం కాగానే మహిళా సంఘాల వి.ఓ.ల ద్వారా దుస్తులు కుట్టి విద్యార్థినీ, విద్యార్థులకు యూనిఫాం అందించడం పట్ల వారిని అభినందించారు. పాఠశాలలు ప్రారంభం రోజునే విద్యార్థులకు ఉచితంగా యూనిఫాం, నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు పంపిణీకి శ్రీకారం చుట్టడం అద్భుతమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, జిల్లా విద్యా శాఖ అధికారి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి బ్యూరో జూన్ 12 (జనంసాక్షి)**

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థులంతా బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నంతంగా రాణించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకాంక్షించారు. బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలల పునః ప్రారంభ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని హరిజన వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి తో కలిసి, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డితో కలిసి హాజరయ్యారు. పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా సరస్వతీ పూజ నిర్వహించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కలెక్టర్, జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోడానికి ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తోందని తెలిపారు. కాబట్టి అందరూ బాగా చదువుకొని భవిష్యత్‌లో గొప్పగా ఎదగాలని సూచించారు.



#### కలెక్టర్ల పర్యవేక్షణతోనే పాఠశాలల్లో మెరుగైన విద్య

##### జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి

పిల్లలు పౌష్టికహారం తీసుకుని చక్కగా చదువుకోవాలని జడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి అన్నారు. విద్యార్థి దశలో ఉన్నప్పుడే బాగా చదువుకోవాలని, ఈ వయసు మళ్ళీ తిరిగి రాదని సూచించారు. విద్యా రంగంపై కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకోవడం వల్లే ఈ రోజు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ పద్మావతి, మునిసిపల్ కమీషనర్, ఎంపీపీ కిచ్చారెడ్డి, మునిసిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, తహసీల్దార్, ప్రిన్సిపాల్ ఉమాదేవి, కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

#### విద్యా రంగం బలోపేతానికి సీఎం కృషి

##### ఎమ్మెల్యే మేఘా రెడ్డి

రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బలోపేతం కోసం సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా శ్రమిస్తున్నట్లు ఎమ్మెల్యే మేఘా రెడ్డి తెలిపారు. బడిబాటలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్, పాఠ్య పుస్తకాల, ఏకరూప దుస్తులు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కాబట్టి పిల్లలందరూ బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యల్ని పరిష్కరించి అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నామని, ఎల్లవేళలా సహకారం ఉంటుందని తెలిపారు.



## మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

### మండల అధ్యక్షులు గణేష్

**శంషాబాద్, జూన్ 12 (జనం సాక్షి)**

ఐదు నెలలుగా పెండింగ్లో ఉన్న మధ్యాహ్న భోజనా కార్మికుల వేతనాలు చెల్లించాలని శంషాబాద్ విద్యాధికారికి సిఐటియు జిల్లా నాయకులు నిరటి మల్లేష్ తో కలిసి మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల అధ్యక్షులు గణేష్ తన సభ్యులతో కలిసి మండల అధికారికి బుధవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు నీరటిమల్లేష్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం కార్మికులకు ఐదు నెలలుగా పెండింగ్ బిల్లులు రావడం లేదున్నారు. మధ్యాహ్నం భోజన కార్మికులు అప్పులు చేసి మధ్యాహ్నం భోజనాన్ని పెట్టారు, కానీ ఇప్పుడు స్కూలు తెరిచాయి కాబట్టి, మధ్యాహ్నం భోజన కార్మికులు ఐదు నెలలుగా అప్పులు తెచ్చి విద్యార్థులకు భోజనాలు పెట్టారు. అప్పులు తీరక ముందే మళ్లీ అప్పులు ఎవరిస్తారు. విద్యాధికారులు దయవుంచి మధ్యాహ్న భోజన కార్మికులకు చెల్లించవలసిన ఐదు నెలల పెండింగ్ బిల్లును చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం కార్మికుల సంఘం సభ్యులు సావిత్రి, సరిత, రమాదేవి, లావణ్య, యాదమ్మ, లక్ష్మీదేవి, శారద తదితరులు పాల్గొన్నారు.




## నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత

**దౌల్తాబాద్ జూన్, 12(జనం సాక్షి):**

దౌల్తాబాద్ మండలం లోని కుదరుమల్ల గ్రామంలో కమ్మరి వెంకటేష్ అని వ్యక్తి దగ్గర 19 క్వింటాళ్ల 41 బ్యాగుల పత్తి విత్తనాలను పట్టుకున్నారు. ఎస్ఐ శ్రీశైలం యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం ముందస్తు సమాచారం మేరకు మండలంలోని కుదురుమళ్ళ గ్రామంలో కమ్మరి వెంకటేష్ దగ్గర 19 క్వింటాల 41 బ్యాగులను పట్టుకున్నట్లు ఎస్ఐ శ్రీశైలం యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీశైలం యాదవ్, వ్యవసాయ శాఖ అధికారి లావణ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి

- మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి
- మ్యాన్ హెూల్ కవర్స్ ఎవరు ఓపెన్ చేయకూడదు

**కీసర, జూన్ 12 (జనం సాక్షి)**




వర్షాకాలం ముగిసేంత వరకు ఆయా వార్డుల్లోనే అధికారులు అందుబాటులో ఉండాలని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి సూచించారు. బుధవారం నాగారం పురపాలక సంఘ కార్యాలయంలో వార్డు అధికారులు, మున్సిపల్ జవాన్ లతో వర్షాకాలంలో తీసుకోవాల్సిన చర్యలపై చైర్మన్ చంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. మున్సిపల్ వ్యాప్తంగా వర్షపునీటి కాలువల నిర్మాణం, విద్యుత్ కేబుల్స్, డ్రైనేజీ కాల్వల తవ్వకం పనులు వంటివి జోరుగా సాగుతున్నాయి. అదేసమయంలో రాష్ట్రంలో వర్షాకాలం ప్రారంభంకానుంది. ఈ సమయంలో పట్టణ వాసులకు ఎలాంటి ఇబ్బంది పడకుండా తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇందుకోసం అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ, ముందు జాగ్రత్తలు తీసుకోవాలి అని కోరారు. ముఖ్యంగా ఆయా వార్డుల్లోనే అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా ఎక్కడ కూడా మురుగునీరు మాన్ హెూల్ నుండి బయటకు వచ్చిన వాటిని, వెంటనే క్లీన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు మ్యాన్ హెూల్స్ కవర్స్ తెరవకూడదని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి, ఖాళీ చేయించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జి.రాజేందర్ కుమార్, మేనేజర్ చంద్రశేఖర్, సానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఐఐటీ, జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్షా ఫలితాలలోన సత్తా చాటిన గిరిజన గురుకుల విద్యార్థులు

**ఇబ్రహీంపట్నం, జూన్ 12(జనం సాక్షి)**

తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ కళాశాల ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లాకు చెందిన 6 గురు విద్యార్థులు గిరిజన కేటగిరి విభాగంలో ర్యాంకులు సాధించారు. వరుణ్ 1139, అభిజిత్ 2006వ ర్యాంకుతో ఐఐటీలో సీటు సాధించారు. భిక్షమయ్య, అఖిల్, సంతోష్ మరియు అంజి నాయక్‌లు నిట్ లో సీటు సాధించారు. ఈ సందర్భంగా రీజినల్ కోఆర్డినేటర్ .కళ్యాణి, కళాశాల ప్రిన్సిపాల్ నళిని మోహన్, వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, సిబ్బంది విద్యార్థులను సత్కరించి అభినందిచారు.

# ప్రభుత్వ బడుల్లోనే ఉజ్వల భవిష్యత్తు

## జిల్లా కలెక్టర్ మను చౌదరి



**కొండపాక,జూన్,12(జనం సాక్షి):**
ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న వసతులు, అందుతున్న మెరుగైన బోధనతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి వెల్లడించారు. కొండపాక మండలంలోని దుద్దెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట, పాఠశాల పునఃప్రారంభం కార్యక్రమానికి బుధవారం ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి,ఉచిత యూనిఫామ్స్ పాఠ్య,నోట్ బుక్కులను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ద్వారా ప్రైవేటు పాఠశాలలు ఇతర పాఠశాలలో చదువుతున్న 66 మంది విద్యార్థులను చేర్పించినందుకు అలాగే పదవ తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించినందుకు పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు.జిల్లా వ్యాప్తంగా 814 ప్రభుత్వ పాఠశాలలలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ద్వారా విద్యుదీకరణ, మరుగుదొడ్ల నిర్మాణం, తరగతి గదులు, కిచన్ షెడ్ల మరమ్మత్తు, త్రాగునీరు వసతి ఏర్పాటు తదితర పనులను రూ.35 కోట్ల రూపాయలతో చేపట్టడం జరిగిందని అన్నారు. మరో వారం, పదిహేను రోజులలో పనులు పూర్తయితాయని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో డీఎస్సీ ద్వారా ఉద్యోగాన్ని సాధించిన అత్యున్నత అర్హతలు గల ఉపాధ్యాయులచే విద్యా బోధన చేస్తారని అలాగే ఉచితంగా రెండు జతల యూనిఫాం, పాఠ్యపుస్తకాలను నోటు పుస్తకాలను అందిస్తున్నామన్నారు.ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చదివించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. తాను కూడా మంచిర్యాల జిల్లాలోని దేవపూర్ అనే మారుమూల గ్రామంలో చదువుకున్నానని క్రమశిక్షణ శ్రద్ధతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చెప్పిన విధంగా చదువుకుంటే ఉన్నతంగా ఎదగవచ్చని విద్యార్థులకు సూచించారు.విద్యార్థులకు చదువుతోపాటు కో కరీక్యులర్ యాక్టివిటీస్‌లో శిక్షణ ఇవ్వాలని అన్నారు.విద్యార్థులకు సబ్జెక్టు పరిజ్ఞానంతో పాటు ఏదైనా సాధించగలమనే మానసిక దృఢత్వాన్ని పాఠశాల స్థాయి నుండే కల్పించాలని అన్నారు.బాల బాలికలు అని తేడా లేకుండా అందరిని చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు.ఈ విద్యా సంవత్సరం కూడా పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి,జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిపిఓ దేవకీదేవి, ఎంఈఓ, ఎంపీడీవో, ఎంపీపీ, పాఠశాల హెచ్ఎం లక్ష్మి ఉపాధ్యాయులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థినీ విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ

### ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**ఆత్మకూరు వనపర్తి జూన్ 13 (జనం సాక్షి)**
అమరచింత మండల కేంద్రం వేసవి సెలవులను ముగించుకుని స్కూల్స్ ప్రారంభం అవుతున్న సందర్భంగా విద్యార్థిని, విద్యార్థుల ఉన్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ సర్ బడిబాటలో భాగంగా బుక్స్, యూనిఫామ్స్ మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అధికారులతో కలసి పంపిణీ చేశారు. మాజీ మండల అధ్యక్షుడు ఎండి రహమతుల్లా, మాజీ ఎంపిటిసి తిరుమలేష్, అయూబ్ ఖాన్, అరుణ్ కుమార్, ప్రకాష్ శ్యాం కుమార్, మండలం కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యా, వైద్యానికే మొదటి ప్రాధాన్యత

## ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
ప్రజల సంక్షేమానికి పాటుపడుతూ నియోజకవర్గంలోని ప్రజలకు మెరుగైన విద్య,వైద్య సేవలు అందించేందుకు మొదటి ప్రాదాన్యత ఇస్తానని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్ స్కూల్ ,ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియం లాల్ మస్జిద్ స్కూల్‌లలో ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి విద్యార్థిని విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలల ప్రారంభం రోజునే విద్యార్థులకు నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్‌లతో పాటు రెండు జతల యూనిఫామ్స్ అందజేస్తూ తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని పాఠశాలకు ప్రత్యేక నిధులు కేటాయించరన్నారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు సమాకురుస్తామన్నారు. పాఠశాలల్లో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ప్రవేట్ పాఠశాలలకు దీటుగా పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె అనసూయ చంద్రకాంత్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మరియు కౌన్సిలర్ ఎండి సలీం, కౌన్సిలర్లు మహేష్, శిరీష చెన్నారెడ్డి, అమీరుద్దీన్, సరిత సతీష్ గౌడ్, డీఈవో అబ్దుల్ ఘని, మున్సిపల్ కమిషనర్ సునీత, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి వేణుగోపాల్, మనోహర్ ప్రసాద్ గౌడ్, వకీల్ సంతోష్, జొన్నల సుభాష్, మహమూద్ ఖురేషి, వెంకుగౌడ్, పిఏ సిఎస్ డైరెక్టర్ మల్లేష్, ఎరుకలి వెంకటయ్య, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులను వెంటనే చేపట్టాలి

## ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**దౌల్తాబాద్ జూన్ 12(జనం సాక్షి)**
దుబ్బాక నియోజకవర్గంలో ఆర్అండ్‌బీ రోడ్ల అభివృద్ధికి శీఘ్రగతిన చర్యలు తీసుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఎస్ఇ వసంత నాయక్ ఆధ్వర్యంలో అధికారులతో కలిసి నియోజకవర్గంలోని రోడ్ల పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. గతంలో మంజూరైన రోడ్ల పనులు నిలిచి పోయాయని, మెట్టు- అల్వాల రోడ్డుతో సహా నియోజక వర్గంలోని మిగతా రోడ్ల పనులు పూర్తి చేయాలన్నారు.దుబ్బాక పట్టణ సమీపంలోని రామ సముద్రం ,పెద్ద చెరువు కట్ట కింద రోడ్డు మీదికి చెరువు జాలు రాకుండా మురికి కాలువ ఏర్పాటు చేయాలని, అందే-తిమ్మాపూర్, సూరంపల్లి-నాచారం, మొండి చింత-బేగంపేట సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా, హబ్సిపూర్-దుబ్బాక రోడ్డు ను 4 లైన్ రోడ్డుగా, శిలాజీ నగర్ - గోసాన్ పల్లి వద్ద బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని కోరారు. గతంలో అల్వాల బ్రిడ్జి తదితర పనుల మంజూరు కోసం ప్రభుత్వం కు ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ఈ ఈ బాల ప్రసాద్, డీఇలు వెంకటేశం, శ్రీనివాస్, ఏఇ లు శ్రీనివాస్, విజయ సారధిలతో పాటు కాంట్రాక్టర్లు తదితరులు ఉన్నారు.

# మెడికల్ కళాశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి గ్రామ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల ను బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. దాదాపు పూర్తి కావచ్చిన వైద్య కళాశాల భవన సముదాయాన్ని పరిశీలించిన కలెక్టర్ చివరి దశ పనులను రెండు, మూడు రోజులలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కళాశాలలో ప్రిన్సిపల్ గది, ఎగ్జామినేషన్ హాల్, లెక్చర్ రూమ్, వివిధ ల్యాబ్ ల ఏర్పాటు కోసం కొనసాగుతున్న తుది దశ నిర్మాణ పనులను చూశారు. ప్రిన్సిపల్ గదితో పాటు, తరగతుల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన విశాలమైన గదులలో అవసరమైన ఫర్నిచర్, ఇతర వసతి సౌకర్యాల పనులు రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. అలాగే కళాశాలలో విద్యుత్ సరఫరా కోసం కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని, కళాశాలకు అవసరమైన ఇంటర్నెట్ సౌకర్యం కోసం బిఎస్ఎన్ఎల్ అధికారులతో మాట్లాడి వెంటనే కనెక్షన్ తీసుకోవాలని చెప్పారు. కళాశాల బయటా, లోపల మొత్తం సీసీ కెమెరాలను గురువారం సాయంత్రం వరకు అమర్చాలని తెలిపారు. వాటితో పాటు కళాశాల ఆవరణ చుట్టూ పెద్ద పెద్ద మొక్కలను నాటాలని సూచించారు. అనంతరం బృందావన్ కాలనీలో కొనసాగుతున్న మెడికల్ కళాశాల హాస్టల్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. హాస్టల్ మొదటి అంతస్తులో గదుల నిర్మాణ పనులు ఇంకా పూర్తి కాకపోవడంతో కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.నాలుగైదు రోజుల్లో అన్ని నిర్మాణ పనులు పూర్తి చేయించాలని భవన యజమాని గొల్ల బాలప్పకు సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంజిత్, టీఎస్ఎంఐడిసి అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల బలోపేతానికి పెద్దపీట

## ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





మఖ్తల్ జూన్ 12 (జనం సాక్షి)
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము ప్రభుత్వ బడుల బలోపేతానికి పెద్ద పీట వేస్తూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తుందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం విద్యా సంవత్సరం ప్రారంభ దినోత్సవం మరియు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను మండల, గ్రామ ప్రజలకు, తల్లిదండ్రులకు వివరిస్తూ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి విద్యార్థి మీద 50 వేల నుండి 1,50,000 వరకు ఖర్చు చేస్తూ, నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తుందన్నారు. ఇట్టి మొత్తాన్ని భవిష్యత్తులో విద్యార్థుల ఉన్నత చదువులకు ఉపయోగించుకోవాలన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అన్ని వసతులతో 100% క్వాలిఫైడ్ ఉపాధ్యాయులతో, ఇంగ్లీష మాధ్యమంలో బోధిన అందించటంతో పాటు, ఉచిత యూనిఫాం, ఉచిత పుస్తకాలు ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. విద్యార్థులకు ఉదయం రాగి జావా, మధ్యాహ్నం పౌష్టిక ఆహారంతో కూడిన భోజనం మన ప్రభుత్వ పాఠశాలల్లో అందించడం జరుగుతుంది తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి బలోపేతం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులలో కల్పిస్తున్న సౌకర్యాలను తెలియజేసుకుంటూ కరపత్రాలను ముద్రించి ప్రచారం చేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేష్ మరియు వారి ఉపాధ్యాయ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా కుట్టబడిన ఉచిత దుస్తులను ఆయన స్వయంగా విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఎంఇఓ వెంకటయ్య మాట్లాడుతూ..వెనుకబడిన విద్యార్థుల పైన ప్రత్యేక శ్రద్ధ వహించి వారి సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు కృషి చేయటంతో పాటు గుణాత్మక విద్యను అందిస్తున్నందున ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలన్నారు. అంతకు ముందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేష్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇంగ్లీష్ అంటే ఉన్న భయాన్ని పోగొట్టడానికి జాలి ఫోనిక్స్ విధానం ద్వారా సులభతరమైన పద్ధతులలో ఇంగ్లీష్ ను బోధిస్తున్నామన్నారు. విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి తోడ్పడే ఆటలతో పాటు, ఆట, పాటలతో కూడిన కృత్యాధార బోధన చేస్తున్నామన్నారు. కాబట్టి తల్లిదండ్రులందరూ అన్ని సౌకర్యాలు ఉన్న సర్వ ప్రాథమిక పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి యం. వెంకటయ్య, ఎంపీడీవో శ్రీనివాస్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రాజేష్, ఉపాధ్యాయులు మండల గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రామాలను సందర్శించిన జడ్పీ సీఈవో, డిఈఓ



**మల్దకల్ జూన్ 12 (జనం సాక్షి)**
ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం భాగంగా బుధవారం జిల్లా ముఖ్య కార్యనిర్వహణాధికారి కాంతమ్మ, అమరవాయి, మంగంపేట, పెద్దపల్లి గ్రామపంచాయతీలను సందర్శించారు. అంగన్వాడి సెంటర్లలో ఐదు సంవత్సరాల పిల్లలు ఎంతమంది ఉన్నారో తెలుసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో ఉండే సౌకర్యాల గురించి పిల్లల తల్లిదండ్రులకు తెలియజేసి వారందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా అంగన్వాడి టీచర్లకు చెప్పడం జరిగింది. పిల్లలకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలలు భాగంగా స్కూళ్లలో మరమ్మతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అమరవాయి ఎంపిటిసి సభ్యులు గోపాల్ రెడ్డి, డీఈవో ఇందిరా, ఎంఈఓ సురేష్, ప్రధానోపాధ్యాయులు భాస్కర్ అంగన్వాడి టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి..!



## జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల నడిగడ్డ, జూన్ 12 (జనం సాక్షి)**
జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను, బాల్య వివాహాలను సమూలంగా నిర్మూలించేందుకు అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బిఎం. సంతోష్ పిలుపునిచ్చారు. బుధవారం అంతర్జాతీయ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ బిఎం. సంతోష్ అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లుతో కలిసి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జిల్లాలో నియమించిన టాస్క్ ఫోర్స్ కమిటీతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలతో పని చేయించకుండా వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపరిచేందుకు వివిధ ప్రభుత్వ ఉపాధి, సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ వర్తింప చేయాలన్నారు. ఇప్పటికే ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలతో బాల కార్మికులను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించినప్పటికీ ఇంకా బడి బయట ఎవరైనా పిల్లలు ఉంటే వారందరినీ గుర్తించాలన్నారు. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం పాన్ ఇండియా రెస్క్యూ రిహాబిలిటేషన్ కార్యక్రమాన్ని జూన్ 1 నుంచి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులు ఈనెల 30 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బాల కార్మికులను ఆ ఊబిలో నుంచి బయటకు తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలు, యువత కూడా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు తమ వంతు సహకారం అందించాలన్నారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు తమ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాల నిర్మూలనకు చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. 2023లో జిల్లాలో 132 మంది బాల కార్మికులను, ఈ ఏడాది ఇప్పటిదాకా 85 మందిని గుర్తించి బడిలో చేర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యుఓ సుధారాణి, డిఎంహెచ్ఓ డాక్టర్ శశికళ, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ వెంకటరమణ, సిడబ్ల్యుసి చైర్మన్ సహదేవుడు, డిసిపిఓ నరసింహా, సెక్టోరియల్ అధికారిని ఎస్తేరు రాణి, పలు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# కరాటేతో ఆత్మరక్షణ

## జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి)**
కరాటేతో ఆత్మరక్షణ పొందవచ్చని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో కరాటే మాస్టర్ అశోక్ చేత గత నాలుగు సంవత్సరాల నుండి కరాటేలో శిక్షణ తీసుకున్న నలుగురు విద్యార్థులకు ఆరాధ్య, అభిలాష్, నితిన్, వరుణ్ తేజ లకు బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో విద్యార్థులకు ఎస్పీ యోగేష్ గౌతమ్ బ్లాక్ బెల్ట్ లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థులను అభినందించి కరాటే ఆత్మరక్షణకు ఎంతో అవసరమని, శారీరకంగ దృఢంగా ఉండడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే విద్యార్థులు కరేటతో పాటు చదువు కూడా బాగా చదువుకోని చదువులో రాణించాలని తెలిపారు. విద్యార్థులకు కరటేలో శిక్షణ ఇచ్చిన అశోక్ మాస్టర్ ను విద్యార్థుల తల్లిదండ్రులను ఎస్పీ అభినందించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయాలి

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు ఇచ్చిన హామీలను అన్నింటినీ అమలు చేయాలని బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్,నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు 2లక్షల రుణ మాఫీ, నిరుద్యోగ బృతి,రైతు భరోసా ,మహిళలకు నెలకు 2వేల 5వందలు,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కానీ కేవలం మహిళలకు ఉచిత బస్సు, అరకొర ఉచిత కరెంటు అమలు చేసి ప్రధాన హామీలను పక్కన పెట్టారనీ విమర్శించారు. ఈ హామీలను పక్కన పెట్టినందుకే పార్లమెంట్ ఎన్నికల్లో బోర్లా పడిందని అన్నారు.రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు.

# మాజీ కౌన్సిలర్ ఆవుల రమేష్‌ను పరామర్శించిన మాజీ మంత్రి



**వనపర్తి టౌన్ జూన్12 (జనం సాక్షి):**
రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స చేయించుకొని ఆయన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ,మాజీ కౌన్సిలర్ ఆవుల రమేష్‌ను మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం పరామర్శించారు. ప్రయాణములో అన్ని జాగ్రత్తలు తీసుకున్నా దురదృష్టం వెంటాడినప్పుడు ఇటువంటి సంఘటనలు జరుగుతాయని ధైర్యంగా ఉండాలి అని మాజీ మంత్రి అన్నారు. నిరంజన్ రెడ్డి వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, నాయకులు మాధవ్ రెడ్డి, నరేష్ ఉన్నారు.

ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం ప్రతి ఏటా జూన్ 12న నిర్వహించబడుతుంది. బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలలో అవగాహన తీసుకురావడానికి ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ కార్మిక సంస్థ సంయుక్తాధ్వర్యంలో ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ఐక్యరాజ్యసమితి ప్రత్యేక విభాగమైన అంతర్జాతీయ కార్మిక సంస్థ 2002లో ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవంను ప్రారంభించింది. 18 సంవత్సరాల లోపు, సాధారణ పాఠశాలలో చేరి చదువుకోవాల్సిన వయసు సామర్థ్యానికి ఆటంకం కలిగించే మానసికంగా, శారీరకంగా, సామాజికంగా, నైతికంగా హాని కలిగించే ఈ విధమైన పని ద్వారా పిల్లల శ్రమ దోపిడీ చేయడాన్ని బాల కార్మికుల వ్యవస్థ.ౌ1ౌ ప్రపంచవ్యాప్తంగా బాల కార్మికుల చట్టంచేసి ఇటువంటి దోపిడీని నిషేధించారు,



పాల్గొన్న 5?17 సంవత్సరాల పిల్లలను లెక్కించినట్లయితే ఇది 250, 304 మిలియన్ల మధ్య ఉంటుంది. 2008 లో ప్రపంచవ్యాప్తంగా 5-14 సంవత్సరాల వయస్సు గల 153 మిలియన్ల మంది బాల కార్మికులు ఉన్నారని ఐఎల్ఓ అంచనా వేసింది. ఇది 2004 లో బాల కార్మికులకు ఐఎల్ఓ అంచనా కంటే 20 మిలియన్లు తక్కువ. బాల కార్మికుల్లో 60 శాతం మంది వ్యవసాయ కార్యకలాపాల్లో పాల్గొన్నారు వ్యవసాయం, పాడి, మత్స్య అటవీ వంటివి. మరో 25% బాల కార్మికులు రిటైల్, హాకింగ్ వస్తువులు, రెస్టారెంట్లు, వస్తువులను లోడ్ చేయడం బదిలీ చేయడం, నిల్వ చేయడం, చెత్తను తీయడం రీసైక్లింగ్ చేయడం, బూట్లు పాలిష్ చేయడం, గృహ సహాయం ఇతర సేవలు వంటి సేవా కార్యక్రమాలలో ఉన్నారు. మిగిలిన 15% అనధికారిక ఆర్థిక వ్యవస్థ, గృహ ఆధారిత సంస్థలు, కర్మాగారాలు, గనులు, ప్యాకేజింగ్ ఉప్పు, ఆపరేటింగ్

# రేపటి బాలల భవితకు వేయాలి బంగారు బాట

## ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం

అయినప్పటికీ ఈ చట్టాలు పిల్లలందరి పనిని బాల కార్మికులుగా పరిగణించవు. మినహాయింపులలో బాల కళాకారుల పని, కుటుంబ విధులు, పర్యవేక్షించబడిన శిక్షణ అమిష్ పిల్లలు, అలాగే అమెరికాలోని స్వదేశీ పిల్లలు అభ్యసించే కొన్ని రకాల పిల్లల బాల కార్మికులు చరిత్ర అంతటా వివిధ స్థాయిలలో ఉన్నారు. 19 వ 20 వ శతాబ్దాల ప్రారంభంలో, పేద కుటుంబాల నుండి 5-14 సంవత్సరాల వయస్సు గల చాలా మంది పిల్లలు పాశ్చాత్య దేశాలలో వారి కాలనీలలో ఒకే విధంగా పనిచేశారు. ఈ పిల్లలు ప్రధానంగా వ్యవసాయం, గృహ ఆధారిత అసెంబ్లీ కార్యకలాపాలు, కర్మాగారాలు, మైనింగ్, న్యూస్ బాయ్స్ వంటి సేవలలో పనిచేశారు-కొందరు 12 గంటల పాటు రాత్రి షిఫ్టులలో పనిచేశారు. గృహ ఆదాయం పెరగడం, పాఠశాలల లభ్యత బాల కార్మిక చట్టాలను ఆమోదించడంతో, బాల కార్మికుల సంఖ్య తగ్గిపోయింది. ప్రపంచంలోని అత్యంత పేద దేశాలలో, నలుగురిలో ఒకరు బాల కార్మికులలో నిమగ్నమై ఉన్నారు, వీరిలో అత్యధిక సంఖ్యలో (29 శాతం) ఉప-సహారా ఆఫ్రికాలో నివసిస్తున్నారు.ౌ8ౌ 2017 లో నాలుగు ఆఫ్రికన్ దేశాలు (మాలి, బెనిన్, చాడ్ గినియా-బిసావు) 5-14 సంవత్సరాల వయస్సు గల పిల్లలలో 50 శాతానికి పైగా పనిచేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తనీగా వ్యవసాయం రంగములో బాల కార్మికుల అతిపెద్ద సంఖ్యలో ఉంటారు. బాల కార్మికుల్లో ఎక్కువ భాగం గ్రామీణ ప్రాంతాలు, అనధికారిక పట్టణ ఆర్థిక వ్యవస్థలలో కనిపిస్తారు; పిల్లలు ప్రధానంగా కర్మాగారాల్లో వారి తల్లిదండ్రులచే నియమించబడ్డారు. పేదరికం పాఠశాలలు లేకపోవడం బాల కార్మికులకు ప్రధాన కారణం. ప్రపంచ బ్యాంకు ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా బాల కార్మికుల సంఖ్య 1960, 2003 మధ్య 25% నుండి 10% కి తగ్గింది. ఏదేమైనా, మొత్తం బాల కార్మికుల సంఖ్య ఎక్కువగా ఉంది, యునిసెఫ్ ఐఎల్ఓ ప్రపంచవ్యాప్తంగా 5?17 సంవత్సరాల వయస్సు గల 168 మిలియన్ల మంది పిల్లలు 2013 లో బాల కార్మికుల్లో పాల్గొన్నట్లు గుర్తించారు.పారిశ్రామిక-పూర్వ ఆర్థిక వ్యవస్థలలో బాల కార్మికులు అంతర్గతంగా ఉంటారు. పారిశ్రామిక పూర్వ సమాజాలలో, ఆధునిక అర్థంలో బాల్యం అనే భావన చాలా అరుదుగా ఉంటుంది. పిల్లలు తరచూ పిల్లల పెంపకం, వేట వ్యవసాయం వంటి కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనడం ప్రారంభిస్తారు. అనేక సమాజాలలో, 13 సంవత్సరాల వయస్సులో ఉన్న పిల్లలను పెద్దలుగా చూస్తారు, పెద్దల మాదిరిగానే కార్యకలాపాలలో పాల్గొంటారు. పారిశ్రామిక పూర్వ సమాజాలలో పిల్లల పని చాలా ముఖ్యమైనది, ఎందుకంటే పిల్లలు వారి మనుగడ కోసం వారి సమూహం శ్రమను అందించాల్సిన అవసరం ఉంది. పారిశ్రామిక పూర్వ సమాజాలు తక్కువ ఉత్పాదకత, స్వల్ప ఆయుర్దాయం కలిగి ఉంటాయి; పిల్లలను ఉత్పాదక పనిలో పాల్గొనకుండా నిరోధించడం వారి సంక్షేమానికి దీర్ఘకాలంలో వారి సమూహానికి మరింత హానికరం. పారిశ్రామిక పూర్వ సమాజాలలో, పిల్లలు పాఠశాలకు హాజరు కావాల్సిన అవసరం చాలా తక్కువగా ఉంది. అక్షరాస్యత లేని సమాజాలలో ఇది ప్రత్యేకంగా జరుగుతుంది. పారిశ్రామిక పూర్వ నైపుణ్యం జ్ఞానం సమర్థులైన పెద్దలచే ప్రత్యక్ష మార్గదర్శకత్వం, శిష్యరికం ద్వారా ఆమోదించబడటానికి అనుకూలంగా ఉన్నాయి. పారిశ్రామిక విప్లవం ప్రారంభంలోనే బాల కార్మికులు ఒక ముఖ్యమైన పాత్ర పోషించారు, ఇది తరచుగా ఆర్థిక కష్టాల వల్ల వస్తుంది. పేదల పిల్లలు వారి కుటుంబ ఆదాయానికి తోడ్పడతారని భావించారు. 19 వ శతాబ్దపు గ్రేట్ బ్రిటన్లో, మూడవ వంతు పేద కుటుంబాలు బ్రెడ్ విన్నర్ లేకుండానే ఉన్నాయి, మరణం, పరిత్యాగం ఫలితంగా, చాలా మంది పిల్లలు చిన్న వయస్సు నుండే పని చేయవలసి వచ్చింది. 1788 లో ఇంగ్లాండ్ స్కాట్లాండ్లలో, 143 నీటితో నడిచే కాటన్ మిల్లులలో మూడింట రెండొంతుల మంది కార్మికులను పిల్లలుగా వర్ణించారు. అధిక సంఖ్యలో పిల్లలు వేశ్యలుగా కూడా పనిచేశారు. బాల వేతనాలు తరచుగా తక్కువగా ఉండేవి, వేతనాలు వయోజన పురుషుల వేతనంలో 10?20% వరకు తక్కువగా ఉండేవి. 19 వ శతాబ్దం రెండవ భాగంలో, కార్మిక సంఘాల పెరుగుదల కారణంగా నియంత్రణ ఆర్థిక కారకాల కారణంగా పారిశ్రామిక సమాజాలలో బాల కార్మికులు క్షీణించడం ప్రారంభించారు. పారిశ్రామిక విప్లవం ప్రారంభ రోజుల నుండి బాల కార్మికుల నియంత్రణ ప్రారంభమైంది. బ్రిటన్లో బాల కార్మికులను నియంత్రించే మొదటి చట్టం 1803 లో ఆమోదించబడింది. ఫ్యాక్టరీలు కాటన్ మిల్లుల్లోని వర్క్‌హౌస్ పిల్లల పని గంటలను రోజుకు 12 గంటలకు నియంత్రించడానికి 1802, 1819 లో ఫ్యాక్టరీ చట్టాలు ఆమోదించబడ్డాయి. సాంకేతిక పరిజ్ఞానం మెరుగుపడి, విస్తరించడంతో, విద్యావంతులైన ఉద్యోగుల అవసరం ఎక్కువ. ఇది తప్పనిసరి పాఠశాల విద్యను ప్రవేశపెట్టడంతో పాఠశాల విద్య పెరిగింది. మెరుగైన సాంకేతిక పరిజ్ఞానం



ఆటోమేషన్ కూడా బాల కార్మికులను సంఖ్య తగ్గిపోయింది. 20 వ శతాబ్దం ప్రారంభంలో, గ్లాస్ తయారీ పరిశ్రమలలో వేలాది మంది అబ్బాయిలను నియమించారు. గ్లాస్ తయారీ ముఖ్యంగా ప్రస్తుత సాంకేతికతలు లేకుండా ప్రమాదకరమైన కఠినమైన పని. గాజును తయారుచేసే ప్రక్రియలో గాజును కరిగించడానికి తీవ్రమైన వేడి ఉంటుంది (3133 ఖీ ఈ). అబ్బాయిలు పనిలో ఉన్నప్పుడు, వారు ఈ వేడికి గురవుతారు. ఇది కంటి సమస్య, ఉపిరితిత్తుల వ్యాధులు, వేడి అలసట, కోతలు కాలిన గాయాలకు కారణం కావచ్చు. ఎలక్ట్రానిక్స్, వస్త్రాలు, బొమ్మలు బొగ్గు ఇతర వస్తువులు, వస్త్రాలు, బూట్లు, కృత్రిమ పువ్వులు, ఈకలు, మ్యాచ్ బాక్స్‌లు, బొమ్మలు, గొడుగులు ఇతర ఉత్పత్తులను ఉత్పత్తి చేయడానికి మిలియన్ల కుటుంబాలు వారానికి ఏడు రోజులు ఇంటి నుండి బయటికి వచ్చాయి. 5-14 సంవత్సరాల పిల్లలు తల్లిదండ్రులతో కలిసి పనిచేశారు. ఆస్ట్రేలియా, బ్రిటన్, ఆస్ట్రియా ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో గృహ ఆధారిత కార్యకలాపాలు బాల కార్మికులు సాధారణం. గ్రామీణ ప్రాంతాలు అదేవిధంగా కుటుంబాలు తమ పిల్లలను వ్యవసాయంలో మోహరించాయి. బాల కార్మికులు ఇప్పటికీ ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో సాధారణం. బాల కార్మికుల అంచనాలు మారుతూ ఉంటాయి. ఏదైనా ఆర్థిక కార్యకలాపాల్లో యంత్రాలు ఇటువంటి కార్యకలాపాలలో అసెంబ్లీ తయారీలో శ్రమించారు.ౌ10ౌౌ11ౌౌ12ౌ ముగ్గురు బాల కార్మికులలో ఇద్దరు తల్లిదండ్రులతో కలిసి, చెల్లించని కుటుంబ పని పరిస్థితులలో పనిచేస్తారు. కొంతమంది పిల్లలు పర్యాటకులకు మార్గదర్శకులుగా పనిచేస్తారు, కొన్నిసార్లు దుకాణాలు రెస్టారెంట్ల కోసం వ్యాపారాన్ని తీసుకురావడంతో కలిపి. బాల కార్మికులు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో (70%) అనధికారిక పట్టణ రంగంలో (26%) సంభవిస్తారు. చాలా మంది బాల కార్మికులు తయారీ, అధికారిక ఆర్థిక వ్యవస్థలో కాకుండా వారి తల్లిదండ్రులచే నియమించబడ్డారు. వేతన, రకమైన పరిహారం కోసం పనిచేసే పిల్లలు సాధారణంగా పట్టణ కేంద్రాలకు విరుద్ధంగా గ్రామీణ ప్రాంతాల్లో కనిపిస్తారు. ప్రపంచవ్యాప్తంగా 5-14 సంవత్సరాల వయస్సు గల బాల కార్మికులలో 3% కన్నా తక్కువ వారి ఇంటి వెలుపల, వారి తల్లిదండ్రుల నుండి దూరంగా పనిచేస్తారు. బాల కార్మికులు ఆసియాలో 22%, ఆఫ్రికాలో 32%, లాటిన్ అమెరికాలో 17%, యుఎస్, కెనడా, యూరప్ ఇతర సంపన్న దేశాలలో 1% ఉన్నారు. బాల కార్మికుల నిష్పత్తి దేశాలలో ఆ దేశాలలోని ప్రాంతాలలో కూడా చాలా తేడా ఉంటుంది. 5-17 సంవత్సరాల వయస్సు గల పిల్లలలో ఆఫ్రికాలో అత్యధిక శాతం బాల కార్మికులుగా ఉన్నారు మొత్తం 65 మిలియన్లకు పైగా ఉన్నారు. ఆసియా, దాని పెద్ద జనాభాతో, అత్యధిక సంఖ్యలో బాల కార్మికులు 114 మిలియన్ల మంది ఉన్నారు. లాటిన్ అమెరికా కరేబియన్ ప్రాంతంలో మొత్తం జనాభా సాంద్రత తక్కువగా ఉంది, కానీ 14 మిలియన్ల మంది బాల కార్మికులలో అధిక సంభవం రేట్లు ఉన్నాయి. బాల కార్మికులను కలిగి ఉన్నదానిపై డేటా వనరుల మధ్య విభేదాల కారణంగా ఖచ్చితమైన ప్రస్తుత బాల కార్మిక సమాచారం పొందడం కష్టం. కొన్ని దేశాలలో, ప్రభుత్వ విధానం ఈ కష్టానికి దోహదం చేస్తుంది. ఆగష్టు 2008 ప్రారంభంలో, అయోవా లేబర్ కమిషనర్ డేవిడ్ నీల్ పోస్ట్‌విల్లేలోని కోషర్ మీట్‌ప్యాకింగ్ సంస్థ అగ్రిప్రాసెసర్స్, ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చేత ఇటీవల దాడి చేయబడినట్లు 57 మంది మైనర్లను నియమించినట్లు తన విభాగం కనుగొన్నట్లు ప్రకటించింది. 2003 హ్యూమన్ రైట్స్ వాచ్ నివేదిక ఐదు సంవత్సరాల వయస్సులోపు పిల్లలు ఉద్యోగం చేస్తున్నారని రోజుకు 12 గంటలు వారానికి ఆరు నుండి ఏడు రోజులు పట్టు పరిశ్రమలో పనిచేస్తుందని పేర్కొంది. ఈ పిల్లలు భారతదేశంలో బంధన బాల కార్మికులు, కర్ణాటక, ఉత్తర ప్రదేశ్ తమిళనాడులలో కనుగొనడం సులభం. యూరోపియన్ చరిత్రలో బాల కార్మికులు సాధారణం అయినప్పుడు, అలాగే ఆధునిక ప్రపంచంలోని సమకాలీన బాల కార్మికులలో, కొన్ని సాంస్కృతిక విశ్వాసాలు బాల కార్మికులను హేతుబద్ధం చేశాయి, తద్వారా దానిని ప్రోత్సహించాయి. పిల్లల పాత్ర-నిర్మాణానికి నైపుణ్యం అభివృద్ధికి పని మంచిదని కొందరు అభిప్రాయపడ్డారు. అనేక సంస్కృతులలో, అనధికారిక ఆర్థిక వ్యవస్థ చిన్న గృహ వ్యాపారాలు అభివృద్ధి చెందుతున్న చోట, సాంస్కృతిక సంప్రదాయం ఏమిటంటే పిల్లలు వారి తల్లిదండ్రుల అడుగుజాడల్లో నడుస్తారు; బాల కార్మికులు అప్పుడు ఆ వాణిజ్యాన్ని చాలా చిన్న వయస్సు నుండే నేర్చుకోవడం ఆచరించడం. అదేవిధంగా, అనేక సంస్కృతులలో బాలికల విద్య తక్కువ విలువైనది, బాలికలు అధికారిక పాఠశాల విద్య అవసరమని ఊహించరు, ఈ బాలికలు గృహ సేవలను అందించడం వంటి బాల కార్మికులలోకి నెట్టబడతారు.

# కార్పొరేట్‌కు ధీటుగా..

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తాం: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ,జూన్ 12 (జనంసాక్షి)**

కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.బుధవారం ప్రో జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినిలకు ఏకరూప దుస్తులు, పుస్తకాలు, నోట్ బుక్స్ లను ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. పాఠశాల ఆవరణలో చిటుమల్ల సౌజన్య సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ లైట్ లను ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి విద్యను అందించాలని విద్యలో అందరూ రాణించాలని ఏ ఒక్కరు కూడా విద్యకు దూరం కావద్దని ప్రైవేట్ పాఠశాలలతో పోటీపడేలా ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేస్తుందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వమే విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు, పుస్తకాలు, నోట్ బుక్స్ అందజేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలో రాగానే వివిధ శాఖల అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారు చెప్పింది విని ఆ సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకున్నారని, అందులో భాగంగా పాఠశాల విద్య సంవత్సరం ప్రారంభం కాగానే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలఎత్తకుండా ఏకరూప దుస్తులు,



పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేసేలా ప్రోత్సాహం ఇచ్చారని అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాలల పేరిట పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పించడానికి శ్రీకారం చుట్టారని,విద్య,వైద్యాన్ని ప్రజలందరికీ అందించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు.విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్తు ఇవ్వడానికి క్వాలిఫైడ్ టీచర్లచే విద్య బోధన చేయడం జరుగుతుందన్నారు.. ప్రవేట్ పాఠశాలకు దీటుగా ఆంగ్ల మాధ్యమంలో కూడా విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు గతంలో తమ చదువుకోలేదని తమ పిల్లల చదువుల కోసం కష్టపడి పని చేసి చదివిస్తున్నారని వారి నమ్మకాన్ని వాము చేయొద్దు అన్నారు..కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు.విద్యార్థులకు తన వంతు సహాయ సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండ మల్లేశం, డీఈఓ రమేష్ కుమార్, సెక్టోరియల్ అధికారి పద్మజ, స్పెషల్ ఆఫీసర్ శకుంతల ,విద్యార్థినిలు తదితరులు ఉన్నారు.

# ప్రజాసేవ మరిచి.. కమీషన్ల కోసం కోట్లాట

**పరస్పరం విమర్శలు చేసుకుంటున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ - మంత్రి పొన్నం తనపై వస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పాలి**

**ఫ్లైయాష్ కమిషన్ల దందాపై సమగ్ర విచారణ జరగాలి: బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):** ఫ్లయస్ రవాణా అంశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పై వస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ... ఫ్లయస్ అంశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి , మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య కమిషన్ల కొట్లాట నడుస్తుందని ఆయన ఆరోపించారు. హుజురాబాద్ మీదుగా జరుగుతున్న ఫ్లయాస్ రవాణా విషయంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య కమిషన్ల మధ్య అవగాహన కుదరకపోవడంతోనే పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నారనే విమర్శలు బహిరంగానే వినిపిస్తున్నాయన్నారు. ఫ్లయష్ లో అక్రమ తరలింపులు ఏమైనా ఉన్నాయా ? నియమ నిబంధనల ప్రకారమే ఇతర ప్రాంతాలకు విక్రయిస్తున్నారో సమాధానం చెప్పాల్సిన



అవసరం సంబంధిత అధికార యంత్రాంగంపై ఉందన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ అనుచరులు, కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు చూస్తుంటే కమిషన్ల కోసమే రాజకీయ డ్రామాలాడుతున్నట్లు స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. ఫ్లయస్ రవాణా విషయంలో ట్రాన్స్ పోర్ట్ అధికారుల పై వస్తున్న ఆరోపణలపై కూడా విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఫ్లయాష్ రవాణా అంశంలో కమిషన్ల దందాపై వాస్తవ విషయాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉందని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి

**ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్.**

**కరీంనగర్ బ్యూరో, (చిగురుమామిడి:)(జనంసాక్షి)**

:చిగురుమామిడి మండలంలోని చిగురుమామిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం స్కూల్ పిల్లలకు ఉచిత దుస్తులు, పాఠ్యపుస్తకాలను స్థానిక ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్ లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రో.జయ శంకర్ బడిబాట పేరుతొ గత ప్రభుత్వాల కంటే ప్రస్తుత ప్రభుత్వం ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి నిధులను సమృద్ధిగా కేటాయించిందన్నారు. రాష్ట్రములో ఆదర్శ అమ్మ పాఠశాల పేరుతో అన్ని పాఠశాలల మౌలిక సదుపాయాలతో పాటు, శిదిలావస్థలో ఉన్న పాఠశాలలన్నింటిని పునరనిర్మాణం చేస్తుందన్నారు. పల్లెలలో తండాలలో ఏకోపాధ్యాయ పాఠశాలు మూతపడకుండా మెగా డియస్సీ ద్వారా టీచర్ల ఖాళీలను భర్తీ చేస్తుందన్నారు. పాఠశాలలలో మధ్యాన్న భోజనం పథకం, ఉచిత దుస్తుల పంపిణి, మౌలిక సదుపాయాలతో పాటు పాఠశాల నిర్వహణ భాద్యతను



గ్రామ స్వశక్తి సంఘాలకు అప్పగించి, పనులు సత్వరమే అయ్యేలా చూస్తున్నారన్నారు. ప్రభుత్వం కూడా పాఠశాలల పునః ప్రారంబానికి ముందే పాఠ్య పుస్తకాలు, దుస్తులు పంపిణి చేస్తుందన్నారు. మౌలిక సదుపాయల పనులు, దుస్తుల తయారిలో చిగురుమామిడి మండలం జిల్లాలోనే ముందు స్థానములో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి బాస మధుసూదన్, తహసీల్దార్ ఇప్ప నరేందర్, విద్యాధికారి కొమ్మర శ్రీనివాస్ రెడ్డి, ఏపీఎం సంపత్, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్లు గూడెం శిరీష, పోలోజు చైతన్య, పంచాయితీ కార్యదర్శి వెంకట రమణ, సీసీ సత్యనారాయణ ప్రధానోపాధ్యాలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**- ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి**

సైదాపూర్(జనంసాక్షి):ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని అందుకోసం ప్రభుత్వాలు సకల సౌకర్యాలు అందిస్తున్నట్లు ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభ రోజును పురస్కరించుకుని మండల కేంద్రంలోని వెన్కెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం రోజున ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్కూల్ యూనిఫాం లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ఆది నుండి నేటి వరకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రంగాలలో ఎదిగేలా మంచి విద్యను అందిస్తున్నాయని, దేశ, రాష్ట్ర రాజకీయాలలో ప్రముఖులతో పాటు చిరుద్యోగుల నుండి అత్యున్నత స్థాయి ఉద్యోగులంతా ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రయోజకులు ఐనవారేననీ గుర్తు చేశారు. ప్రస్తుతం పాఠశాలల్లో ప్రభుత్వం మౌలిక వసతుల పాటు నాణ్యమైన ఉచిత విద్యతోపాటు మంచి భోజన సౌకర్యం, ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫాంలు అందడమే కాకుండా సమర్దవంతులైన అనుభవజ్ఞులైన



ఉపాధ్యాయులచే విద్యాబోధన అందుతుందని. విశాల మైదానాలు కలిగి, విశాల గదులలో డిజిటల్ విద్యాబోధన అందిస్తున్నట్లు చెప్పారు, క్రీడా నైపుణ్య శిక్షణ ద్వారా మంచి క్రీడాకారులుగా రాణించవచ్చున్నారు. ఈ విద్యా సంవత్సరంలో మండలంలోని ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతిలో అన్ని పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలోనే ఏకైక మండలంగా నిలవడం హర్షణీయమన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి పూర్వ వైభవం తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెరుగు దేవేందర్ రెడ్డి, సైదాపూర్ ఎంపీటీసీ సభ్యులు తొంట ఓదెలు, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ తలగంప మంజుల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ బాబు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతనవస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరైన ఒడితల ప్రణవ్ బాబు

**వీణవంక (జనంసాక్షి):**చల్లూరు గ్రామంలోని స్వర్ణలత గార్డెన్స్ లో మామిడాలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గోపు నరేందర్ రెడ్డి - విజయలక్ష్మి దంపతులకు చెందిన కుమార్తెలు సుదీక్ష,లోహిత నూతన వస్త్ర పుష్పలంకరణ కార్యక్రమనికి బుధవారం కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు కార్యక్రమానికి హాజరయ్యారు వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ సాహెబ్ హుస్సేన్.నల్ల కొండల్ రెడ్డి.మేకల ఎల్లారెడ్డి. సమ్మిరెడ్డి.జగన్ రెడ్డి.ప్రసాద్.మోహన్ రెడ్డి.సంపత్. సుగుణకర్ రెడ్డి.సంపత్ రెడ్డి. గట్టయ్య తోపాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాలుగోన్నారు



## దుస్తులు, పుస్తకాల పంపిణీ

శంకరపట్నం(జనంసాక్షి):ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఉచితంగా దుస్తులు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం లో విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి కేశవపట్నం జిల్లా పరిషత్ పాఠశాలలో హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు శ్రద్ధతో విద్యను అభ్యసించి ఉన్నత చదువులు చదవాలని సూచించారు. ఉచితముగా ప్రభుత్వ పాఠశాల విద్యను అభ్యసించే విద్యార్థులకు ప్రభుత్వాలు దుస్తులను పుస్తకాలను అందజేస్తుందని కేశవపట్నం ఎంపీటీసీ 2 బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్, ఇన్చార్జ్ ఎంఈఓ కేతిరి వెంకట నరసింహారెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర అనిల్, మహిళా సంఘం ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సమూలంగా బాలకార్మికుల నిర్మూలన

**కామారెడ్డి జిల్లా ఎస్. పి సింధు శర్మ**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 12 (జనంసాక్షి):** కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్. పి సింధు శర్మ తో సాధన ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వరల్డ్ డే అగైనెస్ట్ చైల్డ్ లేబర్ వాల్ పోస్టర్ ను బుధవారం ఆవిష్కరించారు. అలాగే జిల్లా లో సాధన సంస్థ ఆక్సెస్ టు జస్టిస్ ఫర్ అల్ ప్రాజెక్ట్ లో భాగంగా సాధన సంస్థ చేస్తున్న కార్యక్రమాల గురించి సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కొప్పుల రవి మాట్లాడుతూ 0 నుండి 18 సంరాల లోపు పిల్లల గురించి చేస్తున్న అవగాహనా కార్యమలని గురించి తెలపడం జరిగింది. అనంతరం ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ పిల్లల కోసం



పాటుపడుతున్నందుకు సంతోషం అంటూ, మీరు ఇంకా ఇటువంటి కార్యక్రమాలు ఇలాగే కొనసాగించండి అని అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.పి సింధు శర్మ,పోలీస్ సిబ్బంది, ఆక్సెస్ టు జస్టిస్ ఫర్ అల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కొప్పుల రవి, సాధన సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ విగ్రహ ప్రతిష్ట

జగిత్యాల బ్యూరో (జనంసాక్షి): సారంగాపూర్ మండల్ లచ్చక్క పేట గ్రామంలో శ్రీ లోకమాత పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట , బోనాల జాతర మహోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా.బోగ శ్రావణి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.బీజేవైఎం సారంగాపూర్ మండల అధ్యక్షులు దిటి వెంకటేష్, కంభం వెంకటరెడ్డి, చిట్యాల భూమారెడ్డి, ఆకుల తిరుపతి, దూలూరి వంశీ గ్రామస్తులు పాల్గొన్నారు.



## 10 జిపిఎ సాధించిన విద్యార్థికి సన్మానం

కమ్మర్పల్లి12జూన్(జనంసాక్షి) వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో 2023-24 విద్యాసంవత్సరంలో 10వ తరగతిలో 10 జిపిఎ సాధించిన కమ్మర్పల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల విద్యార్థి ఎండి. ఫైజాన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసుపుల సాయన్న ను ఎమ్మెల్సీ రఘోతాం రెడ్డి ఆర్టీసి ఎండి.సజ్జనార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం విద్యార్థినికి బంగారు పతకాన్ని ఇచ్చి సన్మానించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.



జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
13 జూన్ 2024
తెలంగాణ

# ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లాలో సాగు నీటిపారుదల, విద్యా శాఖల ప్రగతిపై కలెక్టర్ వి.పి. గౌతమ్ లతో కలిసి అమాత్యుల సమీక్ష




**ఖమ్మం , జూన్ 12 (జనంసాక్షి):**
సాగునీటి ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారంఖమ్మం కలెక్టరేట్ లో సాగు నీటిపారుదల, విద్యా శాఖల ప్రగతిపై రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ,ప్రపంచంతో పోటీపడే విధంగా ఖమ్మం జిల్లా ను అద్భుతంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం పనిచేయాలన్నారు. ఉద్యోగులు పారదర్శకంగా, జవాబుదారీగా వ్యవహరించాలన్నారు. వ్యవసాయ ఆధారితమైన ఖమ్మం జిల్లాలో వ్యవసాయాన్ని బలోపేతం చేసుకోవడం వల్ల ఆర్థిక వనరులు పెరుగుతాయన్నార వ్యవసాయానికి కావాల్సిన సాగు నీరు అందించే ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల ప్రగతి, వాటికి కావాల్సిన నిధులు, పూర్తయ్యే గడువును అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఉన్న మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, ఎన్ఎస్పీ కెనాల్స్, సీతారామ ప్రాజెక్ట్, మధ్య తరహా, చిన్న తరహా పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి క్యాలెండరు తయారు చేసుకుని ఆ ప్రణాళిక ప్రకారంగా ముందుకు వెళ్లాలన్నారు. మొదటగా ఆరు నెలలో పూర్తయ్యే ప్రాజెక్టులు, ఏడాది లోపు పూర్తయ్యే ప్రాజెక్టులు, రెండు సంవత్సరాల్లో పూర్తి చేసుకునే ప్రాజెక్టులకు సంబంధించి క్యాలెండర్ తయారు చేసుకుని నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా లక్ష్యం పెట్టుకొని పని చేయాలన్నారు. జిల్లాలో కొన్నిచోట్ల చిన్న తరహా సాగునీటి ప్రాజెక్టులకు అన్ని అనుమతులు ఉన్నప్పటికీ ఇప్పటికీ పనులు మొదలు కానీ (ఉదాహరణకు పంద్రేగుపల్లి) ప్రాజెక్టుల పనులను సత్వరం ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా నుంచి వృధాగా సముద్రంలోకి నీరు వెళ్లకుండా ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకొని సద్వినియోగం చేసుకొని వాడుకునే విధంగా సాగునీటి పారుదల శాఖ అధికారుల పనితీరు ఉండాలన్నారు. ప్రభుత్వం విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఉపముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో ఎంత అవసరమైతే అంత నిధులు కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్ర చరిత్రలోనే ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభమైన మొదటి రోజున విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ ఇచ్చింది ఈ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మాణం చేయడానికి ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో నిధులు కేటాయించామన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ దేశానికి ఒక మోడల్ గా అద్భుతంగా నిర్మాణం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఖమ్మం జిల్లాలో రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం కొరకు రెవెన్యూ అధికారులు వెంటనే భూములను గుర్తించాలన్నారు. ఏడాదిలోగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖల ద్వారా అందిస్తున్న ఓవర్సీస్ స్కాలర్షిప్ సంఖ్యను మరో వందకు పెంచాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.సమీక్ష లో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి సమస్యలు అధిగమించాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగుకు వచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అగ్రిమెంట్ ప్రకారం పనుల పూర్తికి అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యకు ఎన్ని నిధులైన ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన కు ప్రభుత్వం పట్టుదలతో ఉందన్నారు. సమీక్ష లో రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, పాలేరుకు సంబంధించి 20 కోట్ల ఖర్చుతో 18 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించవచ్చున్నారు. సీజన్ లో ప్రస్తుతమున్న సాగునీటి ప్రాజెక్టుల మరమ్మత్తులు, చిన్న చిన్న పనులు పూర్తి స్థాయిలో చేసి, వాటి పూర్తి సామర్థ్యంతో చిట్ట చివరి ఆయకట్టుకు నీరందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సంవత్సరం చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధన అభివృద్ధి పరచాలన్నారు. ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా అన్ని సౌకర్యాలు కల్పన దిశగా చర్యలు వేగం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం కల్గించి, నమోదులు పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పురోగతి, విద్యా శాఖలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ లచే పాఠశాలల అభివృద్ధి పనులు, ప్రభుత్వ పాఠశాలల్లో నమోదులు పెరిగేలా చేపడుతున్న చర్యల గురించి వివరించారు.ఈ సమావేశంలో సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యే లు మట్టా రాగమయి, రాందాస్ నాయక్, ఉపముఖ్యమంత్రి ఓఎస్డీ కృష్ణ భాస్కర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, డిఇఓ సోమశేఖరశర్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి, జూన్ 12, (జనంసాక్షి):**
సత్తుపల్లి మండలం సిద్ధారం గ్రామంలో హైస్కూల్లో విద్యా సంవత్సరం పున: ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎమ్మెల్యే రాగమయి దుస్తులను, పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయ కులు. మట్టా దయానంద్ సంబంధిత అధికారులు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ జూన్ 12, (జనంసాక్షి):**
దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద ఏర్పాటు చేసిన డిండి మండలంలోని శాంతి గూడెం గ్రామంలో అర్హులైన లబ్దిదారులకు ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ,కొండభీమనపల్లి గ్రామానికి చెందిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్హులైన 57 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేసి, తదనంతరం డబుల్ బెడ్ రూమ్ హౌసింగ్ కాలనీకి సందర్శించి, వచ్చే నెల 12 తేది వరకు మధ్యంతరంగా ఆగిపోయిన పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. పేదల సొంత ఇంటి కళను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సంక్షేమాన్ని కట్టుబడి ఉన్నామని అన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, ఎంపీపీ జాని యాదవ్, జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్,ఆర్డీఓ శ్రీరాములు, తహసీల్దార్ సంతోష్ కిరణ్, నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,పట్టణ పార్టీ అధ్యక్షులు యూనుస్,శాంతిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ చింతలపూడి ఇందిరా భాస్కర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## మున్నేరు వాగు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను తనిఖీలు చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం జూన్ 12 (జనంసాక్షి):**
దశాబ్దాల సమస్యకు శాశ్వత పరిష్కారం వరకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, దానవాయిగూడెం వద్ద మున్నేరు వాగు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దశాబ్దాల నుండి ఖమ్మం, పాలేరు నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న మున్నేరు వాగు ముప్పు సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. మున్నేరు నది ఒడ్డున ముంపునకు గురవుతున్న నివాస కాలనీలకు శాశ్వత పరిష్కారం చూపుతూ, నదీ తీరం వెంబడి ఆర్‌సిసి రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని ఆయన అన్నారు. రూ. 690.52 కోట్ల వ్యయ అంచనాలతో నదికి కుడి వైపు 8.5 కి.మీ., ఎడమ వైపు 8.5 కి.మీ. మేర మొత్తం 17 కి.మీ. ఆర్‌సిసి రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపడుతున్నట్లు, ఈ వాల్ ఎత్తు గరిష్టంగా 11 మీటర్లు, కనిష్టంగా 6 మీటర్లు వుండనున్నట్లు ఆయన అన్నారు. ప్రతిభావంతులైన వర్కర్లను నియమించి పనుల్లో లోపాలు తలెత్తకుండా పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే నాలుగు నెలల సమయం వృధా అయినట్లు, ఫుల్ టైం నిర్మాణ పనులను చేపట్టి, నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన తెలిపారు. రెవెన్యూ అధికారులు మున్నేరు కు ఇరువైపులా ఉన్న ప్రభుత్వ, ప్రయివేటు భూములను సర్వే చేపట్టి, ప్రయివేటు భూముల సేకరణకు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూములను ఇరిగేషన్ అధికారులకు అప్పగించాలని మంత్రి తెలిపారు. గోళ్ళపాడు ఛానల్ ఇన్ లెట్ ఎక్కడ చేశారో చూసి, అదే మాదిరిగా డ్రైన్ వాటర్ ఇన్ లెట్ చేయాలన్నారు. ప్రారంభ పాయింట్, ఎండింగ్ పాయింట్ లను గుర్తించి సైడ్ డ్రైన్ ల నిర్మాణ పనులను చేపట్టాలని, తద్వారా మురికి నీరు మున్నేరు లో చేరకుండా ఉంటుందని తెలిపారు. పదిరోజుల్లో తిరిగి పనుల పరిశీలనకు రానున్నట్లు, పనుల్లో పురోగతి కనిపించాలని, పనుల్లో నాణ్యత లోపిస్తే, ఉపేక్షించేది లేదని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఇర్రిగేషన్, మునిసిపల్ ఇంజనీర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంగా మారిన పలు ప్రధాన రహదారులు

### పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు



**మధిర ఆర్.సి జూన్ 12. (జనంసాక్షి):**
ప్రజా ప్రతినిధులైన మరమ్మతులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి.మధిర మున్సిపాలిటీ పరిది లోని ఇల్లెందులపాడు , మండల పరిధిలోని రాయపట్నం వద్ద మధిర నుండి విజయవాడకు, ఇటు నందిగామ వైపుగా వెళ్లే ఆర్ అండ్ బి ప్రధాన రహదారులు ప్రమాదకరంగా మారాయి. ఆర్ అండ్ బి రోడ్ లో పలుచోట్ల రోడ్డు మధ్యన గుంతలతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు. ఎన్నిసార్లు ఆర్ అండ్ బి అధికారులకు విన్నవించిన కాలయాపన చేస్తూ వస్తున్నారే తప్ప ఏనాడు ఈ మార్గమధ్యంలో ఉన్న గుంటలు పూడ్చే నాధుడే కనపడలేదు అంటూ ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి వెంట ప్రయాణిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు చోద్యం చేస్తున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. అంతేకాక ఈ రహదారుల వెంట ఎన్నో ప్రమాదాలు జరుగుతున్న ఆర్ అండ్ బి అధికారులు నిమ్మకు నీరుతినట్టు ఉంటున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు అంతేకాక ప్రజాప్రతినిధులు కూడా పట్టించుకోని గుంతలు గా ఉన్న రహదారులను పూడ్చే చర్యలను చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఆర్ అండ్ బి అధికారుల కళ్ళు తెరిపించే విధంగా ప్రజాప్రతినిధులు వ్యవహరించాలని కోరుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపొందిస్తాం

### మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం రూరల్ జూన్ 12 (జనంసాక్షి):**
ఖమ్మం రూరల్ మండల రామన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య జయశంకర్ బడిబాట పాఠశాల పునః ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేసిందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా విద్యను అందించడంతో పాటు పుస్తకాలు, యూనిఫామ్ అందిస్తున్నామన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాల నాది అనే భావనతో ప్రతి ఒక్కరూ భావించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని వెల్లడించారు. విద్యతోనే భవిష్యత్తు ముడిపడి ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలను, యూనిఫామ్ ను మంత్రి అందించారు. ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి బడి ఈడు పిల్లలను, బడి బయట పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. విద్యార్థులకు స్కూల్ యూనిఫార్మ్, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుందని అన్నారు. పిల్లలు బడికి ఎక్కువ రోజులు సెలవులు పెడితే చదువుపై శ్రద్ధ తగ్గుతుందని అన్నారు. పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించాలని అన్నారు. పిల్లలకు అన్నిటికంటే ముఖ్యమైనది చదువేనని అన్నారు. అన్ని సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రైవేటు విద్యాసంస్థల కంటే మెరుగైన విద్యను అందిస్తుందని అన్నారు. పిల్లలను పనులకు పంపకుండా బడికి పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మి నారాయణ, డిఆర్డిఓ సన్యాసయ్య, ఆర్డిఓ గణేష్, ప్రత్యేక అధికారి కె. శ్రీరామ్, ఎంఇఓ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం ఎలా ఉంది?

- కరెంటు మంచిగా వస్తుందా?
- 6 గ్యారంటీల్లో ఐదు అమలు చేశాం
- మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించే ఆలోచన చేస్తున్నాము
- బలహీనవర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందటమే మా ప్రభుత్వ లక్ష్యం
- బస్సులో ప్రయాణించి, మహిళలతో ముచ్చటించిన
- రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**ఖమ్మం, జూన్ 12 (జనంసాక్షి):**
కరెంటు మంచిగా వస్తుందా? ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ఎలా ఉంది? ఎన్నిసార్లు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు? అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు బుధవారం సాయంత్రం ఖమ్మం పాత బస్టాండ్ నుంచి బోనకల్లు మండలం జగన్నాథపురం వరకు సామాన్యుడిలా ప్రయాణం చేస్తూ స్థానికులను పలు అంశాలపై ఆరా తీశారు. సామాన్యుడిలా టికెట్ కొనుక్కొని పల్లె వెలుగు బస్సులో డిప్యూటీ సీఎం ప్రయాణించడం అందరి దృష్టిని ఆకర్షించింది.నాగులవంచ గ్రామానికి చెందిన జానమ్మ, అనంతమ్మలతో డిప్యూటీ సీఎం ముచ్చటించారు. డిప్యూటీ సీఎం ప్రశ్నలకు వారు ఇరువురు స్పందిస్తూ 'బడి, గుడి, పేరంటాలకు ఉచితంగా బస్సులో వెళ్లడం మూలంగా డబ్బులు మిగులుతున్నాయి, ఆర్థికంగా కొంత వెసులుబాటు కలుగుతోంది' అని సంతోషంగా సమాధానం ఇచ్చారు. ఈ క్రమంలో ఉచితంగా ప్రయాణం చేసే మహిళలకు జారీ చేస్తున్న జీరో టికెట్ల విధానం గురించి కండక్టర్ శైలజను డిప్యూటీ సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికంగా మీడియాతో మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం పలు అంశాలు వెల్లడించారు. ఫ్రీ బస్సులు వాడుకుంటున్న మహిళలు చాలా సంతోషంగా ఉన్నారని భట్టి విక్రమార్క తెలిపారు. మహిళలకు రాష్ట్రంలో ఉచిత ప్రయాణం అమలు చేయడం వల్ల ఆర్టీసీ బలోపేతం అవుతున్నదని, కొత్తగా 300 పైగా బస్సులు కొనుగోలు చేశారని అన్నారు. అంతేకాకుండా ఆర్టీసీ విస్తరణకు దోహదపడుతున్నదని ఆయన అన్నారు. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో ప్రయాణికుల సంఖ్య బస్సుల్లో పెరిగినందున కొత్త బస్సులు కావలసిన అవసరం ఏర్పడుతున్నదని డిప్యూటీ సీఎం వివరించారు. స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు రుణాలు ఇప్పించి వారితో బస్సులు కొనుగోలు చేయించి వాటిని ఆర్టీసీలో పెట్టాలన్న ఆలోచన చేస్తున్నామని ఆయన తెలిపారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. రాష్ట్రంలో 92 శాతం ఉన్న బలహీన వర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వ పనితీరు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం పాత బస్టాండ్ లో పాతర్లపాడు గ్రామానికి వెళ్లే బస్సును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 హామీల మేరకు అధికారంలోకి వచ్చి అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన గంటలోపే ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని మహిళలకు ప్రారంభించామన్నారు . ప్రతినెల రూ.300 కోట్లకు పైగా మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్న డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసీకి చెల్లించడం వల్ల ఆ సంస్థ బలోపేతం అవుతున్నదని అన్నారు. కొత్త బస్సుల కొనుగోలు ఆర్టీసీ విస్తరణకు ఉచిత బస్సు పథకం ఎంతగానో దోహదపడుతున్నదని, గత ప్రభుత్వంలో ఆర్టీసీ ఉంటుందా? మూసివేస్తారా? అమ్మి వేస్తారా? ప్రతినెల జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా ఉండేది కాదని, ఆర్టీసీ అమ్మేస్తారన్న వార్తలు కూడా వచ్చాయని, అలాంటి దుస్థితిలో ఉన్న ఆర్టీసీని ఉచిత ఆర్టీసీ పథకం ద్వారా ప్రజా ప్రభుత్వంలో ఆర్థికంగా బలోపేతం చేశామని తెలిపారు. ఆర్టీసీకి ఉన్న అప్పులపై వడ్డీ రేట్లు తగ్గించడానికి ఆలోచన చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ రూట్లల్లో బస్సుల అవసరం ఉన్నాయా కూడా సర్వే చేయిస్తున్నామన్నా ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ సంపద సృష్టించి ఆ సంపదను ప్రజలకు పంచడానికి ప్రభుత్వం అడుగులు వేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, జిల్లా కలెక్టర్ గౌతమ్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ వెంకన్న, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విపణి



### గరిష్ఠాల నుంచి వెనక్కి.. సూచీలకు స్వల్ప లాభాలు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్లలో బుధవారం తీవ్ర ఊగిసలాట కన్పించింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ దేశీయంగా దిగ్గజ షేర్లలో కొనుగోళ్ల అండతో ఈ ఉదయం సూచీలు ఉత్సాహంగా కన్పించాయి.అయితే, బుధవారం రాత్రి జరగబోయే అమెరికా ఫెడ్ సమావేశంపై దృష్టిపెట్టిన మదుపర్లు ఆ తర్వాత లాభాల స్వీకరణకు మొగ్గు చూపారు. దీంతో జీవనకాల గరిష్ఠాల నుంచి వెనక్కి వచ్చిన మార్కెట్లు స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. నేటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 150 పాయింట్లు లాభపడగా.. నిఫ్టీ తొలిసారి 23,300 మార్క్‌పైన స్థిరపడింది.ఈ ఉదయం జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ 23,344 పాయింట్ల వద్ద ఉత్సాహంగా ప్రారంభమైంది. ఉదయం సెషన్ మొత్తం అదే జోరు కొనసాగించిన సూచీ ఇంట్రాడేలో ఏకంగా 177.1 పాయింట్లు పెరిగి 23,441.95 వద్ద సరికొత్త జీవనకాల గరిష్ఠాన్ని తాకింది. అదే సమయంలో అటు సెన్సెక్స్ కూడా దాదాపు 600 పాయింట్లు పెరిగి ఇంట్రాడేలో 77,050.53 గరిష్ఠ స్థాయిని చేరింది. అయితే, మధ్యాహ్నం తర్వాత మదుపర్లు అమ్మకాలకు మొగ్గుచూపారు. దీంతో ఒత్తిడికి గురైన సూచీలు రికార్డు స్థాయి నుంచి వెనక్కి వచ్చాయి.

చివరకు మార్కెట్ ముగిసే సమయానికి నిఫ్టీ 58.10 పాయింట్ల లాభంతో 23,322.95 వద్ద, సెన్సెక్స్ 149.98 పాయింట్లు పెరిగి 76,606.57 వద్ద ముగిశాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ 3 పైసలు పెరిగి 83.56 వద్ద స్థిరపడింది. నిఫ్టీలో కోల్ ఇండియా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఐషర్ మోటార్స్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, టెక్ మహీంద్రా షేర్లు రాణించాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, హిందుస్థాన్ యునిలివర్, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, టైటాన్ కంపెనీ షేర్లు నష్టపోయాయి.



# నా భర్త సీఎం అని.. టీవీలో వచ్చాకే తెలిసింది..!

భువనేశ్వర్: రెండు దశాబ్దాల తర్వాత ఒడిశాకు కొత్త ముఖ్యమంత్రి వస్తున్నారు. ఆదివాసీ నేత మోహన్‌చరణ మాఝి సీఎంగా ప్రమాణస్వీకారం చేయనున్నారు.

శాసన సభ్యులంతా ఆయన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని భాజపా అగ్రనాయకత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. మీడియాలో ఈ వార్త చూసిన ఆయన కుటుంబం సంభ్రమాశ్చర్యాలకు గురైంది. ఇలాంటి ఓ సందర్భం ఒకటి వస్తుందని అనుకోలేదంటూ ఆనందం వ్యక్తం చేసింది.



మోహన్ సతీమణి ప్రియాంక మాట్లాడుతూ.. "నా భర్త సీఎం అవుతారని నేనెప్పుడు అనుకోలేదు. ఆయనకు మంత్రిపదవి దక్కుతుందని భావించా. ఇది మాకు చాలా గొప్పవిషయం" అని చెప్పారు. కొత్త ముఖ్యమంత్రి ఎవరొస్తారా..? అని టీవీ చూస్తున్న తమకు ఈ విషయం తెలిసిందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం దిశగా ఆయన పాలన సాగిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. "యువకుడిగా ఉన్నప్పుడే తోటివారికి సహాయం చేయడంలో ముందుండేవాడు. సర్పంచ్, ఎమ్మెల్యేగా పనిచేసిన నా కుమారుడు ఇప్పుడు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగాడు" అని ఆయన తల్లి బాలే మాఝి పుత్రోత్సాహం పొందారు. మోహన్‌కు ఇద్దరు కుమారులు. తమ స్నేహితులు ట్రీట్ అడుగుతున్నారంటూ వారు వెల్లడించారు. ఆయన స్వస్థలం రైకలాలో గ్రామస్థులు సంబరాలు చేసుకున్నారు.

**ఒడిశా సీఎంగా మోహన్‌చరణ మాఝి**

గతంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన హేమానంద బిస్వాల్, గిరిధర్ గమాంగ్ మాత్రమే ఒడిశాకు గిరిజన ముఖ్యమంత్రులుగా పనిచేయగా, ఇప్పుడు మాఝి మూడో గిరిజన ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఆయన తండ్రి సెక్యూరిటీ గార్డుగా పనిచేసేవారు. 1997 నుంచి 2000 వరకు మాఝి సర్పంచిగా పనిచేశారు. దాంతోపాటు భాజపా గిరిజన మోర్చాకు ప్రధాన కార్యదర్శిగా ఉండేవారు. న్యాయశాస్త్ర పట్టభద్రుడైన మాఝి... కేంఝర్ అసెంబ్లీ స్థానం నుంచి నాలుగుసార్లు 2000, 2009, 2019, మళ్లీ 2024లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2019 నుంచి 2024 వరకూ శాసనసభలో భాజపా సభాపక్ష కార్యదర్శిగా, చీఫ్ విప్‌గా విధులు నిర్వహించారు.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.02 | ₹ 5.22 |

### బంగారం ధరలు (10 గ్రాములు)
హైదరాబాద్

| ₹65,850 (22 క్యారెట్లు) | ₹71,840 (24 క్యారెట్లు) |
|---|---|

చెన్నై

| ₹66,450 (22 క్యారెట్లు) | ₹72,490 (24 క్యారెట్లు) |
|---|---|

### వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్
₹ 95,000

### రామమందిర నిర్మాణంతో అయోధ్యలో ఓట్లు వస్తాయనుకున్నారు..శరద్ పవార్

పుణె: లోక్‌సభ ఎన్నికల ద్వారా ప్రజలు రాజకీయాలను ఎలా సరిదిద్దగలరో చూపించారని ఎన్సీపీ (ఎస్పీ) నాయకుడు శరద్ పవార్ అన్నారు. భాజపా అభ్యర్థిని ఓడించడం ద్వారా అయోధ్య ప్రజలు మతపరమైన రాజకీయాలను ప్రోత్సహించమని చెప్పకనే చెప్పారన్నారు. ప్రజలు రాజకీయాలను, మత విశ్వాసాలను కలిపి చూడరని ముందే ఊహించానన్నారు. బారామతిలో జరిగిన ఓ సమావేశంలో పవార్ మాట్లాడుతూ ఐదేళ్ల క్రితం ఎన్నికల్లో 300 కంటే ఎక్కువ సీట్లు సాధించిన భాజపా ఈసారి 240సీట్లతో సరిపెట్టుకుందన్నారు. "భాజపా రామమందిరాన్ని ఎన్నికల ఎజెండాగా ఉపయోగించుకోవాలని అనుకుంది. కానీ మన దేశ ప్రజలు చాలా తెలివైనవారు. ఆలయం పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నారని గ్రహించారు. అందుకే కాషాయ పార్టీకి 60 సీట్లు తగ్గాయి. ఈ విషయంలో ఉత్తరప్రదేశ్ కీలక పాత్ర పోషించింది. ఇక్కడి ప్రజలు వారు అనుకున్న దానికంటే భిన్నమైన తీర్పును ఇచ్చారు. ఒక విధంగా చూస్తే భాజపా ఓటమిని ఎదుర్కోవాల్సి వచ్చింది" అని శరద్ పవార్ అన్నారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం చెక్కుచెదరకుండా ఉందని దానిని అంతం చేయడం రాజకీయాల వల్ల సాధ్యం కాదని ఆయన వ్యాఖ్యానించారు.

## డ్యూయల్ సెల్ఫీ కెమెరాతో షావోమీ కొత్త మొబైల్.. ధర ఎంతంటే?

చైనాకు చెందిన ప్రముఖ మొబైల్ తయారీ సంస్థ షావోమీ తన 14 సిరీస్‌లో మరో కొత్త మొబైల్‌ను భారత్‌లో లాంచ్ చేసింది.షావోమీ 14 సివి పేరిట దీన్ని ప్రవేశపెట్టింది. స్నాప్‌డ్రాగన్ 8ఎస్ జెన్3 ప్రాసెసర్, ట్రిపుల్ కెమెరా సెటప్, కర్వ్‌డ్ డిస్‌ప్లే.. వంటి ఫీచర్లతో తీసుకొచ్చిన మొబైల్ ధర, ఫీచర్లపై ఓ లుక్కేయండి. షావోమీ 14 సివి ఫోన్ రెండు వేరియంట్లలో లభిస్తుంది. 8జీబీ 256జీబీ వేరియంట్ ధర రూ.42,999గా కంపెనీ నిర్ణయించింది. 12జీబీ 512జీబీ వేరియంట్ ధర రూ.47,999గా పేర్కొంది. క్రూయిజ్ బ్లూ, మ్యాచా గ్రీన్, షాడో బ్లాక్ రంగుల్లో లభిస్తుంది. జూన్ 20 మధ్యాహ్నం 12 నుంచి వీటి విక్రయాలు ప్రారంభం అవుతాయని పేర్కొంది. ఎంఐ వెబ్‌సైట్, స్టోర్లతో పాటు ఫ్లిప్‌కార్ట్ ద్వారా కొనుగోలు చేయొచ్చని కంపెనీ తెలిపింది. ప్రీ బుకింగులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని.. ముందుగానే రిజర్వ్ చేసుకున్నవారికి రెడ్‌మీ 3 యాక్టివ్‌ను ఉచితంగా అందించనుంది. ఐసీఐసీఐ బ్యాంక్ కార్డు ద్వారా కొనుగోలు చేస్తే రూ.3 వేలు డిస్కౌంట్ ఇవ్వనుంది.

దీంతో పాటు మూడు నెలల యూట్యూబ్ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్, ఆరు నెలల పాటు 100జీబీ గూగుల్ వన్ వంటి సదుపాయాలు కల్పిస్తున్నట్లు షావోమీ తెలిపింది.



షావోమీ 14 సివీ ఫీచర్ల విషయానికొస్తే.. ఈ ఫోన్ 6.55 అంగుళాల 1.5K కర్వ్‌డ్ అమోలెడ్ డిస్‌ప్లేతో వస్తోంది. ఆండ్రాయిడ్ 14 ఆధారిత హైపర్‌ఓఎస్‌తో పనిచేస్తుంది. 120Hz రిఫ్రెష్ రేటు, 240Hz టచ్‌శాంప్లింగ్ రేట్, 3000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో కలిగి ఉంటుంది. ఇందులో 50 ఎంపీ ఓఐఎస్ కెమెరా, 50 ఎంపీ టెలిఫొటో, 12 ఎంపీ అల్ట్రావైడ్ రియర్ కెమెరా సెటప్ ఇచ్చారు. ముందువైపు రెండు 32 ఎంపీ కెమెరాలు అమర్చారు. 4,700 బ్యాటరీ, 67% వైర్డ్ ఛార్జింగ్‌కి సపోర్ట్ చేస్తుంది. కేవలం 30 నిమిషాల్లోనే 80శాతం ఛార్జింగ్ పూర్తవుతుందని కంపెనీ చెబుతోంది. 5జీ, వైఫై 6, బ్లూటూత్ 5.4, ఎన్ఎఫ్‌సీ, జీపీఎస్, బైదూ, గ్లోనాస్, గెలీలియో, యూఎస్‌బీ టైప్-సి పోర్టు ఉన్నాయి.

## ఆధార్- రేషన్ కార్డ్ అనుసంధానం గడువు 3 నెలలు పొడిగింపు



ఆధార్- రేషన్ కార్డ్‌ను లింక్ చేయని వారికి కేంద్రం మరో అవకాశం కల్పించింది. దీనికి సంబంధించిన గడువును పొడిగిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది.2024 జూన్ 30తో గడువు ముగియనుండగా.. సెప్టెంబర్ 30 వరకు పెంచింది. రేషన్ కార్డులు దుర్వినియోగం అవుతున్న నేపథ్యంలో అవకతవకల్ని అడ్డుకొనేందుకు ఆధార్- రేషన్ కార్డ్‌ను లింక్ చేయాలని కేంద్రం గతంలో ఆదేశించింది. ఇప్పటికే చాలా మంది ఆధార్ అనుసంధానం పూర్తి చేశారు.

ఆధార్- రేషన్ కార్డు అనుసంధానం వల్ల అర్హులైన వారందరికీ ఆహార ధాన్యాలు అందడంతో పాటు నకిలీ రేషన్ కార్డులు తగ్గే అవకాశం ఉంటుంది. ఇప్పటికీ ఆధార్- రేషన్ కార్డ్ అనుసంధానం చేయని వారు ఈ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది. దీని కోసం సమీపంలోని రేషన్ షాప్ లేదా కామన్ సర్వీస్ సెంటర్ (%జూజ%) సాయంతో లింక్ చేయించుకోవచ్చు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ పాటు అవసరమైన పత్రాలు అందించి బయోమెట్రిక్ వెరిఫికేషన్‌తో అనుసంధానం పూర్తి చేయొచ్చు. ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా అనుసంధానం చేసే సదుపాయం కూడా ఉంది. ఇందుకోసం రాష్ట్ర పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ పోర్టల్‌కు వెళ్లి link Aadhaar with the active ration card ఆప్షన్‌ను ఎంచుకోండి. రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్ నంబర్, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ ఎంటర్ చేసి సబ్మిట్ చేయండి. ఆ తర్వాత మీ మొబైల్ ఫోన్‌కి వచ్చే ఓటీపీని ఎంటర్ చేయడంతో ఆధార్ అనుసంధానం పూర్తవుతుంది.

### రోడ్డు ప్రమాదంలో ఒడిశా కొత్త సీఎం పీఏ దుర్మరణం



భువనేశ్వర్: ఒడిశా ముఖ్యమంత్రిగా ఎంపికైన మోహన్ చరణ్ మాఝీ వ్యక్తిగత సహాయకుడు (పీఏ) చందన్ కుమార్ మహాపాత్ర మంగళవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భువనేశ్వర్ లోని సిరిపూర్‌లో చందన్ కుమార్(31) బైక్‌పై వెళ్తుండగా వేగంగా దూసుకువచ్చిన కారు అతడిని వెనకనుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో అతడు తీవ్రంగా గాయపడడంతో స్థానికులు దగ్గరలోని క్యాపిటల్ ఆసుపత్రికి తరలించారు. మార్గమధ్యంలోనే చందన్ కుమార్ మరణించినట్లుగా వైద్యులు పేర్కొన్నారు. వేగంగా వచ్చిన కారు మరో ఇద్దరు ద్విచక్ర వాహనదారులను, మరో కారును ఢీకొట్టిందని ఈ ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. తన పీఏ మరణం గురించి తెలుసుకున్న మోహన్ చరణ్ మాఝీ మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించారు.భారతీయ జనతా పార్టీ (భాజపా) మంగళవారం సీఎంగా తన పేరును ప్రకటించిన తర్వాత కియోంజర్ శాసనసభ్యుడు మోహన్ చరణ్ మాఝీ ఒడిశా నూతన ముఖ్యమంత్రిగా ఎంపికయ్యారు. బుధవారం నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నారు.

## టికెట్ లేని ప్రయాణికులతో వందే భారత్ రష్.. స్పందించిన రైల్వే శాఖ

సాధారణ రైళ్లు సామాన్య ప్రయాణికులతో నిత్యం రద్దీగా ఉంటాయి. కొందరు టికెట్ కొనుగోలు చేయకుండా ప్రయాణిస్తూ టీసీకి దొరికిపోయిన సందర్భాలు చాలానే చూశాం.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన వందేభారత్ రైలు (%ఖుఇఅంవ దీష్ఠుతీఫ్ తీఱఱఅం%) లోనూ ఇదే పరిస్థితి నెలకొని ఉన్న వీడియో ఒకటి నెట్టింట వైరల్‌గా మారింది. అత్యాధునిక సౌకర్యాలతో రూపొందించిన ఈ రైలు.. టికెట్ కొనుగోలు చేయకుండా ప్రయాణిస్తున్న వారితో కిటకిటలాడింది. లఖ్‌నవూ నుంచి డెహ్రాడూన్ మధ్య ప్రయాణించిన వందే భారత్ రైలులో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన వీడియోను షేర్ చేసిన ఓ వ్యక్తి ప్రీమియం రైలులో ఈ పరిస్థితి తలెత్తడంపై ఆందోళన వ్యక్తంచేశారు. నెటిజన్లు స్పందిస్తూ.. దేశంలో మరికొన్ని రైళ్లను నిర్మించడం లేదా బోగీలను పెంచే ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు.వైరల్‌గా మారిన ఈ వీడియోపై ఉత్తర రైల్వేశాఖ స్పందించింది. ఇది పాత వీడియో అని స్పష్టంచేసింది.



"కొందరు రైతులు బలవంతంగా రైలులోకి ఎక్కినప్పుడు జరిగిన సంఘటన ఇది. పాత వీడియోను ప్రస్తుతం షేర్ చేశారు. దయచేసి ఇలాంటివి ప్రచారం చేయకండి. ప్రయాణికులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోండి" అని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా పేర్కొంది.

### ఉద్యోగినులతో 'మస్క్' లైంగిక సంబంధం..! అమెరికా నాట సంచలన కథనం



టెస్లా అధినేత ఎలాన్ మస్క్ పై మరోసారి సంచలన కథనం ప్రచురితమైంది. తన సంస్థ స్పేస్‌ఎక్స్ లో పని చేసే పలువురు మహిళా ఉద్యోగినులతో ఆయన లైంగిక సంబంధం పెట్టుకున్నట్లు తాజా నివేదిక పేర్కొంది.ఇంటర్న్ కోసం వచ్చిన ఓ యువతి కూడా అందులో ఉన్నట్లు తెలిపింది. మస్క్ తన కంపెనీలో మహిళలకు అసౌకర్య వాతావరణాన్ని కల్పించారంటూ 'ది వాల్‌స్ట్రీట్ జర్నల్' తాజా కథనంలో ఆరోపించింది.గతంలో ఎలాన్ మస్క్ కంపెనీలో పనిచేసి వెళ్లిపోయిన మహిళల నుంచి వాల్‌స్ట్రీట్ జర్నల్ ఈ వివరాలు సేకరించినట్లు తెలుస్తోంది. మస్క్‌కు డ్రగ్స్ తీసుకునే అలవాటు ఉందని.. అప్పుడప్పుడు బోర్డ్ సభ్యులతో కలిసి వాటిని తీసుకునేవారని పేర్కొంది. ఈ క్రమంలోనే మహిళా ఉద్యోగులతో లైంగిక సంబంధం పెట్టుకున్నట్లు తెలిపింది. తన పిల్లలకు తల్లి కావాలని ఓ ఉద్యోగినిని ఆయన కోరినట్లు వెల్లడించింది. శృంగారంలో పాల్గొంటే గుర్రాన్ని బహుమతిగా ఇస్తానని 2016లో మస్క్ చెప్పినట్లు మరో మహిళ వివరించినట్లు తాజా కథనం పేర్కొంది.

**ఆయన ఎంతో మంచి వ్యక్తి..**

కంపెనీలో మహిళల కంటే పురుషులకే మస్క్ ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చేవారట. ఒక్క వేతనం విషయంలోనే వ్యత్యాసం ఉండేదని మాజీ ఉద్యోగిని ఒకరు ఆరోపించారు. మస్క్‌పై వచ్చిన ఈ కథనం సంచలనంగా మారింది. దీనిపై స్పేస్‌ఎక్స్ ప్రెసిడెంట్ అండ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గ్విన్ స్పందిస్తూ మస్క్‌పై వచ్చిన ఆరోపణలను కొట్టిపారేశారు. "ఎలాన్ మస్క్‌పై తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసేందుకే ఈ కథనాన్ని ప్రచురించారు. అదంతా అబద్ధం. అందర్నీ తప్పుదారి పట్టించేందుకు చేసే ప్రయత్నం. నాకు పరిచయమున్న వారిలోకెల్లా మస్క్ ఎంతో మంచి వ్యక్తి. ఆయన గురించి వస్తున్న కథనాలను చూసి ఆశ్చర్యపోతున్నా" అని పేర్కొన్నారు.

గూగుల్ సహ వ్యవస్థాపకుడు సెర్గీ బ్రిన్ భార్య నికోల్ షానన్‌తో మస్క్ వివాహేతర సంబంధం సాగించారని ఇటీవల న్యూయార్క్ టైమ్స్ కథనం ప్రచురించిన సంగతి తెలిసిందే. ఈ సంబంధం కారణంగా సెర్గీ దంపతులు విడిపోయారని పేర్కొంది. ఈ క్రమంలోనే మరోసారి మస్క్ గురించి ఇలాంటి ఓ కథనం ప్రచురితమవడం చర్చనీయాంశమైంది.

## పెరిగిన ఉక్కు దిగుమతులు



ప్రపంచంలో రెండో అతిపెద్ద ముడి ఉక్కు ఉత్పత్తిదారు అయిన భారత్‌లో ఉక్కు డిమాండ్ పుంజుకుంది. దేశంలో నిర్మాణ, ఆటోమోటివ్ రంగాల నుంచి డిమాండ్ పెరగడంతో ఉక్కుకు డిమాండ్ భారీఎత్తున పెరిగింది.

రాయిటర్స్ సంస్థ తెలిపిన డేటా ప్రకారం ఏప్రిల్, మే నెలల్లో భారత్‌కు ఫినిష్డ్ ఉక్కు దిగుమతులు ఐదేళ్ల గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. ఇటీవల కాలంలో దక్షిణ కొరియా, చైనా.. భారత్‌కు ఉక్కును ఎగుమతి చేసే దేశాలలో అగ్రస్థానంలో ఉన్నాయి. భారత్ ఏప్రిల్, మే నెలల్లో 11 లక్షల మెట్రిక్ టన్నుల ఫినిష్డ్ స్టీల్‌ను దిగుమతి చేసుకుంది. అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే ఇది 19.80% పెరిగింది.

దేశీయ పూర్తి ఉక్కు వినియోగం ఏప్రిల్, మేలో 10.50% పెరిగి ఆరేళ్ల గరిష్ఠ స్థాయి 2.30 కోట్ల టన్నులకు చేరుకుంది. ఇది ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా బలమైన డిమాండ్‌ను ప్రతిబింబిస్తుంది. ముఖ్యంగా యూరోప్, యూఎస్‌లో ఉక్కు డిమాండ్ మందగించినప్పటికీ.. భారత్‌లో వేగవంతమైన ఆర్థిక వృద్ధి, అధిక మౌలిక సదుపాయాల వ్యయం కారణంగా ప్రపంచ ఉక్కు తయారీదారులకు భారత్ లాభదాయకమైన మార్కెట్‌గా మారింది. మార్చిలో ముగిసిన మునుపటి ఆర్థిక సంవత్సరంలో భారత్.. ఉక్కు నికర దిగుమతిదారుగా ఉంది. దేశం 83 లక్షల మెట్రిక్ టన్నుల ఫినిష్డ్ ఉక్కును దిగుమతి చేసుకుంది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 38.10% ఎక్కువ.

## జనంసాక్షి జాతీయం అంతర్జాతీయం



### టిమ్ కుక్‌తో 13 ఏళ్ల బాలుడు..

అంతర్జాతీయ టెక్ దిగ్గజం యాపిల్ సీఈఓ(%జజుూ%) టిమ్ కుక్(%ుఱఎ జశీశీస%)ను కలవాలని ఎందరో కలలు కంటుంటారు. అటువంటి అవకాశం ఓ 13 ఏళ్ల కుర్రాడికి రావడంతో అతడు తన ఆనందాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్నాడు.

టిమ్‌కుక్‌తో ఆ బాలుడు దిగిన ఫొటో నెట్టింట వైరల్‌గా మారింది. అంతర్జాతీయ వ్యాపార సంస్థ యాపిల్(%ూజూజూశ్రీవ%) సోమవారం తన వార్షిక డెవలపర్స్ కాన్ఫరెన్స్ (%ఔఔణజ%)ను నిర్వహించింది. ఈ కాన్ఫరెన్స్‌కు హాజరైన పలువురు వ్యక్తులు సోషల్ మీడియాలో చిత్రాలు, వీడియోలను పంచుకున్నారు. భారతీయ సంతతికి చెందిన 13 ఏళ్ల బాలుడు శౌర్య గుప్తా కూడా ఈ వార్షిక ఈవెంట్‌కు హాజరయ్యాడు. ఇందులోభాగంగా యాపిల్ సీఈఓ(%జజుూ%) టిమ్ కుక్‌ను కలిసిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ సంతోషం వ్యక్తం చేశాడు. టిమ్ కుక్‌ను కలవాలనుకున్న తన కోరిక నెరవేరడంతో మిషన్ కంప్లీటెడ్ అంటూ వ్యాఖ్యను జత చేశాడు. ఈ పోస్టు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో నెటిజన్లు టిమ్ కుక్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఓ నెటిజన్ స్పందిస్తూ చాలా మంచి చిత్రం ఆ అబ్బాయి ఈ రోజును ఎప్పటికీ మరిచిపోలేడు అని వ్యాఖ్యానించారు. మరో నెటిజన్ స్పందిస్తూ టిమ్ కుక్ చాలా మంచివారిలా ఉన్నారంటూ పోస్టు చేశారు.ఐదు రోజుల పాటు నిర్వహించిన ఈ కాన్ఫరెన్స్‌లో యాపిల్ దాని %ఱూ% 18, యాపిల్ ఇంటెలిజెన్స్, %ూ×% సహా వివిధ పరికరాల్లో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌ను వెల్లడించారు. కంపెనీ ప్రదర్శనలో ఆపిల్ ఇంటెలిజెన్స్ అనే కొత్త %ూ×% ప్లాట్‌ఫారమ్ వ్యాపారులను ఆకర్షించింది. ఒకప్పుడు కంపెనీ అగ్రగామి అయిన డిజిటల్ అసిస్టెంట్ సిరి అప్‌డేటెడ్ వెర్షన్‌ను కూడా ప్రదర్శించారు.

ఈ ఏడాది నిర్వహించిన స్విఫ్ట్ స్టూడెంట్ ఛాలెంజ్‌లో తాను గెలుపొందినందుకు ఈ సమ్మిట్‌లో పాల్గొనే అవకాశం వచ్చిందని శౌర్య గుప్తా తెలిపాడు. స్విఫ్ట్ స్టూడెంట్ ఛాలెంజ్ అనేది ప్రతీ సంవత్సరం విద్యార్థుల కోసం నిర్వహించే ఒక ఛాలెంజ్ పరీక్ష అని దీనిలో అప్లికేషన్ రూపొందించాల్సి ఉంటుందని వివరించాడు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
13 జూన్ 2024
తెలంగాణ

# అంతా మా ఇష్టం..

## రెచ్చిపోతున్న కలప ముఠాదారులు - భయాందోళనలో అధికారులు



జగిత్యాల క్రైమ్ , జూన్ 12, (జనంసాక్షి): జగిత్యాల జిల్లాలోని మారుమూల అటవీక ప్రాంతమైన సారంగాపూర్ మండలంలోని రేచపల్లి సెక్షన్ పరిధిలో ఉన్న పలువురు కలప ముఠాదారులు ఇష్ట రాజ్యంగా కలపను తరలిస్తూ సంబంధించిన అధికారులపై బెదిరింపులకు పాల్పడుతున్న వైనం ఇది. రేచపల్లి సెక్షన్ పరిధిలోని పలు తండాలకు చెందిన కలపాల దారులు రాత్రి పగలు తేడా లేకుండా ఇష్టానుసారంగా అంతా మా ఇష్టం అన్న రేంజ్ లో కలపను తరలిస్తూ అధికారులను బెదిరిస్తున్నారు. పలు అట్రాసిటీ కేసుల పేరుతో అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. పలువురు కలపను గుడ్డలు వేడితో రంపపు పోటుతో ఎడ్ల బండ్ల ద్వారా ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. రాత్రి వేళలో మతాన్ని ఏర్పాటు చేసి ముందు వెనుక పలు అడ్డాలలో కలప అడ్డదారులు అడ్డాలను ఏర్పాటు చేసుకొని సమాచారాన్ని చేరవేస్తున్నారు. రేచపల్లి సెక్షన్ పరిధిలో పూర్తిస్థాయిలో సిబ్బంది లేకపోవడం, ఒకే బీట్ ఆఫీసర్ ఉండడం మానసికంగా ఇబ్బందులకు గురి చేయడం వంటి సంఘటనలు జరుగుచున్న అధికారులు చేసేది ఏమీ లేక యధా స్థానంలో కొనసాగించడం కొస మేరుపు. ఇటీవల పలువురు పోడు భూముల్లో టేకు తుంగలను నరికి వేస్తూ సంబంధిత అధికారులను బెదిరిస్తున్న జగిత్యాల రేంజ్ పరిధిలోని అధికారి పోలీసుల సహకారంతో ఫారెస్ట్ సిబ్బందితో మూకుమ్మడిగా మోకాపైకి వచ్చి సంబంధిత కల్పదారుల పై చర్యలు తీసుకున్నట్లు సమాచారం. చట్టాలను నిరుపయోగం చేస్తున్న పలువురు కలప దారులను ప్రత్యేక నిఘాతో చొరవ చూపి ఉన్నత స్థాయి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరారు. ప్రతి ఒక్కరూ చట్టాలకు లోబడి మాత్రమే పనిచేయాల్సింది ఉండగా పలువురు అట్రాసిటీ పేర్లతో అధికారులను ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న సంఘటనలు జిల్లా వ్యాప్తంగా జరుగుతూనే ఉన్నాయి. జిల్లా నిఘా కేంద్రం ప్రత్యేక చొరవచూపి అక్రమ అట్రాసిటీలపై ప్రజలను అధికారులను కాపాడాలని అక్రమార్కులను చట్టపరంగా శిక్షించాలని జిల్లా ప్రజలు, విద్యావేత్తలు, మేధావులు కోరారు.

## కొత్తపల్లి మున్సిపల్ పట్టణంలో చైర్మన్ రుద్రరాజు ఆధ్వర్యంలో సాదారణ సమావేశం



కరీంనగర్ బ్యూరో, జూన్ 12 (జనంసాక్షి) : బుధవారం రోజు కొత్తపెల్లి మున్సిపల్ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. ఇట్టి సాధారణ సమావేశంలో రాబోవు వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని ఏ లాంటి ఇబ్బంది రా కుండా సనిటేషన్ వ్యవస్థలో గాని, మురికి కాలువలు తీయించడంలో గాని, బ్లీచింగ్ చెల్లించడం, తదితర అంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు మాట్లాడుతూ... పట్టణంలో మంచినీటి కొరతకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ రమేష్ ను , అధికారులను ఆదేశించడం జరిగింది. పట్టణంలో అవసరం ఉన్న చోట విద్యుత్ స్తంభాలను ఏర్పరచాలని దానికి సంబంధించిన నిధులను ఏర్పాటు చేసి విద్యుత్ సమస్య లేకుండా చూడాలని కౌన్సిల్ సభ్యులు తీర్మానం చేసారు. పట్టణంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మంచినీటి సరఫరా విషయంలో ఇబ్బంది లేకుండా చూడాలని మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాడి కౌశిక్ రెడ్డి కాదు.. పాడే కౌశిక్ రెడ్డి



- శాసన సభ ఎన్నికల్లో బ్లాక్ మెయిల్ చేసి గెలుపొందాడు..
- ఉద్యోగాలిప్పిస్తానంటూ డబ్బులు వసూలు చేశాడు..
- మంత్రి పొన్నం కు వెంటనే క్షమాపణలు చెప్పాలి..
- గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్..

కరీంనగర్ బ్యూరో, జూన్ 12 (జనంసాక్షి) : మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో హుజురాబాద్ ప్రజలు తనను గెలిపించకుంటే తన శవయాత్రకు వచ్చి పాడె మోయాలని బ్లాక్మెయిల్ చేసి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచాడని, బ్లాక్ మెయిలర్ర్వి అయి ఉండి మంత్రి పొన్నం ప్రభాకర్ పై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు తాల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కార్పొరేటర్ కోటగిరి భూమాగౌడ్, మాజీ కార్పొరేటర్ మాచెర్ల ప్రసాద్ గౌడ్ అన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తా అని ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసిన చరిత్ర నీదని దుయ్యబట్టారు. నువ్వు ఇలాగే మాట్లాడితే నిన్ను పాడి కౌశిక్ రెడ్డి కాదు.. పాడే కౌశిక్ రెడ్డి అని పిలవాల్సి ఉంటుందని హెచ్చరించారు. కరీంనగర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ప్రెస్ భవన్లో మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర రోడ్డు, రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మీద కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించారు. రామగుండం ఎన్టీపీసీ నుంచి ఫ్లై యాష్ (బూడిద) రవాణా విషయంలో పెద్ద కుంభకోణం జరుగుతోందని కౌశిక్ పొన్నం, వారి కుటుంబ సభ్యులు పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఈ వ్యవహారంలో 50 లక్షలు వరకు రోజు ముడుపులు ముడుతున్నాయని, దీనిలో పొన్నం ప్రభాకర్ అన్న కొడుకు అనూప్ వసూలు చేస్తున్నారని పూర్తిగా సత్యదూరమైన ఆరోపణలు చేస్తూ ఒక గౌడ బిడ్డ బహుజన బిడ్డ, ఒక బీసీ నేత ఎదుగుతుంటే ఓర్వలేక నిరాధారమైన ఆరోపణ చేస్తూ బట్ట కాల్చి మీదే ఇస్తున్నాడని విమర్శించారు. వాటిని నిరూపించాల్సిన బాధ్యత కౌశిక్ పై ఉందని, లేదంటే పొన్నం, ఆయన కుటుంబ సభ్యులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో హుజురాబాద్లో తిరగనిచ్చేది లేదని అన్నారు. ప్రెస్మీట్లో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు పంజాల వెంకటేశ్వర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ బత్తిని చంద్రయ్య, కరీంనగర్ గౌడ సంఘం డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ దూలం అంజయ్య, తాళ్లపల్లి సంపత్ గౌడ్, కొత్తపల్లి గౌడ సంఘం మండల ప్రెసిడెంట్ పురుషోత్తం, సుగుణాకర్ గౌడ్, ఆసీస్ గౌడ్, పురుషోత్తం, పంజాల విజయభాస్కర్, బుర్ర అనిల్ గౌడ్, మాచర్ల అంజయ్య, రాచకొండ రవీందర్ గౌడ్, బి. నరేష్ గౌడ్, బి. కనకయ్య గౌడ్, జక్కుల మల్లేశం గౌడ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి

### ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్



కరీంనగర్ బ్యూరో, (చిగురుమామిడి) జూన్ 12 (జనం సాక్షి) : చిగురుమామిడి మండలం లోని చిగురుమామిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం స్కూల్ పిల్లలకు ఉచిత దుస్తులు, పాఠ్యపుస్తకాలను స్థానిక ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్ లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రో.జయ శంకర్ బడిబాట పేరుతొ గత ప్రభుత్వాల కంటే ప్రస్తుత ప్రభుత్వం ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి నిధులను సమృద్ధిగా కేటాయించిందన్నారు. రాష్ట్రములో ఆదర్శ అమ్మ పాఠశాల పేరుతో అన్ని పాఠశాలల మౌలిక సదుపాయాలతో పాటు, శిదిలావస్థలో ఉన్న పాఠశాలలన్నింటిని పునరనిర్మాణం చేస్తుందన్నారు. పల్లెలలో తండాలలో ఏకోపాధ్యాయ పాఠశాలు మూతపడకుండా మెగా డియస్సీ ద్వారా టీచర్ల ఖాళీలను భర్తీ చేస్తుందన్నారు. పాఠశాలలలో మధ్యాన్న భోజనం పథకం, ఉచిత దుస్తుల పంపిణి, మౌలిక సదుపాయాలతో పాటు పాఠశాల నిర్వహణ భాద్యతను గ్రామ స్వశక్తి సంఘాలకు అప్పగించి, పనులు సత్వరమే అయ్యే లా చూస్తున్నారన్నారు. ప్రభుత్వం కూడా పాఠశాలల పునః ప్రారంబానికి ముందే పాఠ్య పుస్తకాలు, దుస్తులు పంపిణి చేస్తుందన్నారు. మౌలిక సదుపాయల పనులు, దుస్తుల తయారిలో చిగురుమామిడి మండలం జిల్లాలోనే ముందు స్థానములో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి బాస మధుసూదన్, తహసీల్దార్ ఇప్ప నరేందర్, విద్యాధికారి కొమ్మర శ్రీనివాస్ రెడ్డి, ఏపీఎం సంపత్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్లు గూడెం శిరీష, పోలోజు చైతన్య, పంచాయితీ కార్యదర్శి వెంకట రమణ, సీసీ సత్యనారాయణ ప్రధానోపాధ్యాలు పాల్గొన్నారు.

## మంథని ఎంపివో ఆరీఫ్ పై వేటు

### మహిళా కార్యదర్శులపై వేధింపులు..!

### విచారణలో వెలుగుచూసిన ఆర్థిక నేరాలు



మంథని, (జనంసాక్షి ) : పెద్దపల్లి జిల్లా మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయ మండల పంచాయతి అధికారి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేనుపై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ మంగళవారం వేటు వేశారు.ఆరీఫ్ ను విధుల నుండి తప్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కమిషనర్ పంచాయతీరాజ్ అండ్ రూరల్ ఎంప్లాయి మెంట్ హైదరాబాదు కార్యాలయానికి సరెండర్ చేశారు. ఏడాదికాలంగా మండలంలోని పంచాయతీ కార్య దర్శులు, క్రిందిస్థాయి ఉద్యోగులను ఎంపివో వేధిస్తున్నాడని ఆరోపిస్తూ ఉద్యోగులు ఇటీవల జిల్లా కలెక్టరు కార్యాలయం వద్ద నిరసన చేపట్టి కలెక్టరుకు ఫిర్యాదు చేశారు.దీంతో స్పందించిన కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ విచారణ అధికారిగా జడ్పీ సీఈవోను నియమించి నివేధిక సమర్పించవలసినది ఆదేశించారు.జడ్పీ సీఈఓ విచారణలో ఆరీఫ్ పై వచ్చిన ఆరోపణలు నిజమని తేలింది.మహిళా పంచాయతి కార్యదర్శుల పట్ల అనుచితంగా వ్యవహరించడం,వేధించడం,అక్రమ ఆర్థిక లావాదేవీలకు పాల్పడటం,విధులు సక్రమంగా నిర్వర్తించకపోవడం,ఆర్థిక దోపిడికి సహకరించాలంటూ ఉద్యోగులను భయాం దోళనల్కు గురిచేయడం, ఉద్యోగులను వ్యక్తిగత డ్రైవర్లుగా వాడుకోవడం,ఉద్యోగుల కుటుంబ సభ్యులను అవమానిచడం వంటి అనేక అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడ్డట్టు విచారణలో తేలడంతో ఎంపివో విధులకు ఆరీఫ్ అనర్హుడంటూ నివేధికలు కలెక్టరుకు సమర్పించారు.ఆరీఫ్ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ అతడిని విధుల నుండి తప్పించారు.

## ఎల్లమ్మ ,భీరన్న పట్నాల మహెూత్సవంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు



సుల్తానాబాద్,జూన్ 12(జనంసాక్షి) : ఎలిగేడు మండల కేంద్రం సుల్తానాబాద్ మండలం తొగర్రాయి గ్రామంలో ఎల్లమ్మ భీరన్న పట్నాల మహెూత్సవ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరైఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిలుక సతీష్, మిణుపాల ప్రకాష్ రావు, మహేందర్, గడ్డం అనిల్, మురళి, తంపర్తి వెంకటేశ్వఎర్ రార్, రంగు శ్రీనివాస్, బుర్ల సత్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

### బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్ డిమాండ్..



కరీంనగర్ బ్యూరో, జూన్ 12 (జనం సాక్షి) : ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని బీసీ సంఘాలు సమావేశం రాంనగర్ లోని పద్మావతి ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశ ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్ ప్రభాత్వాన్ని కోరారు. విద్యా సంవత్సరం పూర్తి అయిన ఫీజు రీయింబర్స్ మెంట్ అందలేదని అన్నారు. 2022 సంవత్సరం నుండి ఇప్పటి వరకు జిల్లా బీసీ సంక్షేమ శాఖ లోనే 114కోట్ల రూపాయల బకాయిలు పేరుకు పోయాయని తెలిపారు. దీనితో విద్యార్థులు కళాశాల యాజమాన్యాలు ఆందోళన పడుతున్నారని అన్నారు. కళాశాల యాజ మాన్యాలు ఫీజులు చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. గత మూడు సంవత్సరముల నుండి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయక పోవడం బాధారమైన విషయమని అన్నారు. తక్షణమే ఫీజు బకాయిలు విడుదల చేసి విద్యార్థులను , కళాశాల యాజమాన్యాలను ఆదుకోవాలని కోరారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయని పక్షంలో బీసీ సంక్షేమ , అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పెద్దయెత్తున కలెక్టర్ కార్యాలం ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్ర్యమంలో జిల్లా అధ్యక్షుడు నాగుల కనుకయ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్లు రాజు, ప్రధానకార్యదర్శి దొగ్గలి శ్రీధర్, బీసీ యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ మదాసు సంజీవ్, బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి, తాల్లపెల్లి మహేష్ గౌడ్, గోపతి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లయాష్ అంశంలో మంత్రి పొన్నం పై వస్తున్న ఆరోపణల కు సమాధానం చెప్పాలి

### ప్రజాసేవ మరిచి కమిషన్ల కోసం కొట్లాడుకుంటు పరస్పరం విమర్శలు చేసుకుంటున్న బిఆర్ఎస్, కాంగ్రెస్..

### ఫ్లయష్ కమిషన్ల దందాపై సమగ్ర విచారణ జరగాలి..

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి..



మంథని,(జనంసాక్షి ) : ఫ్లయస్ రవాణా అంశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పై వస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ... ఫ్లయస్ అంశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి , మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య కమిషన్ల కొట్లాట నడుస్తుందని ఆయన ఆరోపించారు. హుజురాబాద్ మీదుగా జరుగుతున్న ఫ్లయాస్ రవాణా విషయంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య కమిషన్ల మధ్య అవగాహన కుదరకపోవడంతోనే పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నారనే విమర్శలు బహిరంగానే వినిపిస్తున్నాయన్నారు. ఫ్లయష్ లో అక్రమ తరలింపులు ఏమైనా ఉన్నాయా ? నియమ నిబంధనల ప్రకారమే ఇతర ప్రాంతాలకు విక్రయిస్తున్నారో సమాధానం చెప్పాల్సిన అవసరం సంబంధిత అధికార యంత్రాంగంపై ఉందన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ అనుచరులు, కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు చూస్తుంటే కమిషన్ల కోసమే రాజకీయ డ్రామాలాడుతున్నట్టు స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. ఫ్లయస్ రవాణా విషయంలో ట్రాన్స్ పోర్ట్ అధికారుల పై వస్తున్న ఆరోపణలపై కూడా విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఫ్లయాష్ రవాణా అంశంలో కమిషన్ల దందాపై వాస్తవ విషయాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉందని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## శ్రీ మహాలక్ష్మి దేవాలయం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

మంథని,(జనంసాక్షి ) : పెద్దపల్లి జిల్లా ఎప్పటికి మన మంథనిలో ఉన్న శ్రీ మహాలక్ష్మి దేవాలయ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంథనిలోని శ్రీ మహాలక్ష్మి దేవాలయాన్ని సందర్శించారు. శ్రీ మహాలక్ష్మి దేవాలయానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ కు మంథని రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్ స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం మహాలక్ష్మి ఆలయం ఆసాంతం పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీ మహాలక్ష్మి ఆలయ ఈఓ కలెక్టర్ ను సత్కరించారు. శ్రీ మహాలక్ష్మి ఆలయం సమీపంలో గల రావుల చెరువు కట్ట సుందరీకరణ పనులు చేపట్టాలని, రావుల చెరువు కట్టపై గ్రీనరీ ఏర్పాటు చేయాలని, మినీ ట్యాంక్ బండ్ లాగా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని, లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పురావస్తు శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ శ్రీమహాలక్ష్మి దేవాలయం ఆడిటోరియం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని తహసిల్దార్ రాజయ్య, మహాలక్ష్మి ఆలయ ఈఓ, దేవాదాయ శాఖ అధికారులు, శ్రీ మహాలక్ష్మీ దేవాలయం పూజారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి పొన్నం ప్రభాకర్ పై పసలేని ఆరోపణలు

### బూడిద లారీలకు వే బిల్లులు ఉండవనే కనీస పరిజ్ఞానం కూడా కౌశిక్ రెడ్డికి లేదు:మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి..



జమ్మికుంట, జూన్ 12 (జనంసాక్షి): జమ్మికుంట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బూడిద లారీలకు వే బిల్లులు ఉండవనే కనీస పరిజ్ఞానం కూడా పాడి కౌశిక్ రెడ్డికి లేదన్నారు.కాంగ్రెస్ పార్టీలో కౌశిక్ రెడ్డికి రాజకీయ భిక్ష పెట్టిన వ్యక్తి మంత్రి పొన్నం ప్రభాకర్ పై అవినీతి ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి ఓట్లు తగ్గాయని అక్కస్సుతో మతిభ్రమించి కౌశిక్ రెడ్డి మాట్లాడుతున్నాడన్నారు.పార్లమెంటు ఎన్నికల ముందు కేసీఆర్, కేటీఆర్ లను తన ఇంటికి తీసుకువచ్చి 30 కోట్లు డబ్బులు తీసుకుని ఇంటిని రిపేర్ చేయించు కున్నాడన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ పై పసలేని ఆరోపణలు చేశాడనిఇల్లంతకుంట దేవాలయంలో తడి బట్టలతో కౌశిక్ రెడ్డి కుటుంబ సభ్యులతో వచ్చి నిరూపించాలనిలేనియెడల పార్టీకి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని అన్నారు.మోసగాళ్లకు మోసగాడు కేసీఆర్ అయితే కెసిఆర్ కు మోసగాడు కౌశిక్ రెడ్డి అన్నారు. 2018లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ కౌశిక్ రెడ్డికి రావడంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రముఖ పాత్ర పోషించాడన్నారు.కౌశిక్ రెడ్డి ని కెసిఆర్ ఎమ్మెల్సీగా ప్రతిపాదన చేస్తే గవర్నర్ కౌశిక్ రెడ్డి ప్రవర్తనతో రిజెక్ట్ చేశారన్నారు.గవర్నర్ తమిళ్ సై పై అవాకులు, చెవాకులు మాట్లాడిన కౌశిక్ రెడ్డికి జాతీయ మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసిందన్నారు.ఢిల్లీకి వెళ్లిన కౌశిక్ రెడ్డి జాతీయ మహిళా కమిషన్ కు క్షమాపణలు చెప్పి వచ్చాడన్నారు. 2023లో దళిత ఓట్లతో బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసి ఎమ్మెల్యేగా గెలిచావ్ అన్నారు.మానేరు వాగులో అక్రమంగా ఇసుక మైనింగ్ చేసి అధికారులకు తప్పుడు నివేదికలు ఇచ్చిన మీకు గ్రీన్ ట్రిబ్యునల్ చెంపపెట్టు లాగా 50 కోట్ల రూపాయల పెనాల్టీ కట్టాల్సిందిగా తీర్పు ఇచ్చిందన్నారు.మానేరు వాగులో అక్రమంగా ఇసుక దందా చేసిన ఎమ్మెల్యే ఇప్పుడు మట్టి దందా చేస్తున్నాడన్నారు.కౌశిక్ రెడ్డికి దమ్ముంటే నీతి నిజాయితీ ఉంటే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలన్నారు.కోర్టు నిన్ను ఎమ్మెల్యేగా భర్తరఫ్ చేయక ముందే నిజాయితీగా నీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి అని మీడియా సమావేశంలో ఈ సమావేశంలో వారితో పాటు జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి, కౌన్సిలర్ దిడి రాము, గడ్డం దీక్షిత్ ,మైస మహేందర్ చంద్రగిరి శ్రీనివాస్, కాగితం శ్రీనివాస్, బొమ్మ శ్రీనివాస్, సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మావాడు ఆడాలి.. టీమ్ఇండియా గెలవాలి

### నేత్రావల్కర్ కుటుంబం ఆసక్తికర వ్యాఖ్యలు

అది పేరుకే అమెరికా జట్టు.. ఆ టీమ్‌లో ఎక్కువగా ఆడేది భారత సంతతి ఆటగాళ్లే. మినీ టీమ్ఇండియాగా మారిన ఆ జట్టుతో రోహిత్ సేన తలపడుతోంది. ఈ నేపథ్యంలో పాక్‌పై అద్భుత బౌలింగ్‌తో 'సూపర్ ఓవర్' విక్టరీని యూఎస్ఏకు అందించిన ముంబయి కుర్రాడు సౌరభ్ నేత్రావల్కర్‌పైనే అందరి దృష్టి నెలకొంది. రోహిత్ సేనపై ఎలాంటి ప్రదర్శన చేస్తాడా అని అందరూ ఎదురుచూస్తున్నారు. మరోవైపు నేత్రావల్కర్ ప్రదర్శనపై అతడి కుటుంబం సంతోషం వ్యక్తంచేస్తోంది. అతడి ఆటతీరును మెచ్చుకుంటూ ఎన్నో ఫోన్‌కాల్స్ వస్తున్నట్లు తెలిపింది. మీడియా కూడా తమను సంప్రదిస్తున్నట్లు చెప్పింది. నేడు భారత్‌తో అమెరికా తలపడుతున్న నేపథ్యంలో ఏ జట్టుకు మద్దతివ్వాలన్న విషయంపై ఆ కుటుంబం సందిగ్ధంలో పడింది. దీనిపై అతడి సోదరి నిధి మాట్లాడుతూ.. నేత్రావల్కర్ గొప్పగా ఆడాలని.. టీమ్ఇండియా గెలవాలని కోరుకున్నారు. మేం భారత జట్టునే సపోర్ట్ చేస్తాం. ఈ ప్రపంచకప్‌ను టీమ్ఇండియా గెలవాలని కోరుకుంటున్నాం. వారికి మంచి అవకాశాలు ఉన్నాయి. వన్డే ప్రపంచకప్ సమయంలో కూడా మేం ఆశించింది ఇదే. మేం ఇక్కడే పుట్టాం.. ఇక్కడే పెరిగాం. భారత క్రికెట్ జట్టును ప్రేమిస్తాం. ఈ ఒక్క మ్యాచే కాదు.. కప్ గెలవాలని ఆశిస్తున్నాం. అయితే.. నేత్రావల్కర్ కూడా అద్భుత ప్రదర్శన చేయాలని కోరుకుంటున్నాం. నిజంగా మేం ఈ మ్యాచ్ విషయంలో డైలమాలో ఉన్నాం" అని నిధి ఓ జాతీయ మీడియాతో మాట్లాడుతూ తెలిపారు.



# తాగు నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

**వనపర్తి బ్యూరో జూన్ 12 (జనం సాక్షి)**

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో తాగు నీరు కలుషితం కాకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో మిషన్ భగీరథ అధికారులు, ఏఈలతో సమీక్ష నిర్వహించారు. వర్షపు నీరు వల్ల మిషన్ భగీరథ పైప్ లైన్లు దెబ్బతిని తాగు నీరు కలుషితం అయ్యే ప్రమాదం ఉంటుందని అలాంటి వాటిని ముందే గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు ఓవర్ హెడ్ ట్యాంకులు శుభ్రం చేస్తూ శుభ్రమైన నీటిని సరఫరా చేయాలని సూచించారు. అవసరమైన మోతాదులో క్లోరినైజేషన్ చేయడం ఎప్పటికపుడు పైప్ లైన్‌లు చెక్ చేస్తూ ఉండటం జరగాలని ఆదేశించారు. మిషన్ భగీరథ ఎస్ఈ జగన్మోహన్, ఈఈ మేఘా రెడ్డి, ఎఈలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కాంట్రాక్టర్ పివి చారి

**ఖమ్మం జూన్ 12 (జనం సాక్షి)**

భువనగిరి పార్లమెంట్ సభ్యుడిగా భారీ మెజారిటీతో విజయం సాధించిన యంగ్ డైనమిక్ లీడర్ చామల కిరణ్ కుమార్ రెడ్డిని వారి నివాసంలో ప్రముఖ కాంట్రాక్టర్ పివి చారి మర్యాదపూర్వక ంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004 నుండి 2009 వరకు గతంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసిన ప్రముఖ కాంట్రాక్టర్ పి.వి చారి భువనగిరి ఎంపీ చామల్ కిరణ్ కుమా ర్ రెడ్డితో పనిచేసిన సమయంలో గత అనుభవాలను పంచు కున్నారు. 2007 నుండి 2009 వరకు అఖిలభారత యువ జన కాంగ్రెస్ జాతీ య కార్యదర్శిగా ,ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన చామల కిరణ్ కుమార్ రెడ్డి 18వ లోక్ సభ భువనగిరి పార్లమెంటు నుండి భారీ మెజార్టీతో గెలుపొందినందుకు పివి.చారి హర్షం వ్యక్తం చేశారు.



# చెత్త ఫాంతో చిరాకు తెప్పిస్తోన్న టీమిండియా సీనియర్



టీ20 ప్రపంచ కప్ 2024లో భారత జట్టు ప్రదర్శన ఇప్పటివరకు చాలా బాగుంది. భారత జట్టు ఆడిన రెండు మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. భారత్ ఇప్పటి వరకు ఐర్లాండ్, పాకిస్థాన్‌లను ఓడించి సూపర్-8లోకి ప్రవేశించడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. ఓవరాల్‌గా టీమిండియా ఆటతీరు బాగానే ఉంది. కానీ, కొంత మంది ఆటగాళ్లు మాత్రం తీవ్రంగా నిరాశపరిచారు. భారత దిగ్గజ ఆల్ రౌండర్ ఆటగాడు రవీంద్ర జడేజా ప్రదర్శన చాలా పేలవంగా తయారై, జట్టును ఇబ్బంది పెడుతోంది. ఇప్పటి వరకు జరిగిన రెండు మ్యాచ్‌ల్లోనూ రవీంద్ర జడేజా ప్రత్యేకంగా రాణించలేకపోయాడు. ఓవరాల్‌గా రెండు మ్యాచ్‌ల్లో మూడు ఓవర్లు బౌలింగ్ చేసినా ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. కాగా, పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో బ్యాటింగ్‌లోనూ విఫలమయ్యాడు. వచ్చిన వెంటనే తొలి బంతికే జడేజా ఔటయ్యాడు. భారత ప్లేయింగ్ 11లో రవీంద్ర జడేజా స్థానంలో వచ్చేందుకు ముగ్గురు ఆటగాళ్లు పోటీ.. వారెవరో ఇప్పుడు చూద్దాం..

**యుజ్వేంద్ర చాహల్**

టీ20ల్లో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా యుజ్వేంద్ర చాహల్ నిలిచాడు. ఐపిఎల్ 2024లో బాగానే ఆకట్టుకున్నాడు. ఈ కారణంగా అతను 2024 టీ20 ప్రపంచ కప్ కోసం భారత జట్టులో ఎంపికయ్యాడు. అయితే, తొలి రెండు మ్యాచ్‌ల్లో యుజ్వేంద్ర చాహల్‌కు ఆడే అవకాశం రాలేదు. ఇటువంటి పరిస్థితిలో, రవీంద్ర జడేజా ఫ్లాప్ ప్రదర్శన తర్వాత, చాహల్ ఆడవచ్చు. అతను వికెట్ టేకింగ్ బౌలర్, మ్యాచ్‌ను తనంతట తానుగా మార్చగలడు.

**కుల్దీప్ యాదవ్**

రవీంద్ర జడేజా స్థానంలో కుల్దీప్ యాదవ్ కూడా గొప్ప ఎంపిక. భారత జట్టు మొదటి రెండు మ్యాచ్‌లలో ఇద్దరు స్పిన్ ఆల్ రౌండర్‌లను రంగంలోకి దించింది. అయితే జడేజా ఫ్లాప్ అయినందున, ఒక స్పిన్ ఆల్ రౌండర్‌ను కుల్దీప్ యాదవ్‌కు తగ్గించవచ్చు. వికెట్లు తీయడంలో కుల్దీప్ యాదవ్‌కు పేరుంది. ప్రస్తుతం అతను ఫామ్‌లో ఉన్నాడు. అందుకే జడేజా స్థానంలోకి అతను సరైన ఎంపిక కావచ్చు.

**సంజు శాంసన్**

ఒకవేళ టీమ్ ఇండియా అదనపు బ్యాట్స్‌మెన్‌ను ఆడాలనుకుంటే, రవీంద్ర జడేజా స్థానంలో సంజూ శాంసన్‌కు అవకాశం ఇవ్వవచ్చు. శాంసన్ ఇటీవల ఐపిఎల్ 2024లో చాలా బాగా బ్యాటింగ్ చేశాడు. 500 కంటే ఎక్కువ పరుగులు చేశాడు. సంజూ శాంసన్ ఫామ్‌ని చూస్తే అతడికి అవకాశం ఇవ్వడం కరెక్ట్‌గా ఉంటుంది. ఎందుకంటే ఇలాంటి పిచ్‌లపై టెక్నికల్‌గా చాలా మంచి బ్యాట్స్‌మెన్ అవసరం ఉంది.

# టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్ బోణీ



పనికూన కెనడాతో జరిగిన గ్రూప్-ఏ మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో పాకిస్తాన్ గెలిచింది. కెనడా నిర్ధేశించిన 107 పరుగుల లక్ష్యాన్ని పాక్ 17.2 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కెప్టెన్ బాబర్ అజామ్ (33బీ 33 బంతుల్లో 1ఐ4, 1ఐ6) కూడా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. గ్రూప్-ఏలో భాగంగా ఆడిన మూడు మ్యాచ్‌లలో పాకిస్తాన్ రెండు ఓడి.. ఒకటి గెలిచింది. మిగిలిన మ్యాచ్‌లో గెలిచినా.. పాక్ సూపర్-8 చేరుకునే అవకాశాలు తక్కువ. గ్రూప్-ఏ భారత్, అమెరికా అగ్రస్థానాల్లో ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో టాస్ నెగ్గిన పాకిస్థాన్ ఫీల్డింగ్ ఎంచుకోగా.. మొదట బ్యాటింగ్ చేసిన కెనడా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 106 పరుగులు చేసింది. ఓపెనర్ అరోన్ జాన్సన్ (52బీ 44 బంతుల్లో 4ఐ4, 4ఐ6) ఒంటరి పోరాటం చేశాడు. 39 బంతుల్లో అర్ధ సెంచరీ చేసిన జాన్సన్.. 14వ ఓవర్లో జట్టు స్కోరు 73 పరుగుల వద్ద ఆరో వికెట్‌గా నిష్క్రమించాడు. 73 పరుగులలో ఆరోన్ ఒక్కడి స్కోరే 52 పరుగులు కావడం విశేషం. నవ్‌నీత్ (4), పర్గత్ (2), నికోలస్ (1), మొవ్వ శ్రేయస్ (2), రవీందర్‌పాల్ (0) నిరాశపరిచారు. సాద్ బిన్ జాఫర్ (10), కలీమ్ (13 నాటౌట్) డబుల్ డిజిట్ స్కోరు చేశారు. పాక్ బౌలర్లలో హారిస్ రవూఫ్, మొహమ్మద్ ఆమిర్ చెరో 2 వికెట్లు తీశారు. ఛేదనలో పాక్ ఓపెనర్ సయిమ్ అయూబ్ (6) విఫలమయ్యాడు. ఇన్నింగ్స్‌ను నడిపించే బాధ్యతను మహ్మద్ రిజ్వాన్ (53 నాటౌట్‌బీ 53 బంతుల్లో 2ఐ4, 1ఐ6) తీస్కున్నాడు. బాబర్ అజామ్ అండతో జట్టును స్కోరును ముందుకు తీసుకెళ్లాడు. ఈ ఇద్దరు కలిసి రెండో వికెట్‌కు 63 పరుగులు జోడించాడు. దూకుడుగా ఆడిన రిజ్వాన్ మిగతా పని పూర్తి చేశాడు. దాంతో 15 బంతులు మిగిలుండగానే పాక్ విజయం సాధించింది.

# పవర్‌ప్లేలోనే పవర్ చూపించిన ఆసీస్

### సూపర్ విక్టరీతో సూపర్-8కి అర్హత



టీ20 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా చరిత్ర సృష్టించింది. మెగా టోర్నీలో అత్యంత భారీ విజయాన్ని సాధించిన రెండో జట్టుగా నిలిచింది. టీ20 ప్రపంచకప్ 2024 గ్రూప్-బీలో భాగంగా ఆంటిగ్వా వేదికగా బుధవారం నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో భారీ విజయం సాధించడంతో ఆసీస్ ఖాతాలో ఈ రికార్డు చేరింది. నమీబియా నిర్దేశించిన 73 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఒక వికెట్ కోల్పోయి 5.4 ఓవర్లలోనే ఛేదించింది. 86 బంతులు మిగిలుండగానే ఆస్ట్రేలియా లక్ష్యాన్ని సాధించింది. టీ20 ప్రపంచకప్‌లో బంతుల పరంగా అత్యంత భారీ విజయాన్ని సాధించిన జట్టుగా శ్రీలంక ఉంది. టీ20 ప్రపంచకప్ 2014లో నెదర్లాండ్స్‌పై లంక 90 బంతులు మిగిలుండగానే విజయం సాధించింది. ఈ జాబితాలో ఆస్ట్రేలియా మూడో స్థానంలో ఉంది. 2021 ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్‌పై 82 బంతులు ఉండగానే గెలిచింది. భారత్ (81 బంతులు, స్కాట్లాండ్‌పై-2021), శ్రీలంక (77 బంతులు, నెదర్లాండ్స్‌పై 2021) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన నమీబియా 17 ఓవర్లలో 72 పరుగులకు ఆలౌట్ అయింది. గెర్హార్డ్ ఎరాస్మస్ (36బీ 43 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్సర్) ఒంటరి పోరాటం చేశాడు. మైఖేల్ వాన్ లింగేన్ (10) తప్ప మిగతా నమీబియా బ్యాటర్లు ఎవరూ రెండంకెల స్కోర్ చేయలేదు. ఆసీస్ స్పిన్నర్ ఆడమ్ జంపా నాలుగు వికెట్స్ పడగొట్టాడు. స్వల్ప లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 5.4 ఓవర్లలోనే ఛేదించింది. ట్రావిస్ హెడ్ (34 నాటౌట్‌బీ 17 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లు), డేవిడ్ వార్నర్ (20బీ 8 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్సర్) రాణించారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



### డీసీఈబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి

**కొండపాక,జూన్ 12(జనం సాక్షి):**

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని డిసీసీబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కొండపాక మండల కేంద్రంలో బాలికల ఉన్నత పాఠశాలలో నూతన విద్యా సంవత్సర ప్రారంభం, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో భాగంగా పాఠశాల ప్రారంభం నాటికే పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, బట్టలను అందివ్వడం జరిగిందని అన్నారు. పాఠశాల ప్రారంభం రోజునే ఇలాంటి సౌకర్యాలు అందించి విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపి,నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ ఒక్క పాఠశాలను మూసి వేయకూడదని ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం చాలా గొప్ప విషయమని చెప్పారు. మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుంది అని ప్రతి విద్యార్థి నిరంతరం శ్రమ పడితేనే భవిష్యత్తులో ఉన్నతమైనటువంటి స్థానానికి చేరుకోగలరని అన్నారు. తమ పాఠశాల సాధించిన ఫలితాలకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం జరిగిందన్నారు. గత విద్యా సంవత్సరం బాలికల ఉన్నత పాఠశాల మండల స్థాయిలోనే అత్యుత్తమ ఫలితాలను సాధించిందని టాప్ టెన్ ర్యాంకులలో 7 ర్యాంకులు తమ పాఠశాలవేనని, విద్యార్థులు తమ పిల్లలను బాలికల ఉన్నత పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు, బట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంచాల అనసూయ, పాఠశాల ఉపాధ్యాయులు రఘు వర్ధన్ రెడ్డి, హారతి, రామస్వామి, శ్రీనివాస్, కనకయ్య, బాల మల్లయ్య, సత్యలక్ష్మి, గ్రామ కార్యదర్శి లక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలోనే దేశభవిష్యత్తు

### శ్రీరంగాపూర్ జడ్పిటిసి, వనపర్తి డిసిసిబి అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్

**శ్రీరంగాపూర్ జూన్ 12 (జనం సాక్షి)**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా శ్రీ రంగాపురం మండల పరిధిలోని నాగసానిపల్లి కంబాలాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డి మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో అమ్మ ఆదర్శ పాఠశాలలను పునఃప్రారంభం చేసి విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలను శ్రీ రంగాపురం జెడ్పీటీసీ మరియు డీసీసీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ పంపిణీ చేశారు. మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మొట్ట మొదటి సారిగా ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజే పిల్లలకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేసిన చరిత్ర ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తీర్ణత సాధించిన ప్రతి ఒక్క విద్యార్థికి ప్రభుత్వం అండగా ఉంటుంది అని మన అందరి ప్రియతమ ముఖ్యమంత్రి తెలియజేశారు అని తెలిపారు. విద్య వైద్యం అనే ముఖ్య ఆలోచనతో కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి మరియు మంత్రివర్గం తపనతో పని చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ మురళీ గౌడ్, ఎంపీఓ రాజు, శ్రీరంగాపురం మండల అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు యాదవ్, ఎంపీటీసీ ఎల్ల స్వామి యాదవ్, మాజీ సర్పంచ్ గొల్లవాల ఆంజనేయులు, ఎద్దుల రాజ వర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బక్కయ్య, సోప్పరి రమేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మండల ఉత్తమ కాంగ్రెస్ పార్టీ పార్టీ అధ్యక్షుడు ఈశ్వరయ్య, మండల్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ భీమయ్య, విలేజ్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, రాజేందర్, కురుమయ్య. దేవేందర్, ఈశ్వరయ్య అండ్ విష్ణు, ఎం శ్రీనివాసులు, ఉప సర్పంచ్ రాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక క్వారీలపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి

### గిరిజనాభ్యుదయ సంఘం

**మంగపేట జూన్ 12(జనం సాక్షి)**

మండలంలోని గంపోనిగూడెం, చుంచుపల్లి,మల్లూరు, రాజుపేట గ్రామలలోని ఇసుక క్వారీలపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షుడు ముద్దబోయిన రవి డిమాండ్ చేశాడు.బుధవారం మండల కేంద్రంలో రవి స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలోని నిబంధనలను తుంగలో తొక్కిన ఇసుక గ్యాంగ్ దళారులు కూలీలకు ట్రాక్టర్లకు మంగళంపాడి భారీ జెసిబి మిషన్లతో టిప్పర్లతో ఇసుకను అనుమతులకు మించి తరలిస్తూ గోదావరిని దోపిడీ చేస్తున్నారని అన్నారు.పట్టా భూములు,గిరిజన సొసైటీల పేరుతో సాగిస్తున్న ఇసుక దోపిడీని ప్రభుత్వ అధికారులు అరికట్టకుండా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఏజెన్సీలో జరుగుతున్న ఇసుక దోపిడీకి ప్రభుత్వమే పూర్తి భాధ్యత వహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి మండలంలో జరుగుతున్న ఇసుక దందా పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో తమ సంగం ఆధ్వర్యంలో ఉన్నత న్యాయస్థానమైన హైకోర్టులో క్వారీలపై ఇసుక దోపిడి కారకులందరిపై కేసులు నమోదు చేపిస్తామని రవి హెచ్చరించాడు.ఈ కార్యక్రమంలో జాతీయ గిరిజనాభ్యుదయ సంఘం మండల నాయకులు తాడి నాగరాజు,తోలెం సుధాకర్, ఆక తిరుమలరావు,పిట్టల సారయ్య తదితరులు పాల్గొన్నారు.



# పట్టాలివ్వాలని లబ్దిదారుల ఆందోళన

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనం సాక్షి):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో డబుల్ బెడ్ రూం లబ్దిదారులు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఆందోళనకు దిగారు. జిల్లాలో లబ్దిదారులకు గత ఏడాది డబుల్ బెడ్ రూములు కేటాయించారు. పట్టాలు మాత్రం ఇవ్వలేదు. అయితే అప్పటినుండి పలుమార్లు కలెక్టర్‌కు, ఎమ్మెల్యేకు చెప్పినా పట్టించుకోవడం లేదని, పట్టాలు ఇవ్వడం లేదని బాధిత లబ్దిదారులు ఆందోళన వ్యక్తం చేశారు. తమకు పట్టాలు అందించి న్యాయం చేయాలని లబ్దిదారులు డిమాండ్ చేశారు.

# బిల్లులు రాకపోవడంతో పాఠశాలకు తాళం వేసిన కాంట్రాక్టర్!

**డోర్నకల్, జూన్ 12, (జనం సాక్షి)**

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం పేరుమండ్ల సంకీస గ్రామంలో బుధవారం ప్రైమరీ స్కూల్‌కు కాంట్రాక్టర్ తాళం వేసారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో పాఠశాల నిర్మాణం కోసం సుమారు 60,లక్షలు పెట్టుబడి పెట్టి వంట గది, నూతన భవనం, బాత్ రూమ్ నిర్మాణానికి పెట్టినా డబ్బులు రాకపోవడంతో సదురు కాంట్రాక్టర్ స్కూల్ గేట్‌కు తాళం వేసిన సంఘటనా చోటు చేసుకుంది. పాఠశాల మొదలైన తొలి రోజుకే ఇలా జరగడంపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో ఎదురు చూడాలి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించాలి

### బడిబాట కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహా

**రాయికోడు జూన్ 12 (జనం సాక్షి,)**

విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలలోనే మంచి విద్యాబోధన ఉంటుందని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు. బుధవారం మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జెడ్పి చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, డిఇఓ వెంకటేశ్వర్లతో కలిసి ఆయన సరస్వతి అమ్మవారి చిత్రపటానికి మరియు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపాటలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం డిఇఓ వెంకటేశ్వర్ల అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలే మిన్న అని విద్యార్తులందరిని కూడా ప్రభుత్వ పాఠశాలలలోనే చేర్పించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన కోరారు. ఒకప్పుడు పేదవాడి చదువుకు చాలా ఇబ్బందిగా ఉండేదని ప్రస్తుతం కాలంలో అలాంటి సమస్య ఏం లేకుండా ప్రతి ఒక్కరి చదువుకునే విధంగా మంచి విద్య బోధన,పాఠ్యపుస్తకాలు, విద్యార్థుల దుస్తులు, ఉచిత భోజనం తోపాటు తదితర మెరుగైన సౌకర్యాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ జ్యోతి,జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్,ఎంపీపీ అధ్యక్షులు మోగులప్పా, ఉపాధ్యక్షురాలు మమత అశోక్, జడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాయవాది జి అంజయ్య, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సిద్దన్న పాటిల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నరసింహులు, మాజీ అధ్యక్షులు బసవరాజ్ పాటిల్, తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్, తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో షరీఫ్, ఎంఈఓ శ్రీనివాస్, ఏపీవో రమేష్, ఏపిఎం నర్సింలు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యేసయ్య, నాయకులు సుభాష్ పాటిల్, సుల్తాన్, ఎంపీటీసీ కృష్ణ నాయకులు మహంకాళి, పిఎసిఎస్ చైర్మన్ నాగిశెట్టి, హనుమాన్ గౌడ్, జి విటల్, చరణ్, సతీష్ కులకర్ణి, డాక్టర్ వెంకటేశం, రామకృష్ణ,శాంత కుమార్, ప్రవీణ్ కుమార్, వీరేందర్ పాటిల్, మాజీ ఎంపిటిసిలు ఎన్ నాగమయ్య, జి విట్టల్, నాయకులు ఎం శివకుమార్, ఆర్ రాజుకుమార్, రఫిక్, నాగభూషణం, ఏ నరేష్, బస్లింగప్ప, మారుతి రావు, తులసిదాస్ లతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
13 జూన్ 2024

# కరెంటు మంచిగా వస్తుందా?

- ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం ఎలా ఉంది?
- మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించే ఆలోచన చేస్తున్నాము
- రాష్ట్రంలో 92 శాతం ఉన్న బలహీనవర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందటమే మా ప్రభుత్వ లక్ష్యం
- మహిళల ఉచిత ప్రయాణం బి ఆర్ ఎస్ నాయకులకు ఇష్టం లేనట్టుంది
- 6 గ్యారంటీల్లో ఐదు అమలు చేశాం, బీ ఆర్ఎస్ నేతలు కళ్ళు లేని కబోదుల్లా మాట్లాడుతున్నారు
- మా ప్రభుత్వంలో ఉద్యోగులకు ప్రతినెల మొదటి తేదీ వేతనాలు
- బస్సులో ప్రయాణించి మహిళలతో ముచ్చటించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు





**ఖమ్మం, జూన్ 12 (జనంసాక్షి) :** కరెంటు మంచిగా వస్తుందా? ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ఎలా ఉంది? ఎన్నిసార్లు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు? అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు బుధవారం సాయంత్రం ఖమ్మం పాత బస్టాండ్ నుంచి బోనకల్లు మండలం జగన్నాధపురం వరకు సామాన్యుడిలా ప్రయాణం చేస్తూ స్థానికులను పలు అంశాలపై ఆరా తీశారు. సామాన్యుడిలా టికెట్ కొనుక్కొని పల్లె వెలుగు బస్సులో డిప్యూటీ సీఎం ప్రయాణించడం అందరినీ దృష్టిని ఆకర్షించింది.

నాగులవంచ గ్రామానికి చెందిన జానమ్మ, అనంతమ్మలతో డిప్యూటీ సీఎం ముచ్చటించారు. డిప్యూటీ సీఎం ప్రశ్నలకు వారు ఇరువురు స్పందిస్తూ 'బడి, గుడి,, పేరంటాలకు ఉచితంగా బస్సులో వెళ్లడం మూలంగా డబ్బులు మిగులుతున్నాయి, ఆర్థికంగా కొంత వెసులుబాటు కలుగుతోంది' అని వారు సంతోషంగా సమాధానం ఇచ్చారు. ఈ క్రమంలో ఉచితంగా ప్రయాణం చేసే మహిళలకు జారీ చేస్తున్న జీరో టికెట్ల విధానం గురించి కండక్టర్ శైలజను డిప్యూటీ సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికంగా మీడియాతో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పలు అంశాలు వెల్లడించారు. ఫ్రీ బస్సులు వాడుకుంటున్న మహిళలు చాలా సంతోషంగా ఉన్నారు అని భట్టి విక్రమార్క తెలిపారు. మహిళలకు రాష్ట్రంలో ఉచిత ప్రయాణం అమలు చేయడం వల్ల ఆర్టీసీ బలోపేతం అవుతున్నది, కొత్తగా 300 పైగా బస్సులు కొనుగోలు చేశారు. అంతేకాకుండా ఆర్టీసీ విస్తరణకు దోహదపడుతున్నది భట్టి విక్రమార్క అన్నారు. సీతారామ ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో ప్రయాణికుల సంఖ్య బస్సుల్లో పెరిగినందున కొత్త బస్సులు కావలసిన అవసరం ఏర్పడుతున్నది డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వివరించారు. స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు రుణాలు ఇప్పించి వారితో బస్సులు కొనుగోలు చేయించి వాటిని ఆర్టీసీలో పెట్టాలన్న ఆలోచన చేస్తున్నామని తెలిపారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో 92 శాతం ఉన్న బలహీన వర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా మా ప్రభుత్వ పనితీరు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం పాత బస్టాండ్ లో పాతర్లపాడు గ్రామానికి వెళ్లే బస్సును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు.

ఎన్నికల్లో ఇచ్చిన 6 హామీల మేరకు అధికారంలోకి వచ్చి అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన గంటలోపే ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని మహిళలకు ప్రారంభించాము అన్నారు . ప్రతినెల రూ.300 కోట్లకు పైగా మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్న డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసీకి చెల్లించడం వల్ల ఆ సంస్థ బలోపేతం అవుతున్నది అన్నారు. కొత్త బస్సుల కొనుగోలు ఆర్టీసీ విస్తరణకు ఉచిత బస్సు పథకం ఎంతగానో దోహదపడుతున్నది గత ప్రభుత్వంలో ఆర్టీసీ ఉంటుందా? మూసివేస్తారా? అమ్మి వేస్తారా? ప్రతినెల జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా ఉండేది కాదు. ఆర్టీసీ అమ్మేస్తారన్న వార్తలు కూడా వచ్చాయి అలాంటి దుస్థితిలో ఉన్న ఆర్టీసీని ఉచిత ఆర్టీసీ పథకం ద్వారా ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వంలో ఆర్థికంగా బలోపేతం చేశాము అని తెలిపారు. ఆర్టీసీ ఉన్న అప్పులపై వడ్డీ రేట్లు తగ్గించడానికి ఆలోచన చేస్తున్నాము బీఆర్ఎస్ నాయకులకు మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయడం ఇష్టం లేనట్టుగా ఉంది అందుకే ఉచిత ఆర్టీసీ బస్సు పథకం నడవదంటూ వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శలు చేశారు. ఈ రూట్లల్లో బస్సుల అవసరం ఉన్నాయా కూడా సర్వే చేయిస్తున్నాము. గత పాలకులు ఏడు లక్షల కోట్ల పైగా అప్పులు చేసి రాష్ట్ర ప్రజలపై భారం మోపారు ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ సంపద సృష్టించి ఆ సంపదను ప్రజలకు పంచడానికి మా ప్రభుత్వం అడుగులు వేస్తున్నది అని తెలిపారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు ప్రతి నెల 15 తర్వాతనే వేతనాలు ఇచ్చేది మేము అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే ఉద్యోగులకు ఒకటో తారీఖున వేతనాలు ఇస్తున్నాము. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలో ఐదు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేస్తున్న వాటి ద్వారా కోట్ల మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారు, ఇది బిఆర్ఎస్ నాయకుల కంటికి కనబడటం లేనట్టుంది కళ్ళు లేని కబోదులుగా మాట్లాడటం విడ్డూరంగా ఉన్నది అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, జిల్లా కలెక్టర్ గౌతమ్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ టిక్కెట్ ధరల్లో స్వల్ప పెరుగుదల

- రూ.3 చొప్పన పెరిగిన టోల్ యూజర్ చార్జీ



**హైదరాబాద్, జూన్ 12 (జనంసాక్షి) :** ఆర్టీసీ టికెట్ చార్జీల్లో టోల్ గేట్ రుసుములు (యూజర్ చార్జీలు) పెరిగాయి. టోల్ ప్లాజాలున్న మార్గాల్లో ప్రయాణించే ఆర్టీసీ బస్సుల టికెట్ ధరలు రూ.3 చొప్పున పెరిగాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం టోల్ రుసుములను సవరించిన విషయం తెలిసిందే. జాతీయ రహదారులపై అన్ని టోల్‌గేట్లలో ఈ రుసుములు స్వల్పంగా పెరిగాయి. ఆర్టీసీ బస్సులు కూడా టోల్ రుసుములు చెల్లించాల్సి ఉంటున్నందున, టికెట్ ధరల్లో ఆ రుసుం కూడా జత చేస్తున్నారు. ఇప్పుడు టోల్ గేట్ చార్జీలు పెరగడంతో ఆర్టీసీ కూడా ఆ భారాన్ని ప్రయాణికులపైనే మోపింది. టికెట్ చార్జీల్లో కలిసి ఉన్న టోల్ రుసుములను రూ.3 చొప్పున పెంచింది.

ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో రూ.10గా ఉన్న టోల్ రుసుమును రూ.13కు, డీలక్స్, సూపర్ లగ్జరీ, రాజధాని, గరుడ, వజ్ర బస్సుల్లో ఉన్న రూ.13ను 16కు, గరుడ ప్లస్ బస్సుల్లో రూ.14 నుంచి రూ.17కు, నాన్ ఏసీ స్లీపర్, హైబ్రీడ్ స్లీపర్ బస్సుల్లో రూ.15 నుంచి రూ.18కి, ఏసీ స్లీపర్ బస్సుల్లో రూ.20 నుంచి రూ.23కు పెంచారు.

# ఆ భూమి మల్లారెడ్డిది కాదు

- సుచిత్ర సర్వేనంబర్ 82లో భూమిపై నివేదిక
- మేడ్చెల్ కోర్టుకు సమర్పించిన రెవెన్యూ అధికారులు

**హైదరాబాద్, జూన్12 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లా రెడ్డికి భారీ షాక్ తగిలింది. సుచిత్ర పరిధిలోని సర్వే నెంబర్ 82లో ఉన్న 33 గుంటల స్థలం మల్లారెడ్డి కాదని రెవిన్యూ అధికారులు తేల్చారు. ఈ మేరకు మేడ్చల్ కోర్టుకు నివేదిక అందజేశారు. సైబరాబాద్ పోలీసులకు సర్వే రిపోర్ట్ పంపించారు. కానీ మల్లారెడ్డి మాత్రం దశాబ్ద కాలంగా అది తన భూమి అంటున్నారు. సర్వే నెంబర్ 82లో ఉన్న ల్యాండ్ పై 15 బాధితులు అభ్యంతరం తెలిపేసరికి తతంగం మొత్తం బయటకొచ్చింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే హైదరాబాద్ లోని సుచిత్ర ఏరియాలో రూ.వందల కోట్లు విలువ చేసే 2 .10 ఎకరాల భూమిపై వివాదం నడుస్తుండగా, అది మొత్తం తనదేనంటూ మల్లారెడ్డి మే 18న అక్కడ హంగామా చేశారు. తన అల్లుడు రాజశేఖర్ రెడ్డి, అనుచరులతో కలిసి వెళ్లి వివాదాస్పద స్థలంలో ఉన్న ఫెన్సింగ్ ను తొలగించారు. అప్పటికే అక్కడ మరో వర్గం ఉండడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. . పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డితో పాటు మరో వర్గానికి చెందినోళ్లను అదుపులోకి తీసుకున్నారు. కేసులు నమోదు చేశారు. రంగంలోకి రెవెన్యూ శాఖ దిగి విచారణ చేపట్టింది. రెవెన్యూ శాఖ చేసిన దర్యాప్తులో 33 గుంటల భూమి తనదికాదని తేలింది. దీంతో ల్యాండ్ పై ఉన్న మరో వర్గం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మల్లారెడ్డిపై చర్య తీసకోవాలని కోరుతున్నారు.

# సార్..ఎక్స్ టెన్షన్ ప్లీజ్!

- హౌసింగ్ లో రిటైర్ అయిన సీఈ, ఎస్ ఈ ప్రయత్నాలు
- గత నెలలో రిటైర్ అయిన ఇద్దరు ఉన్నతాధికారులు
- ఇద్దరు మంత్రులతో లాబీయింగ్
- తీవ్రంగా వ్యతిరేకిస్తున్న అధికారులు, ఉద్యోగులు
- గత సర్కారులా పొడిగింపు ఇవొద్దని వినతులు
- ఇతర అధికారులకు ప్రమోషన్లు ఆగిపోతాయనని అంటున్న ఆఫీసర్లు



**హైదరాబాద్, జూన్ 12 (జనంసాక్షి) :** హౌసింగ్ డిపార్ట్ మెంట్ లో గత నెలలో రిటైర్ అయిన చీఫ్ ఇంజనీర్, సూపరెండెంట్ ఇంజనీర్లు ఇద్దరు ఎక్స్ టెన్షన్ ఇవ్వాలని సర్కారు ను కోరుతున్నారు. ఇందుకు ఇద్దరు కీలక మంత్రుల ద్వారా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నిర్ణయాన్ని హౌసింగ్ లో ఉన్న ఇతర అధికారులు, ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. గత ప్రభుత్వం ఇచ్చినట్లుగా ఈ ప్రభుత్వం రిటైర్ అయిన అధికారులను మళ్లీ తీసుకోవద్దని కోరుతున్నారు. దీంతో సర్వీస్ లో ఉన్న అధికారులకు ప్రమోషన్లు ఆగిపోతాయని గుర్తు చేస్తున్నారు. 14 ఏళ్ల పాటు సీఈగా పనిచేసి రిటైర్ అయిన అధికారి ఓ కీలక మంత్రి ద్వారా ఎక్స్ టెన్షన్ అడుగుతున్నారు. తనతో పాటు తనతో రిటైర్ అయిన మరో ఎస్ ఈ అధికారికి కూడా ఎక్స్ టెన్షన్ ఇవ్వాలని కోరుతున్నారు. ఈ నియామకాలపై ఆర్ అండ్ బీ నుంచి ఫైల్ సీఎం దగ్గరకు చేరినట్లు సెక్రటేరియెట్ లో చర్చ జరుగుతోంది. గత ప్రభుత్వం పదేళ్ల పాటు రిటైర్ అయిన అధికారులను సర్వీసులో ఉంచటం వల్ల రాష్ట్రంలో వందల మంది అధికారులకు ప్రమోషన్లు రాకుండా రిటైర్ అయ్యారని, దీంతో రిటైర్ మెంట్ బెనిఫిట్స్ తో పాటు జీవితంలో ఉన్నత హోదాతో రిటైర్ అయ్యామన్న సంతృప్తిని గత సర్కారు దూరం చేసిందని ప్రస్తుత అధికారులు గుర్తు చేస్తున్నారు. గత సర్కారు చేసినట్లుగా ఈ సర్కారు కూడా చేస్తే ఉద్యోగ వర్గాల్లో వ్యతిరేకత వస్తుందని గుర్తు చేస్తున్నారు. ఇప్పటి కైనా వీళ్లద్దరికి ఎక్స్ టెన్షన్ ఇవ్వొద్దని ఉద్యోగులు, అధికారులు కోరుతున్నారు.

# విద్యారంగ పురోభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

- రాష్ట్ర పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ



**వరంగల్ బ్యూరో, జూన్ 12 (జనం సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగా పురోభివృద్ధికి పెద్దపేట వేస్తున్నదని రాష్ట్ర పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం ఖిలా వరంగల్లోని ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోట్బుక్కులు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని, నగర మేయర్ గుండు సుధారాణి, ఎం ఎల్ సి అలుబెల్లి నర్సిరెడ్డి , జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, బడిబాట కార్యక్రమం గోడ ప్రతిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు బడులను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున చర్యలు చేపడుతున్నదని, అందులో భాగంగా కొనసాగుతున్న బడిబాట కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్తేజాన్ని నింపుతుందన్నారు. పేద విద్యార్థులకు మెరుగైన వసతులతో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తున్నదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో వసతులు, సదుపాయాలతో పాటు బోధనలో విప్లవాత్మక మార్పులకు చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఎందరో ఉన్నతశిఖరాలుసాధించారన్నారు. తాను, వరంగల్ జిల్లా కలెక్టర్ కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారే అని మంత్రి గుర్తు చేశారు. త్వరలో ప్రభుత్వ పాఠశాలను సెమి రెసిడెన్షియల్ స్కూల్స్ గా చేయుటకు ముఖ్యమంత్రి ఆలోచన లో ఉందని అన్నారు. జిల్లావ్యాప్తంగా గుర్తించిన ప్రభుత్వ పాఠశాలల్లో 20 కోట్ల రూపాయల వ్యయంతో మౌలిక వసతులు కల్పించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివి భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు.

నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ మీ డబ్బులు మీ వద్దే – మీ పిల్లల భవిష్యత్తు మా వద్ద అని నిదానంతో మంత్రి రేవంత్ రెడ్డి ముందుకెళు తున్నారని అన్నారు. వరంగల్ మహా నగర పాలక సంస్థ తరఫున ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ ఎడ్యుకేషన్ ఏర్పాటుకు సహకారం అందిస్తామని నియర్ ఈ సందర్భంగా తెలిపారు. ఎమ్మెల్సీ అలుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ బడులు నిలబడాలి – విద్యతోనే అంతరాలు పోవాలని, ఆర్థిక సామాజిక అంతరాలను తగ్గించేది విద్య అని తెలిపారు. చదువును కొనకండి, చదువుకోండని, ప్రభుత్వ పాఠశాలలోనే విద్య అభ్యసించాలని కోరారు. బడులలో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణకు మున్సిపాలిటీలు గ్రామపంచాయతీలతో కాక స్వయంగా నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న ఐదేళ్ల పై బడిన 7 వేల పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బడిబాట కార్యక్రమం ద్వారా పిల్లలను నాణ్యమైన విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలోనే నమోదు చేసేలా విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు కృషి చేయాలని కలెక్టర్ కోరారు. అనంతరం మంత్రి, మేయర్, ఎమ్మెల్సీ, కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థుల కు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్కులు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. అంతకుముందు వివిధ అంశాలలో ప్రతిభ కనబర్చిన ప్రదర్శించిన విద్యార్థులకు వారు సన్మానించారు.

## డ్రగ్స్ అమ్ముతున్న ఐదుగురి అరెస్ట్

**హైదరాబాద్, జూన్ 12 (జనంసాక్షి) :** బహదూర్‌పురలో డ్రగ్స్ అమ్ముతున్న ఐదుగురిని యాంటీ నార్కోటిక్ బ్యూరో పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.4లక్షల విలువైన 34గ్రాముల ఓఆఓం డ్రగ్ స్వాధీనం చేసుకున్నారు. బెంగుళూరులో తక్కువ ధరకు కొనుగోలు చేసి నగరంలో విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ప్రధాన నిందితుడు సయ్యద్గ ÷జైల్ గతంలోనూ డ్రగ్స్ కేసుల్లో జైలుకి వెళ్లాడు. జైలు నుంచి వచ్చిన తర్వాత భార్య మస్రత్ ఉన్నిసా బేగం, స్నేహితులతో కలిసి మళ్లీ డ్రగ్స్ దందా మె?దలుపెట్టాడు. బెంగళూరు నుంచి తక్కువ ధరకు తెచ్చి నగరంలో ఎక్కువ ధరకు అమ్మడమే వృత్తిగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. వీరి వద్ద కొనుగోలు చేసిన 19మంది కస్టమర్లను గుర్తించినట్లు యాంటీ నార్కోటిక్ బ్యూరో పోలీసులు తెలిపారు. ఇటీవల బెంగళూరు శివారులో రేవ్ పార్టీ కేసు అనంతరం నగర పోలీసులు డ్రగ్స్ ముఠాలపై కొరడా ఝుళిపిస్తున్నారు.

## ఉపాధ్యాయుడి దారుణ హత్య

**ఆదిలాబాద్, జూన్ 12 (జనంసాక్షి) :** గాదిగూడ మండలం లోకారి వద్ద దారుణ ఘటన చోటు చేసుకుంది. గుర్తుతెలియని దుండగులు ప్రభుత్వ ఉపాధ్యాయుణ్ని హత్య చేయడంతో స్థానికంగా కలకలం రేగింది. కుటుంబ కలహాల నేపథ్యంలో హత్య జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. జైనథ్ మండలం కెనాల్ మేడిగూడ ప్రభుత్వ పాఠశాలలో గజేందర్ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. స్కూళ్లు బుధవారం పునర్ ప్రారంభం కావడంతో స్వగ్రామం నాగలకోయ నుంచి ద్విచక్రవాహనంపై బయలుదేరారు. నార్నూర్ మండలం అర్జుని– లోకారి వద్దకు రాగానే గుర్తుతెలియని దుండగులు అతణ్ని అడ్డగించి దాడి చేశారు. తీవ్రంగా గాయపరిచి బండరాళ్లతో తలపై మోదడంతో గజేందర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆదిలాబాద్ శ్రీనగర్ కాలనీలో గజేందర్ నివాసం ఉంటున్నట్లు సమాచారం. కుటుంబకలహాల నేపథ్యంలో హత్య జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు.

# నగరంలో వర్షాలతో జాగ్రత్త

- నీటి నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలి
- అధికారులకు మంత్రి పొన్నం సూచన



**హైదరాబాద్, జూన్ 12 (జనంసాక్షి) :** జీహెచ్ఎంసీ అధికారులపై మంత్రి పొన్నం ప్రభాకర్ సీరియస్ అయ్యారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వర్షాకాలం సందర్భంగా తీసుకున్న జాగ్రత్తల గురించి జిహెచ్ఎంసి, వాటర్ బోర్డ్ అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ అడిగి తెలుసుకున్నారు. అధికారుల దృష్టకికి వచ్చిన ఫిర్యాదులపై స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వర్షాకాలం ప్లాన్ ను అధికారులు మంత్రికి తెలియజేశారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారుల సమాధానం సంతృప్తిగా లేదని అసహనం వ్యక్తం చేశారు. వాటర్ లాగింగ్ పాయింట్స్ కంటే ఎక్కువ చోట్ల ఎందుకు నీళ్ళు ఆగుతున్నాయని ప్రశ్నించారు. శానిటేషన్ అధ్వన్నంగా ఉందన్న మంత్రి.. ఎందుకు పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయని నిలదీశారు. చెత్త కుండి పాయింట్స్ దగ్గర వీధి కుక్కల బెడద ఎందుకు పెరుగుతుంది ప్రశ్నించారు. నగరంలో శానిటేషన్ విషయంలో శానిటేషన్ అడిషనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి విఫలం అయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాయంత్రం పీక్ అవర్స్ లో ట్రాఫిక్ పోలీసులు తప్పనిసరిగా ఫీల్డ్ మీదే ఉండాలని చెప్పారు. మీక్ష సమావేశంలో వర్షాకలంలో తీసుకుంటున్న జాగ్రత్తలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మీటింగ్ కు జిహెచ్ఎంసి, వాటర్ బోర్డ్ ,ఎలక్ట్రిసిటీ ,పోలీస్ అధికారులు హాజరయ్యారు. స్ట్రీట్ లైట్స్ విషయంలో నిర్లక్ష్యంగా పని చేస్తున్న ఎలక్ట్రికల్ అధికారులపై మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, మంత్రి పొన్నం అసహనం వ్యక్తం చేశారు.

# కమీషన్ల పేరుతో కాంగ్రెస్ కాలయాపన

- రైతు రుణమాఫీపై దృష్టి మరల్చే యత్నం
- మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు




**సూర్యాపేట, జూన్ 12 (జనంసాక్షి) :** విద్యుత్ కొనుగోళ్లు ,కాళేశ్వరం ప్రాజెక్టుల విచారణ పేరుతో సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నంలో ప్రభుత్వం ఉందని మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శించారు. విచారణ కమిషన్లు వాటి పని అవి చేసుకుంటాయని, రాష్ట్ర ప్రభుత్వం మీడియాకు ఎందుకు లీకులు ఇస్తోందని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరంలో నీళ్లు నిలిపి సాగు నీరు అందించకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. నీళ్లు, విద్యుత్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పత్తి విత్తనాల కొరతలో ప్రభుత్వ పెద్దల పాత్ర ఉందని, కృత్రిమ కొరత సృష్టించి వాటిని బ్లాక్‌లో విక్రయిస్తు న్నారని మండిపడ్డారు. బ్లాక్ దందాలో ఓ మంత్రి పాత్ర ఉందని జగదీశ్ రెడ్డి ఆరోపించారు. ఆధారాలు అందగానే త్వరలో పూర్తి వివరాలు ప్రజలకు వెల్లడిస్తానన్నారు. విద్యుత్ కొనుగోళ్లు, కాళేశ్వరం ప్రాజెక్టులపై విచారణ పేరుతో రైతు రుణమాఫీ అంశం నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆయన దుయ్యబట్టారు. ప్రభుత్వం ఏర్పాటు చేసి ఆరు నెలలు గడిచినా ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలు దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని జగదీశ్ రెడ్డి ఆరోపించారు. తమ చేతగానితనం కప్పిపుచ్చుకునేందుకు కమిషన్ల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని ఆయన అన్నారు. ఎన్నికల కోడ్ ముగియడంతో హామీల అమలుపై ప్రజలు ప్రశ్నిస్తారనే దురుద్దేశంతోనే ఇలాంటి పనులకు దిగుతున్నారన్నారు. కాంగ్రెస్ చేసే ఆరోపణల్లో నిజం లేదనే విషయం తెసుస్తోందని.. తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కంటే ముందు ఉన్న దుస్థితి మళ్లీ కనిపిస్తోంద న్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసమర్థతను బీఆర్ఎస్ పార్టీ ప్రజల దృష్టికి తీసుకెళు ్తదన్నారు. కమిషన్ల విచారణ పేరుతో రైతు రుణమాఫీ అంశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుందని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఏర్పాటు చేసి ఆరు నెలలయింది. ఇచ్చిన హామీల అమలు మరచి గత ప్రభుత్వాల పై నిందలు వేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తన చేతగానితనాన్ని కప్పిపుచ్చుకుంటూ కమిషన్ల ఏర్పాటు పేరుతో డ్రామాలు చేస్తున్నదని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మండిపడ్డారు. విద్యుత్ కొనుగోళ్లు, కాళేశ్వరం ప్రోజెక్టుల విచారణపై ఆయన స్పందించారు. విచారణ కమిషన్లు వాటి పని అవి చేసుకుంటాయి. ప్రభుత్వం ఎందుకు లీకులు ఇస్తుందని ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ ముగిసాక హామీల అమలు పై ప్రజలు నిలదీస్తారని కమిషన్ల విచారణ పేరుతో మీడియాకు లీకులిస్తూ డ్రామాలాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పసలేని ఆరోపణలన్నీ వరుసగా తెలిపోతున్నాయి. పదేండ్ల క్రితం ఉన్న దుస్థితి మళ్లీ రాష్ట్రంలో దాపురించాయని ఆవేదన వ్యక్తం చేశారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370